స్వాతంత్ర్య సమరానికి అక్షరాయుధాలు అందించిన అగ్రశ్రేణి దినపత్రిక

# ఆంధ్రపత్రిక

322140

ANDHRA PATRIKA
Regd.H/VJ NO.49
ఉదయం

వ్యవస్థాపకులు : దేశోద్ధారక కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు

విజయవాడ సోమవారం 31-7-89 సంపుటం:76 సంచిక:120 పుటలు:8 వెల:రు.1.30పైసలు

SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA & HYDERABAD

## బటన్ నొక్కితే దొంగనోట్లు

హంటింగ్‌టన్ (పశ్చిమవర్జీనియా), జూలై 30 : ఒకప్పుడు 'అచ్చువేయడం' చాలా గౌరవ ప్రదమైన వృత్తి. 'దొంగనోట్లు' అచ్చువేయడం అదొక ప్రత్యేక కళ. అందుకు ఎంతో నైపుణ్యం, కౌశలం, రహస్యంగా అన్నీ పకడ్బందీగా చేయడం అవసరం.

ఇప్పుడవన్నీ అనవసరం. ఒక్క బటన్ నొక్కితే చాలు దొంగనోట్లు అచ్చయిపోతాయి. ఈ పని ఏ సామాన్య వ్యక్తి అయినా చేయవచ్చు. కొత్తగా కనుగొన్న 'ఫొటోకాపీ' టెక్నాలజీ వల్ల యిది సాధ్యమవుతోంది.

— అమెరికాలో గతవారం దొంగనోట్లు అచ్చువేసినందుకు శిక్షపడిన జాన్ పి. మెకాయ్ అనే వ్యక్తి హై-టెక్ కానన్ కలర్ లేసర్ కాపియర్ మెషిన్ సహాయంతో 8 లక్షల డాలర్ల విలువచేసే అమెరికా, కెనడా కరెన్సీ నోట్లు అచ్చువేశారు. ఆయన చేసిందల్లా బటన్ నొక్కడమే.

## చిమన్ మెహతాకు బెదిరింపు టెలిఫోన్

అహ్మదాబాద్ జూలై 30 కాంగ్రెస్ (ఐ) అసమ్మతి వర్గ పార్లమెంట్ సభ్యులు ఐ ఎన్ టి యు సి నాయకుడు శ్రీ చిమన్‌భాయ్ మెహతాకు ప్రాణాలు తీస్తామని బెదిరిస్తూ నిన్న ఒక టెలిఫోన్ వచ్చింది

ఈ విషయాన్ని గుజరాత్ ముఖ్యమంత్రి అమర్‌సింగ్ చౌదరికి ఒక లేఖ ద్వారా తెలియజేస్తూ నిన్న ఉదయం ఢిల్లీలోని తన నివాసానికి ఈ టెలిఫోన్ వచ్చినట్లు శ్రీ చిమన్‌భాయ్ మెహతా చెప్పారు ఈ టెలిఫోన్‌ను తన కార్యదర్శి తీసుకున్నారని ఆయన అన్నారు ఢిల్లీలో గాని బొంబాయిలో గాని అహ్మదాబాద్‌లో గాని తనను చంపివేస్తామని టెలిఫోన్ చేసిన వ్యక్తి బెదిరించాడని ఆయన అన్నారు

# మేరునగధీరుడు రాజీవ్

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్ జూలై 30 పంచాయితీలకు మున్సిపాల్టీలకు నేరుగా నిధులు ఇచ్చి ఈ వ్యవస్థలను రాజ్యాంగ బద్ధంగా పటిష్టం చేయాలని ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీ రాజ్యాంగానికి సవరణలు చేయాలని యోచిస్తుంటే ఈ వ్యవస్థలకు చట్టబద్ధమైన రక్షణ కల్పించకుండా చేయాలన్నదే ప్రతిపక్షాలవారి ముఖ్య ఉద్దేశ్యమని కేంద్ర పరిశ్రమల మంత్రి శ్రీ జలగం వెంగళరావు అన్నారు

ఆదివారంనాడు ఆయన పత్రికలవారితో మాట్లాడుతూ ప్రతిపక్షాలవారు ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీ శక్తిని తప్పుగాను తక్కువగాను అంచనా వేస్తున్నారని ఆయన అన్నారు లోక్‌సభ సభ్యత్వాలకు రాజీనామా చేసిన ప్రతిపక్ష నాయకులు తెల్లవారేసరికి లోక్‌సభ రద్దు అవుతుందని అనుకున్నారని అవి జరగపోగా ఎంతో నిరుత్సాహం విచారం చెందారని ఇప్పుడు ఏమి చేయాలో తోచని స్థితిలో భయంతో ఉన్నారని ఆయన అన్నారు ఎం ఎ లరాజీనామాలవల్లప్రజల్లో అనుకూల వాతావరణం సానుభూతి వస్తుందని ప్రతిపక్షాలవారు అనుకున్నారు ప్రజానమన్వలను పార్లమెంటులో ప్రతిబింబించి పరిష్కరించి దేశానికి మంచి చేస్తారని ఐదు సంవత్సరాల పాటు ప్రజలు తమ ఓటు వేసి పార్లమెంటుకు పంపిస్తే ప్రజాస్వామ్య వ్యవస్థను దెబ్బతీయడానికి ప్రతిపక్షాలు రాజీనామాలు చేశారని ప్రజలు అసహ్యించుకుంటున్నారని శ్రీ జలగం అన్నారు

జవహర్ రోజ్‌గార్ యోజన పథకం ద్వారా పంచాయితీలకు మున్సిపాలిటీలకు నేరుగా నిధులు ఇవ్వాలనే ప్రతిపాదనలకు రాజ్యాంగపరమైన సవరణలు రేపు పార్లమెంటులో తీసుకువస్తున్నామని ఆయన తెలిపారు స్థానిక సంస్థలకు ఎన్నికలను ఎన్నికల కమిషన్ ద్వారా జరిపించాలని రాష్ట్రస్థాయిలో స్థానిక సంస్థలకు నిధులు కేటాయింపునకు ఒక ఆర్థిక సంఘాన్ని నియమించాలని అకారణంగా స్థానిక సంస్థల కార్యవర్గాన్ని పార్టీ కక్షలతో రద్దు చేయడం సర్పంచ్‌లను సస్పెండు చేయడం నిరోధించడానికి ఈ సవరణలు దోహదపడతాయని ఆయన తెలిపారు

పంచాయితీలకు నిధులు ఇచ్చే విధంగా రాజ్యాంగానికి సవరణలు తీసుకురావడం ద్వారా కాంగ్రెస్ యేతర రాష్ట్రాల అధికారాలను తీసివేయడానికి కేంద్రం పూనుకున్నదని ముఖ్యమంత్రి శ్రీ ఎన్ టి రామారావు అనడం సబబుకాదని శ్రీ జలగం అన్నారు

జవహర్ రోజ్‌గార్ యోజన పథకం ద్వారా పంచాయితీలకు నేరుగా నిధులు ఇచ్చేందుకు ... మంచి ఉత్సాహం ... పార్టీలకు నేరుగా నిధులు ఇచ్చే పద్ధతి కూడా త్వరలో అమలులోనికి వస్తుందన్నారు

ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీ రాజ్యాంగానికి అతీతంగా వ్యవహరించడంలేదని శ్రీ జలగం పేర్కొన్నారు


# ఎన్.టి.ఆర్.ను డిస్మిస్ చెయ్యండి

హైదరాబాద్ జూలై 30 (నవ వార్త) ప్రధాని శ్రీ రాజీవ్ గాంధిని దేశద్రోహి అని ముఖ్యమంత్రి శ్రీ ఎన్ టి రామారావు అర్థరహితంగా అన్నందుకు ఆయనను రాష్ట్రపతి వెంటనే డిస్మిస్ చేయాలని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు ఇద్దరు డిమాండ్ చేశారు ఆదివారం ఇక్కడ శాసనసభ్యులు శ్రీ ఆర్ చెంగారెడ్డి డాక్టర్ ఎం మైసూరారెడ్డి ఇక్కడ పత్రికల వారితో మాట్లాడుతూ పై విధంగా అన్నారు

ఫ్రెంచి దేశానికి చెందిన 'సోఫ్మా' కంపెనీ నుండి ముడుపులు తీసుకున్న శ్రీ రామారావు ఇంకా ఇతర ప్రతిపక్ష నాయకులు ఆ కంపెనీ ఏజెంట్లుగా పనిచేస్తూ మరో వైపు ప్రధానిని దేశద్రోహి అనడం ప్రజాస్వామ్యాన్ని హత్య చేయడమేనని వారు విమర్శించారు

కుక్కమూతి ఎండెలు ఎంగిలి మెతుకులు తినే వారని ఇతర పార్టీలను దూషించటం శ్రీ రామారావుకు రివాజయిందని ఎమ్మెల్యేలు పేర్కొన్నారు అదే రీతిలో అర్థం తెలియకుండా ప్రధానిని దేశద్రోహి అని ఆయన ప్రజాస్వామ్య నైతిక విలువలకు విరుద్ధంగా ప్రవర్తించారని వారన్నారు ప్రస్తుతం అధికారంలో ఉండి తన కుటుంబ సంక్షేమం కోసం శ్రీ ఎన్ టి ఆర్ రాష్ట్రాన్ని దోచుకుంటున్నారని వారు ఆరోపించారు బి జె పి వారిని ఎంగిలి మెతుకులు ఆశించే వారని, వామపక్షాలను కాదని తానే ఈ ప్రపంచంలో పెద్ద వామపక్ష వాదినని అన్నా సీట్ల సర్దుబాటు కోసం శ్రీ రామారావు పంచన చేరి తమకున్న కాస్త గౌరవాన్ని కూడా పోగొట్టుకుంటున్నాయని వారు విమర్శించారు శ్రీ రామారావు నియంత ఫ్యూడలిస్టు కాపిటలిస్టు అవినీతి పరుడు దగాకోరు అని వారు ఈ సందర్భంగా వర్ణించారు హైకోర్టు ఆయనకు సంబంధించిన ఏడు కేసుల్లో తీర్పు చెప్పిన దృష్ట్యా ఆయన సుప్రీం కోర్టుకు పోకుండా వెంటనే రాజీనామా చేయాలని వారు డిమాండ్ చేశారు

చిత్తూరు జిల్లాలోని చిగురుగుంట ప్రాంతంలో బంగారు గనులు ఉన్న దృష్ట్యా అక్కడ బంగారం శుద్ధి చేసే కర్మాగారాన్ని స్థాపించడానికి కేంద్రం పరిశీలిస్తోందని ఎమ్మెల్యేలు తెలిపారు.

### శాసనసభ సమావేశానికి డిమాండ్

ముఖ్యమంత్రి శ్రీ ఎన్ టి రామారావు మేనక చుట్టు కొలతను కొలవడం కట్టిపెట్టి వరద సహాయ కార్యక్రమాలను చర్చించడానికి శాసనసభను వెంటనే సమావేశ పరచాలని కాంగ్రెస్ శాసనసభ్యులు డిమాండ్ చేశారు

## అతిసారవ్యాధికి ఇద్దరు మృతి

వెంకటగిరి జూలై 30 (నవ వార్త) దొరవారి సత్రం మండలం కట్టువపల్లి గ్రామంలో అతిసార వ్యాధి సోకి ఇద్దరు మరణించారు ఏ మునయ్య (60) అనే వృద్ధుడు ఏడేళ్ల ఒక బాలిక ఈ వ్యాధితో చనిపోయారు వ్యాధి సోకిన మరో ఇద్దరు సూళ్లూరుపేటలో ఒక ప్రయివేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు

ఇదిలా ఉండగా దొరవారి సత్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉన్న ఇద్దరు డాక్టర్లు విధులకు సరిగా హాజరు కావడంలేదని అక్కడి ప్రజలు ఆరోపిస్తున్నారు

# బరువు తగ్గిపోయిన బ్రహ్మర్షి

హైదరాబాద్, జూలై 30 (ఓ మోహన్‌రావు) బ్రహ్మర్షి భోజనం తినటం మాని నేటికి దాదాపు శత దినోత్సవం పూర్తయింది బ్రహ్మర్షి విశ్వామిత్రలో ప్రధాన పాత్ర ధరిస్తున్న ముఖ్యమంత్రి శ్రీ ఎన్ టి రామారావు గత నూరు రోజులుగా భోజనం చేయటం లేదని తెలిసింది అందువల్ల ముఖ్యమంత్రి దాదాపు 22 కేజీల బరువు తగ్గారు

సాధారణంగా శ్రీ రామారావు మునుపు పౌరాణిక పాత్రలైన కృష్ణుడు దుర్యోధనుడు రావణబ్రహ్మ, శ్రీరాముడు పాత్రలు పోషించే ముందు నిష్ఠా గరిష్ఠతో ఉంటారు అల్పాహారం సేవించటం, కటిక నేలపై నిద్రించటం లాంటి సూత్రాలను ముఖ్యమంత్రి పాటించటం ఆయనకు పరిపాటైంది ప్రస్తుతం పోషిస్తున్న బ్రహ్మర్షి విశ్వామిత్ర కోసం ముఖ్యమంత్రి శ్రీ రామారావు రోజూ నాచారంలోని రామకృష్ణా హార్టికల్చరల్ స్టూడియోలో కటిక నేలపై నిద్రిస్తున్నారు ముఖ్యమంత్రి పండ్లు పాలు మాత్రం సేవిస్తున్నారు

ఇటీవల ఢిల్లీ పర్యటన చేసినప్పుడు వరద ప్రాంతాలను సందర్శించినప్పుడు కూడా ఆయన భోజనం చెయ్యలేదని తెలిసింది

బ్రహ్మర్షి విశ్వామిత్ర చిత్ర నిర్మాణం శరవేగంగా తయారవుతోంది దసరా పండుగ రోజు విడుదల చేయాలనే ఉద్దేశంతో ఈ చిత్రాన్ని అతి వేగంగా నిర్మిస్తున్నారు

రాబోయే పార్లమెంటరీ ఎన్నికల ముందు ఈ చిత్రం విడుదల చెయ్యాలని ముఖ్యమంత్రి ఉవ్విళ్లూరుతున్నారు ఈ చిత్రం రాజకీయంగా ముఖ్యంగా కేంద్రంలో జనతాదళ్‌కు రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీల ఎన్నికల ప్రచారానికి ముఖ్యంగా ఈ చిత్రాన్ని ఉపయోగించుకోవాలని ఆయన యోచిస్తున్నారు

బ్రహ్మర్షి విశ్వామిత్ర చిత్రం 17 లేక 18 రీళ్లు ఉండవచ్చు ఇప్పటికే 7 రీళ్లకు పైగా చిత్రం పూర్తయిందని తెలుస్తోంది

చిత్ర నిర్మాణం మూడు యూనిట్ల ద్వారా జరుగుతోంది ఒక యూనిట్ అంటే ముఖ్యమంత్రి తన తీరిక సమయాల్లో తన పాత్రకు సంబంధించినంతవరకు ఇతర సహ నటీనటులతో ఒక యూనిట్ ముఖ్యమంత్రి కుమారుడు నటుడు శ్రీ బాలకృష్ణ తదితరులతో రెండో యూనిట్ యోగానంద్ ఎస్ ప్రసాద్ తదితరులతో మూడవ యూనిట్ చిత్ర నిర్మాణం కొనసాగిస్తున్నారు

# ఉగ్రవాదులరాకెట్ దాడి

చండీఘర్ జూలై 30 పంజాబ్‌లో తరన్ తరన్ పోలీసు జిల్లాలో గత రాత్రి ఉగ్రవాదులు రాకెట్లు ఆటోమేటిక్ ఆయుధాలతో ఒక పోలీసు స్టేషన్ పైన ప్రత్యేక పోలీసు అధికారి స్థావరంపై దాడి చేశారు

సర్‌హాలి పోలీసు స్టేషన్‌పై రెండు ఆర్ పి జి 7 రాకెట్లతో ఉగ్రవాదులు దాడి జరిపారని అదే సమయంలో తేలికరకం తుపాకితో ఎ కె 47 రైఫిళ్లతో దాడి జరిపినట్లు పోలీసులు తెలిపారు

పోలీసులు తిరిగి కాల్పులు జరపడంతో ఉగ్రవాదులు పారిపోయారు ఆ ప్రాంతంలో ఖాళీ తూటాలు ఎల్ ఎం జి మేగజైన్ దొరికాయి

అదే జిల్లాలో కరియన్ గ్రామంలో బబ్బర్ ఖల్సా ఏరియా కమాండర్‌గా చెప్పుకుంటున్న రేషన్‌సింగ్ నాయకత్వంలో ఉగ్రవాదుల ముఠా ప్రత్యేక పోలీసు అధికారి స్థావరంపై దాడి జరిపింది

## అష్టపది




వరదల్లా వెల్లువలై
నోటవెంట తిట్లు!
ప్రజలమేలు మరచిపోయి
తెరిచినారు గేట్లు!!

వసుస్వతంత్ర భరతభూమి
రాజకీయ దర్పం!
నేతల పాండిత్యంతో
వివరికిలా దర్పం!!

— మధుర

## మిత్రులమధ్య మార్క్సిస్టు వైఖరి అజ్యం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విజయవాడ, జూలై 30 బోఫోర్స్ వ్యవహారంలో 'కాగ్' నివేదిక దృష్ట్యా రాజీవ్ ప్రభుత్వం రాజీనామా చేయాలని కోరుతూ రాజీనామా చేసిన వివిధపక్షాల మాజీ లోక్‌సభ సభ్యులను అభినందించడానికి ఇక్కడ మిత్రపక్షాల ఆధ్వర్యాన స్వాగత సన్నాహాలు జరుగుతున్నాయి

తిరుపతి నుంచి మాజీ ఎంపీల బృందం కృష్ణా ఎక్స్‌ప్రెస్‌లో 1 మధ్యాహ్నం 1 30కి ఇక్కడకు వస్తారు వారికి రైల్వేస్టేషన్‌లో స్వాగతం పలికి అతిథి గృహంకు తీసుకొని వెడతారు సాయంత్రం 4 గం కి ఎ డబ్ల్యు డి మైదానం నుంచి ఊరేగింపు బయలుదేరుతుంది అందంగా అలంకరించిన వాహనాల్లో మాజీ ఎం పి లను ఊరేగింపుగా తీసుకొని వెడతారు 6 గంకి బహిరంగసభ గాంధీజీ మునిసిపల్ హైస్కూలులో గాని, వర్షం వస్తే కళాక్షేత్రంలో బహిరంగ సభ జరుగుతుంది

తెలుగుదేశం, బి జె పి. జనతాదళ్ పక్షాల నాయకులు ఇక్కడ సమావేశమై 1 వ జరిగే కార్యక్రమానికి తుదిరూపం ఇచ్చారు ఆదివారం ఆ సమావేశానంతరం పాత్రికేయుల గోష్ఠిలో తెలుగు దేశం అధ్యక్షులు శ్రీ జాఫర్ షరీఫ్ కార్యదర్శి శ్రీ బి యస్ జయరాజ్, కార్పొరేటర్ శ్రీ వి వి రామారావు రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డా తూమాటి ప్రేమనాథ్, బి జె పి నాయకులు డా ఎం డి రామారావు జె పి ఆర్ గుప్తా, డి శ్రీనివాసరావు ఎల్ ఆర్ కె ప్రసాద్ జనతాదళ్ అధ్యక్షులు శ్రీ యు వి నరసరాజు ప్రభృతులు కార్యక్రమ వివరాలను వివరించారు

మార్క్సిస్టు పార్టీ ఈ స్వాగత సభల్లో పాల్గొనబోవటం లేదని గతంలోనే ప్రకటించడం జరిగింది

ఈ మహోద్యమాన్ని నీరుగార్చే మార్క్సిస్టు పార్టీ వైఖరి పట్ల బి జె. పి నాయకులు డా ఎం డి రామారావు పత్రికా గోష్ఠిలో ఆగ్రహం వ్యక్తం చేశారు ఆయన వ్యాఖ్యల పట్ల తెలుగుదేశం పక్ష నాయకులు ఇబ్బంది పడ్డారు చివరకు డా ప్రేమనాథ్ సూచనపై డా రామారావు అంతకుముందు మార్క్సిస్ట్ పార్టీ వైఖరిపై వాడిన మాటలను ఉపసంహరించుకొన్నట్లు ప్రకటించారు

9 వ తేదీ వరకు మార్క్సిస్టు పార్టీ వైఖరిపై ఓ నిర్ణయానికి రావడానికి వీలు లేదని ఆ పార్టీ పునః సమీక్షించుకొనేందుకు సమయం ఉన్నదని డా ప్రేమనాథ్ శ్రీ జయరాజ్ అన్నారు తామంతా పాల్గొన్న సమావేశంలో ఒక పార్టీపై ప్రత్యేక వ్యాఖ్యలు చేయరాదని కూడా తెలుగుదేశం నాయకులు కోరారు

ఇక్కడ జరిగిన సన్నాహక సమావేశానికి మొదట మార్క్సిస్టు పార్టీ కూడా హాజరయి, రెండవ సమావేశానికి హాజరు కాలేదని, ఎ ఐ ని కూడా మొదటి సమావేశానికే పిలిచినా ఎవరూ రాలేదని శ్రీ జాఫర్ షరీఫ్ చెప్పారు

అంతటితో పత్రికా గోష్ఠి ముగిసింది

# రాజీవ్ ఎన్నెన్నిదేశాల ఏజంటు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్ జూలై 30 అమెరికా దౌత్యప్రతినిధులతో అవసరం మేరకు అప్పుడప్పుడు కలసినంత మాత్రాన ముఖ్యమంత్రి శ్రీ ఎన్ టి రామారావు సి ఐ ఏ ఏజంటు కావటం నిజమయిన పక్షంలో అను నిత్యం వివిధ ప్రపంచ దేశాధినేతలను కలుసుకుని వారితో పెక్కు విషయాలను చర్చించే ప్రధాన మంత్రి శ్రీ రాజీవ్ గాంధీ ఎన్నెన్ని దేశాలకో ఏజంటుగా కావలసి ఉంటుందని తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ పి అశోక్ గజపతిరాజు మాజీ న్యాయశాఖ మంత్రి శ్రీ హెచ్ బి నర్సేగౌడ్ వ్యాఖ్యానించారు

శ్రీ ఎన్ టి ఆర్ సి ఐ ఎ ఏజంటు అంటూ కేంద్ర మంత్రి శ్రీ జలగం వెంగళరావు చేసిన ఆరోపణకు తీవ్రంగా ప్రతి స్పందిస్తూ ఆదివారం జరిగిన పత్రికా ప్రతినిధుల సమావేశంలో వారు పై విధంగా వ్యాఖ్యానించారు

ఇటీవల ఫ్రాన్స్ దేశ వార్షికోత్సవాలకు శ్రీ రాజీవ్ గాంధీ హాజరయ్యారని ఆకారణంగా ఆయన్ని ఫ్రెంచి ఏజంటు అంటే అంగీకరిస్తారా అని వారు ప్రశ్నించారు విదేశాలు తిరుగుతూ విదేశీ ప్రతినిధులను కలుస్తూ తన శాఖను నిర్వహించే విదేశాంగ మంత్రిని కూడా విదేశీ ఏజంట్ అంటే అంగీకరిస్తారా అని వారు ప్రశ్నించారు ప్రతి ఏటా మన స్వాతంత్ర్య దినోత్సవానికీ, గణతంత్ర దినోత్సవానికీ హాజరయ్యే విదేశీ అతిథులందరూ వెంగళరావు గారి పరిభాషలో ఇండియన్ ఏజంట్లవుతారా? ఆయన ఆరోపణ హాస్యాస్పదంగా ఉంది' అని శ్రీ అశోక్ గజపతి రాజు అన్నారు

కాంగ్రెస్‌యేతర పార్టీల నాయకులందరినీ విదేశీ శక్తులతో కుమ్మక్కు అయ్యారని విమర్శించటం లేదా సి ఐ ఎ ఏజంట్లని విమర్శించటం కాంగ్రెస్ వారికి పరిపాటే అని ఆయన అన్నారు వెంగళరావు చేస్తున్న ఆరోపణని బట్టి చూస్తే విదే

(మిగతా 2వ పేజీలో)

# విద్యుత్ కోత తగ్గింపు యోచన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్ జూలై 30 రాష్ట్రంలో విద్యుత్ కోతను దశలవారీగా తగ్గించే విషయమై వారం రోజులలో రాష్ట్ర ప్రభుత్వం ఒక నిర్ణయానికి రానున్నది

ఈ నెలాఖరు దాకా కురిసే వర్షపాతాన్ని దృష్టిలో వుంచుకుని విద్యుత్ అధికారులు కోతను తగ్గించే విషయమై ఒక నిర్ణయానికి వస్తారు ఈ మేరకు వారం రోజులలో ఒక సమావేశం కూడా జరుగుతుంది

ఆదివారం సాయంకాలం జరిగిన పత్రికా విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ ఆర్థిక విద్యుత్ శాఖల మంత్రి శ్రీ ఎం రాజయ్య పై విషయం తెలిపారు ప్రస్తుతం వర్షాలు అధికంగా కురవడంతో జల విద్యుత్‌నే రాష్ట్రంలో ఎక్కువగా వినియోగిస్తున్నామని థర్మల్ విద్యుత్‌ను వినియోగాన్ని తగ్గించామని ఆయన పేర్కొంటూ ప్రతిరోజు 28 మిలియన్‌ల యూనిట్ల జల విద్యుత్‌ను 11 మిలియన్ల యూనిట్ల థర్మల్ విద్యుత్‌ను వినియోగించుకుంటున్నామని మధ్యప్రదేశ్ నుంచి7 మిలియన్ యూనిట్ల విద్యుత్‌ను దిగుమతి చేసుకుంటున్నామని ఆయన వివరించారు

జలాశయాలలో నీటిమట్టాలు పెరిగి నందువల్ల విద్యుత్ కోతను పూర్తిగా ఎత్తివేసే ప్రసక్తిలేదని దశలవారీగా మాత్రమే విద్యుత్ కోతను తగ్గిస్తామని ఆయన ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు

ఇదివరకు వ్యవసాయ రంగానికి 13 గంటలు మాత్రమే విద్యుత్ సరఫరా జరిగిందని ఇప్పుడు దానిని 16 గంటలకు పెంచామని కూడా ఆయన చెప్పారు

## వియత్నాం తుఫానులో 102 మంది మృతి

హాంకాంగ్ జూలై 30 ఉత్తర వియత్నాం రాష్ట్రంలో సంభవించిన పెనుతుఫానులో వేలాది ఇళ్లు కూలిపోవడంతో కనీసం 102 మంది చనిపోయినట్లు 488 మంది గాయపడినట్లు అధికార వార్తలు తెలిపాయి

# భారత్ బంద్ జాతి వ్యతిరేకం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జులై 30 : క్విట్ ఇండియా రోజున ప్రతిపక్షాలు ప్రతిపాదించిన 'భారత్ బచావో' బంద్ జాతి వ్యతిరేక చర్య అని, పవిత్రమైన ఆ రోజున భారత్ బంద్ జరుపుతున్న ప్రతిపక్షాలు జాతి వ్యతిరేక శక్తులని కేంద్ర పరిశ్రమల మంత్రి శ్రీ జలగం వెంగళరావు అభివర్ణించారు. భారత దేశాన్ని బ్రిటిష్ పాలకుల కబంధ హస్తాల నుండి విముక్తి చేయడానికి మహాత్మా గాంధి ఆగస్టు 9న 'క్విట్ ఇండియా' ఉద్యమం చేపట్టారని ఆయన అన్నారు.

ఆదివారం కేంద్ర మంత్రి పత్రికా విలేఖరులతో మాట్లాడారు. దేశ స్వాతంత్ర్యానికి వేలాది మంది దేశ భక్తులు, జాతీయ నాయకులు జైళ్లకు వెళ్లిన ఆ రోజున, కస్తూరిబాయి ప్రాణాలర్పించిన ఆ రోజున జాతీయ భావాలుగల వారెవరూ భారత్ బంద్ తలపెట్టరని శ్రీ వెంగళరావు విమర్శించారు. "ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావుకు జాతీయ స్ఫూర్తి లేదు. మిగతా ప్రతిపక్షాల వారికి ఆ కర్మ ఎందుకు పట్టిందో అర్థం కావడం లేదు" అని ఆయన వ్యాఖ్యానించారు. ఒక రాష్ట్రానికి బాధ్యత గల పదవిలో ఉన్న ముఖ్యమంత్రి శ్రీ రామారావు దేశాధినేత ప్రధానిని దేశ ద్రోహి అన్నారు. ఈ దేశంలో కనుక సరిపోయింది. ఇదే ఇంకో దేశంలో ఏమయ్యేదో చెప్పలేనని శ్రీ జలగం అన్నారు.

ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. ఆర్.కు రాజకీయ అనుభవం ఉంటుందని అనుకోవటం పొరపాటు అని శ్రీ జలగం వెంగళరావు వ్యాఖ్యానించారు.

రాజకీయ చరిత్ర గల సి.పి.ఎం., బి.జె.పి. లు తమ సిద్ధాంతాలను మరచి ప్రజాస్వామ్యం అంటే విశ్వాసం లేని హిట్లరు మాదిరిగా నియంతృత్వం పై విశ్వాసం ఉన్న శ్రీ ఎన్. టి. ఆర్. కు మద్దతు ఇవ్వడం శోచనీయమని కేంద్రమంత్రి అన్నారు. శ్రీ రామారావుతో హర్యానా ముఖ్యమంత్రి శ్రీ దేవీలాల్ చేతులు కలపడం పెద్దగా పట్టించుకోనవసరంలేదు. శ్రీ వి. పి. సింగ్ లాంటి అవకాశవాదులు కలిసినా ఆశ్చర్యపడనక్కరలేదు. అయితే పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ జ్యోతి బసు లాంటి నాయకులు చేతులు కలపడం మాత్రం విచారకరమని ఆయన అన్నారు. రాష్ట్రంలో మిత్రపక్షాలు ఎంగిలి మెతుకులు తింటున్న కుక్క అని విమర్శించిన శ్రీ ఎన్. టి.ఆర్. కు మద్దతు ప్రకటిస్తూ సమర్థిస్తున్న జనతాదళ్ నాయకుడు శ్రీ జైపాల్ రెడ్డి, బి.జె.పి. రాష్ట్ర శాఖ అధ్యక్షుడు శ్రీ వెంకయ్యనాయుడు విశ్వాసం గల మంచికుక్కలయ్యారో ఏమిటో అని శ్రీ వెంగళరావు విమర్శించారు.











1986 కు నర్సులకు జాతీయ అవార్డులను ఈ నెల 27 న రాష్ట్రపతి శ్రీ ఆర్. వెంకట్రామన్ ప్రదానం చేశారు. అవార్డులు పొందినవారితో రాష్ట్రపతి దంపతులు వున్నప్పటి చిత్రం.

# శ్రీలంక ఘర్షణల్లో 27 మంది మృతి

కొలంబో, జులై 30 : భారత శాంతి పరిరక్షణ దళాన్ని ఉపసంహరించుకోవాలని కోరుతున్న సింహళ ప్రదర్శనకారులు శ్రీలంకలో పలు చోట్ల భద్రతా దళాలతో ఘర్షణపడ్డప్పుడు 27 మంది మరణించారని, పలువురు గాయపడ్డారని భద్రతా అధికార్లు శుక్రవారం తెలిపారు.

మృతి చెందిన వారిలో ఇద్దరు పోలీసులు, ఒక సైనికుడు ఉన్నారని వారు తెలిపారు.

ప్రభుత్వం గురువారం అర్ధరాత్రి నుంచి 35 గంటలపాటు విధించిన కర్ఫ్యూని వందలాది మంది ప్రదర్శన కారులు ధిక్కరించి ఇంకండి, బదుల్ల, మొనరగల, హక్మానా తదితర ప్రదేశాలలో వీధుల్లోకి వచ్చారు.

పలుచోట్ల ప్రదర్శనకారులు హింసాత్మకంగా మారి భద్రతా దళాలపై కాల్పులు జరపగా వారు తిరిగి కాల్పులు జరిపారని తెలిసింది.

హింసాత్మక ప్రదర్శనకారులను చెల్లాచెదురు చేయడానికి బదుల్లాలో వైమానిక దళం హెలికాప్టర్ల ద్వారా భాష్పవాయువును ప్రయోగించారు.

## ఈశాన్య ప్రాంతానికి భారీ నష్టం

న్యూఢిల్లీ, జులై 30 : భారీ వర్షాలు, వరదలు ఈశాన్య భారతంలో విపరీతంగా నష్టం కలిగించాయి. ఉత్తరప్రాంతంలో సాధారణ ప్రజాజీవితం అస్తవ్యస్తమయింది. తుఫాను బీభత్సంలో మహారాష్ట్ర మృతుల సంఖ్య 609కి పెరిగింది.

## 'యువశక్తి' భవన నిర్మాణానికిరు.3కోట్లు

(ఆంధ్ర పత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జులై 30 'యువశక్తి' భవన నిర్మాణానికి గాను 3 కోట్ల రూపాయలను, 30 ఎకరాల స్థలాన్ని ఇచ్చేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి. రామారావు అంగీకరించారనీ యువశక్తి అధ్యక్షుడు మాజీమంత్రి శ్రీ పి.ఇంద్రా రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

రంగారెడ్డి జిల్లాలోని గండిపేట సమీపంలో30 ఎకరాల సువిశాల స్థలాన్ని "యువశక్తి" కి శిక్షణ ఇచ్చేందుకు గాను నిర్మించే భవన నిర్మాణం కోసం ముఖ్యమంత్రి పైనిధంగా సహాయం అందజేస్తున్నారనీ శ్రీ ఇంద్రా రెడ్డి ప్రకటనలో వివరించారు.

అన్ని రకాల సాంకేతిక శిక్షణలు పొందేందుకు సుమారు పదివేల మంది ప్రతి ఏటా ఇక్కడ శిక్షణ పొందుతారనీ ఆయన తెలిపారు.

కాగా శ్రీ ఇంద్రా రెడ్డి నియోజక వర్గమైన చేవెళ్లలో వరద తాకిడికి గురైన వివిధ ఆస్తుల పంటల నష్టం రు. 50 లక్షలని ఆయన పేర్కొన్నారు.

# ప్రతిజిల్లాకు స్టడీ సెంటర్

న్యూఢిల్లీ, జులై 30 : దేశంలో ఉన్నత విద్య అర్జన సదుపాయాలు విస్తృతం అయ్యేట్లు చేయటానికి దేశంలోని ప్రతిజిల్లా కేంద్రంలోను ఒకే అధ్యయన కేంద్రం నెలకొల్పుటకు ఇందిరాగాంధీ జాతీయ ఓపెన్ యూనివర్శిటీ వైస్ ఛాన్స్‌లర్ శ్రీ జి. రామ్‌రెడ్డి విలేఖర్లకు తెలియచేశారు. యూనివర్శిటీకి ప్రస్తుతం 14 ప్రాంతీయ కేంద్రాలు లేక రీజినల్ సెంటర్స్, 140 అధ్యయన కేంద్రాలు (లేక స్టడీ సెంటర్) వున్నాయి.

పాఠ్య ప్రణాళికను విస్తృత పరచటానికి తమ యూనివర్శిటీ అనేక అంతర్జాతీయ విశ్వవిద్యాలయాలతోను, సంస్థలను సమన్వయంగా కృషి జరుపగలదని శ్రీరామ్‌రెడ్డి చెప్పారు.

బ్యాంకాక్‌లోని ఓపెన్ యూనివర్శిటీస్ ఆసియన్ అసోసియేషన్ పారిస్‌లోని ఇంటర్నేషనల్ టెక్నలాజికల్ యూనివర్శిటీ వాంకోవర్ లోని "కామన్‌వెల్త్ ఆఫ్ లెర్నింగ్" లతో పరస్పరం సమాచారాన్ని తమ యూనివర్శిటీ అందించడం అందుకోవటం జరుపుతుందని ఆయన పేర్కొన్నారు.

ఉన్నత విద్య వయో ప్రాంతీయ లేదా స్థానీయ భేదాలు లేకుండా సర్వులకు అందుబాటు చేయాలని కృషి చేస్తున్న దృష్ట్యా దూరదేశాలలో వున్న వారికి కూడా విద్యఅందించదల్చిన దృష్ట్యా వివిధ యూనివర్శిటీలతో సమన్వయంగా కృషిచేయాలనే నిర్ణయం గైకొనబడిందని ప్రొఫెసర్ రెడ్డి తెల్పారు.

ప్రస్తుతం 54 వేల మంది విద్యార్థులు వున్న ఓపెన్ యూనివర్శిటీ, లైబ్రరీసైన్స్, కంప్యూటర్ టెక్నాలజీ ఆరోగ్య శాస్త్రం ఇంజనీరింగ్, లలిత కళలు (అంటే ఫైన్ ఆర్ట్స్) వ్యవసాయ శాస్త్రంలో కోర్సులను ప్రారంభించాలని యోచిస్తున్నదని ఆయన పేర్కొన్నారు.

విదేశాలలో ముఖ్యంగా మధ్య ప్రాచ్య దేశాలలో వుంటున్న భారతీయులకు, అధ్యయన కేంద్రాలను ఏర్పాటు చేయవలసినదిగా అభ్యర్థనలు తమ యూనివర్శిటీకి అందాయనీ, అయితే యీ విషయంలో నిర్ణయం ఇవీ ఏదీ గైకొనలేదనీ చెప్పారు.

# విస్తృత స్థాయిలో వ్యాధినిరోధక ఉద్యమం

నెల్లూరు, జులై 30 (నవ వార్త) : అంతర్జాతీయ వ్యాధి నిరోధక కార్యక్రమం క్రింద జిల్లాలోగల 440 కోస్తా గ్రామాల్లో, 3 మున్సిపల్ పట్టణాల్లో ఉన్న గర్భవతులకు, పిల్లలకు వ్యాధినిరోధక కార్యక్రమం అమలు చేస్తామని నెల్లూరు జిల్లా కలెక్టర్ శ్రీ కె. రాజు చెప్పారు. శనివారంనాడు తుఫాన్ మీటింగ్ హాలులో వ్యాధి నిరోధక ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ పైవిధంగా తెలియజేసారు.

ఈ కార్యక్రమాన్ని అంతర్జాతీయ బాలలనిధి (యునిసెఫ్) సహాయంతో నిర్వహిస్తున్నారు. వ్యాధి నిరోధక ఇంజెక్షన్లు, వాటిని భద్రపరచడానికి కావలసిన శీతోష్ణ యంత్ర పరికరాలను 71 ఆరోగ్య కేంద్రాలలో ఏర్పాటు చేస్తున్నారు. వీటిని 392 ఉపకేంద్రాలకు, అక్కడి నుండి 400 గ్రామాలకు వీటిని తరలించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారని కలెక్టర్ చెప్పారు.

ఈ కార్యక్రమాన్ని సక్రమంగా అమలు పరచేందుకు ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సేవా సంస్థలు, అంగన్ వాడి టీచర్లు, వయోజన విద్యాకేంద్ర ఉపాధ్యాయులు వీరందరి సహకారం తీసుకోవలసిందిగా వైద్య అధికారులను కలెక్టర్ కోరారు.

ఈ ఉద్యమాన్ని 72 వేల మంది 2 సంవత్సరాలలోపు పిల్లలకు అన్వయించేందుకు సిద్ధంగా ఉండాలని అధికారులను కోరారు.

స్థానిక ఎం. ఎల్. ఎ. శ్రీ కె. వి. సుబ్బారెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాల్లో ఈ ఉద్యమాన్ని అమలు పరచడానికి ప్రజాప్రతినిధుల సహాయం తీసుకోవలసిందిగా చెప్పారు. రూరల్ మండల్ ప్రజాపరిషత్ అధ్యక్షుడు శ్రీ రమణయ్య మాట్లాడుతూ ప్రజలమన్నలను పొందాలంటే వైద్య అధికారులు తమ ప్రధాన కేంద్రాలను వదిలి వెళ్లరాదని కోరారు.

జిల్లా వైద్య, ఆరోగ్యాధికారి శ్రీ శంకర్‌రావు మాట్లాడుతూ ఇప్పటివరకు 84 వేల మంది గర్భిణీ స్త్రీలను, 62 వేలమంది పిల్లలను వ్యాధి నిరోధక కార్యక్రమాలను ఈ ఏడాది జిల్లాలో అమలుపరచేందుకు గుర్తించామని చెప్పారు.

## ఆర్.టి.సి.బస్సు ఢీ: ట్రాక్టర్ డ్రైవర్ మృతి

పర్చూరు, జులై 30 (నవ వార్త): పర్చూరు చీరాల రహదారిలో కారంచేడు పర్చూరు మధ్య దాసర్లపాటి ఎత్తిపోతల పథకం సమీపంలో ఒక ఆర్.టి.సి. బస్ ట్రాక్టరును ఢీకొనడంతో ట్రాక్టరు డ్రైవర్ మరణించారు.

ట్రాక్టరు డ్రైవరు షేక్ అబ్దుల్ సుకూర్ (35)కు బలమైన గాయాలు తగలగా చీరాల ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. కాని అతని పరిస్థితి ప్రమాదంగా ఉండటంతో గుంటూరు ప్రభుత్వ హాస్పటల్‌కు తరలించారు. డ్రైవర్ సుకూర్ గుంటూరులో మరణించినట్లు పోలీసు వర్గాలు తెలిపాయి.

పోలూరు గ్రామానికి చెందిన ఈ ట్రాక్టరు డ్రైవర్ సుకూర్ స్వర్ణ గ్రామం నుండి వచ్చుచుండగా ఈ దుర్ఘటన జరిగినట్లు తెలిసింది. అతి వేగమే ప్రమాదకారణమని పర్చూరు పోలీసులు తెలిపారు. ఆర్.టి.సి. బస్ డ్రైవర్ అంకయ్య పోలీసులకు లొంగిపోయాడు. పర్చూరు యస్.ఐ. శ్రీ వెంకట్రామిరెడ్డి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## యువకుడు మృతి

జాండ్రపేట వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో బట్టా భాస్కరరావు (30) మృతి చెందాడు. వేటపాలెం నుండి చీరాలవైపు వస్తున్న లారీని, వేటపాలెం వైపు స్కూటర్ మీద వెళుతున్న భాస్కరరావు ఢీ కొనగా అతను తీవ్రంగా గాయపడాడు

## తక్కువ కాలంలోనే తిరుపతిలడ్డూలు లభ్యం

తిరుమల, జులై 30 (నవ వార్త): తిరుమల దర్శించే భక్తులు ఇకపై లడ్డూలకు ఎక్కువ కాలం వృధాచేయనవసరం లేదు. స్థానిక ఆంధ్రాబ్యాంకులో దీనికొరకై ఒక ప్రత్యేక కౌంటరును ఏర్పాటుచేస్తారు. ప్రస్తుతమున్న రెండు కౌంటర్ల స్థానే మరో మూడు కౌంటరును తెరుస్తారు. ఆంధ్రాబ్యాంకులో ఎన్ని లడ్డూలు కావాలో అన్నిటికి డబ్బు చెల్లించి, టోకెన్ తీసుకొని, కౌంటర్ల వద్ద లడ్డూలు తీసుకోవాలని దీని కొరకై తీర్థకట్ట రోడ్డును వెడల్పు చేస్తున్నట్లు జాయింట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ తెలియజేశారు.

## ఎన్నిదేశాలఏజంటు

(1వ పేజీ తరువాయి)

శాంగమంత్రే కె.జి. బి. ఏజంటు. సి.ఐ.ఎ. ఏజంటు అవుకాదు" అని ఆయన పేర్కొన్నారు.

కొన్ని విదేశాల్లోని సంఘ విద్రోహకర శక్తులతో కాంగ్రెస్ పార్టీకి సంబంధాలున్నాయని ఆయన ఆరోపించారు. గతంలో ప్రధాన మంత్రి నివాసం నుంచే రక్షణ రహస్యాలు విదేశాలకు చేరాయని, ఆ సమయంలో ప్రధాని కార్యాలయంలోని అధికారులైన అలెగ్జాండర్, ధవన్‌లకు ఉద్వాసన పలికారనీ, ఆ తరువాత అలెగ్జాండర్‌ను తమిళనాడు గవర్నర్‌గా నామినెట్ చేయటం, ధవన్‌ను తిరిగి విధుల్లో చేర్చుకోవడం చూస్తే కాంగ్రెస్ సంస్కార హీనరాజకీయాలు తేలిగ్గా అర్థమవుతాయని ఆయన అన్నారు.

విలేఖరుల సమావేశంలో సర్వశ్రీ కె.వి. నారాయణరావు, ఎన్. రామకృష్ణారెడ్డి, సి, రవీంద్రనాథ్ రెడ్డి, భుజంగరావు కూడా పాల్గొన్నారు.

# ప్రధానిని రాజీనామా కోరే నైతిక హక్కు ఎన్టీఆర్‌కి లేదు

న్యూఢిల్లీ, జులై 30 : : ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీని రాజీనామా చెయ్యమని డిమాండ్ చేసే నైతిక హక్కు ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి. రామారావుకు లేదని, అలా అయినపక్షంలో శ్రీ రామారావు ఏనాడో రాజీనామా చేసి ఉండవలసిందని కాంగ్రెస్ (ఐ) కి చెందిన ప్రతినిధుల బృందం శుక్రవారం ఇక్కడ తెలియజేసింది.

అనేక సందర్భాలలో కోర్టు తీర్పులు శ్రీ రామారావుకు వ్యతిరేకంగా వెలువడ్డాయని, హైకోర్టు ఆయనను అభిశంసించిందని పత్రికలవారితో వారు అన్నారు. విచారణా సంఘాల నివేదికలు శ్రీ రామారావుకు వ్యతిరేకంగా ఉన్నాయని కూడా వారు పేర్కొన్నారు.

పార్లమెంటులో ప్రతిపక్ష సభ్యులు రాజీనామా చేసినట్లుగా అసెంబ్లీలో కాంగ్రెస్ (ఐ) సభ్యులు రాజీనామా చేస్తారా అని పత్రికలవారు అడిగిన ప్రశ్నకు సమాధానంగా 'ఈ విషయంపై చర్చించడం జరిగిందని, అలా రాజీనామాలు చెయ్యడం ప్రజాస్వామ్య విరుద్ధమని' వారు అన్నారు.

పి.సి.సి. ఉపాధ్యక్షుడు శ్రీ కె. రోశయ్య, ప్రధాన కార్యదర్శి శ్రీ ఆర్. చెంగారెడ్డి, శ్రీ చంద్రశేఖరరెడ్డి , శ్రీ కె.ఎస్. రావు, శ్రీ టి. బాలగౌడ్‌లు పత్రికా సమావేశంలో పాల్గొన్నారు.

## బంగ్లాదేశ్‌లోతుఫాను: 102 మంది మృతి

ఢాకా, జులై 30 : తుఫాను, అధిక వర్షాల కారణంగా బంగ్లాదేశ్‌లో జరిగిన మూడు పడవల ప్రమాదాలలో మత్స్యకారులు సహా కనీసం 102 మంది చనిపోయారని నేడు ఇక్కడికి అందిన సమాచారాన్ని బట్టి తెలుస్తోంది. రెండు నదులలో రెండు మర పడవలు, సముద్రంలో రెండు మత్స్యకారుల పడవలు తిరగబడినందున ఈ ప్రమాదాలు సంభవించాయి.

గత మూడు రోజులుగా తుఫాను, భారీవర్షాల కారణంగా బంగ్లాదేశంలో పౌరజీవనం స్తంభించిపోయింది. గురువారం బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం ప్రభావం వల్ల భారీ వర్షం, గాలులు వీచి రాజధాని ఢాకాలోను, చిట్టగాంగ్ పట్టణంలోని దక్షిణ ప్రాంతంలోను పౌరజీవనం పూర్తిగా స్తంభించిపోయింది

# పాకిస్తాన్ జైళ్లలో 5 వేల భారత ఖైదీలు

న్యూఢిల్లీ, జులై 30: భారతదేశానికి చెందిన సుమారు 5 వేలమంది ఖైదీలు పాకిస్తాన్ జైళ్లలో వున్నారని ఒక పాకిస్తాన్ దినపత్రిక పేర్కొంది.

స్మగ్లింగ్, అక్రమ ప్రవేశదారులు, కాలపరిమితి మించిపోయినా ఇంకా వున్నవారు, ట్రాఫిక్ నిబంధనలను అతిక్రమించినవారు, కస్టమ్స్ వారికి దొరికిన వారు ఇలా వివిధ కేసులతో సంబంధమున్న 67 దేశాల నుంచి 10,855 మంది ఖైదీలు పాకిస్తాన్ జైళ్లలో వున్నారని ఉర్దూ దినపత్రిక 'జాంగ్' తెలిపింది.

ఈ పత్రిక ప్రకటించిన వివిధ దేశాల ఖైదీల సంఖ్యలో భారతదేశం ప్రముఖంగా వుంది ఖచ్చిత ఖైదీల సంఖ్య 4,965 ఈ పత్రిక వివరించిన ప్రకారం బంగ్లాదేశ్ 2,182, ఆఫ్ఘనిస్తాన్ 2,018, శ్రీలంక, నేపాల్ కు చెందిన ఖైదీలు 176 మంది వున్నారు.

## ఆగస్టు 1న సిటిజెన్స్ అవార్డు బహూకరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జులై 30 జాతీయ కోడిగ్రుడ్ల సమన్వయ కమిటి అధ్యక్షుడు శ్రీ బి.వి. రావుకు ప్రధాని శ్రీ రాజీవ్ గాంధీ ఆగస్టు 1వ తేదీన నేషనల్ సిటిజెన్స్ అవార్డు బహూకరిస్తారు.

ఆరుగురు సభ్యులు గల స్వచ్ఛంద సంస్థ "సిటిజెన్స్" వారు ఈ అవార్డుకు శ్రీ బి వి రావును ఎంపిక చేశారు

# రాజీనామాలుగర్హనీయం

హైదరాబాద్, జులై 30 నవవార్త) : పలు ప్రతిపక్ష పార్టీలకు చెందిన పార్లమెంటు సభ్యులు మూకుమ్మడిగా రాజీనామాలు చేయడం గర్హనీయమైన చర్య అని, ఈ రాజీనామాలు ప్రజాస్వామ్య సత్ సంప్రదాయాలకు విరుద్ధమని నగర కాంగ్రెస్ (ఐ) కమిటి పేర్కొంది.

ఆర్థిక శాఖా మంత్రి హోదాలో బోఫోర్స్ శతఘ్నుల కొనుగోలుకు ఆమోదం తెలిపిన జనతా దళ్ నాయకుడు శ్రీ వి.పి.సింగ్ నిజరూపాన్ని బట్టబయలు చేయాలని గాంధీ భవన్‌లో శుక్రవారం జరిగిన నగర కాంగ్రెస్ సమావేశంలో మాజీ ముఖ్యమంత్రి శ్రీ కె.విజయభాస్కర్ రెడ్డి, నగర కాంగ్రెస్ (ఐ) కమిటీ అధ్యక్షురాలు శ్రీమతి సరోజినీ పుల్లారెడ్డి, మాజీ పార్లమెంటు సభ్యులు శ్రీ కోట పున్నయ్య, మాజీమంత్రులు శ్రీ మదన్ మోహన్, శ్రీ శ్యామ్‌రావ్, శ్రీ జి.వెంకట స్వామి, యువజన కాంగ్రెస్ (ఐ) అధ్యక్షులు శ్రీ పి.సుధీర్ కుమార్ ఎన్.ఎస్.యు ఐ అధ్యక్షులు శ్రీ పి.సుధాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి శ్రీ పి.ఎల్.శ్రీనివాస్ తదితర నాయకులు ప్రజాస్వామ్య సంరక్షణ సమావేశాన్ని ఏర్పాటు చేసి ప్రసంగించారు.

ప్రతిపక్ష సభ్యుల రాజీనామా ఎన్నికల స్టంట్ అని, ఓటమి భయంతో చేసిన పిరికి పని అని దేశ ప్రజలు వీరి చౌకబారు ఎత్తుగడలను అర్థం చేసుకోవాలని వారు అన్నారు.

ప్రతిపక్షం అసలు రూపును ప్రజలకు తెలియజేయవలసిన గురుతర బాధ్యతను స్వీకరించవలసిందిగా రాష్ట్ర కాంగ్రెస్ నాయకులకు కార్యకర్తలకు వారు విజ్ఞప్తి చేశారు.

ఈ ప్రజా సంరక్షణ సమావేశానికి నగర కాంగ్రెస్ (ఐ) కార్యకర్తలు ఎక్కువ సంఖ్యలో పాల్గొన్నారు.

## నీటిపాలైన నిండు గర్భిణి

ఏలూరు, జులై 30 : చింతలపూడి నియోజకవర్గానికి చెందిన తమ్మిరెడ్డిపల్లి గ్రామంలో వైద్య సహాయం కోసం వెళ్తున్న ఓ నిండు గర్భిణి యువతి ఆమె సహాయకురాలితో సహా వరద నీటిలో కొట్టుకుపోయింది.

శ్రీమతి బొడ్డు మాణిక్యం (25 సం.) అను ఆ గర్భిణి స్త్రీ తమ్మిరెడ్డిపల్లి గ్రామం ప్రక్కన వున్న కానుగులవాగు దాటి ఆస్పత్రికి వెళ్ళాలని వస్తుండగా, వాగు మధ్యలోకి వచ్చేసరికి ఆకస్మికంగా వాగుకు వరద రావడంతో, మాణిక్యం,ఆమెకు తోడుగా వున్న కొంగర జయమ్మా (19 సం.) అను మరో యువతి వరద నీటిలో కొట్టుకుపోయి మృతి చెందారు. (ఐ)

## 27 మంది సస్పెన్షన్

ఖమ్మం, జులై 30 (నవవార్త): అశ్వారావుపేటలోని పెద్దవాగు ప్రాజెక్టుకు వరద వచ్చిన సందర్భంలో నిర్లక్ష్యంగా వుండి ప్రాజెక్టు కొట్టుకుపోవడానికి కారకులైన 27 మంది నీటిపారుదల శాఖ సిబ్బందిని సస్పెండ్ చేసినట్లు జిల్లా కలెక్టర్ శ్రీ వి. శర్మారావు శనివారం పత్రికా విలేకరుల సమావేశంలో ప్రకటించారు.

ఈ ప్రాజెక్టు దెబ్బ తినడంవల్లనే రు. 40 లక్షలు నష్టం వాటిల్లినట్లు, 3 వేల ఎకరాల ఆయకట్టు రైతాంగం ఇబ్బందులకు గురైనట్లు కలెక్టర్ వివరించారు.

## మాజీ ఉగ్రవాది హత్య

హైదరాబాద్, జులై 30 (నవ వార్త) : వరంగల్ జిల్లా పట్టుపల్లి గ్రామంలో శుక్రవారం గుర్తు తెలియని తీవ్రవాదులు మాజీ తీవ్రవాది శ్రీ పి. బుచ్చయ్యను కాల్చి చంపారు.

పోలీసు కథనం ప్రకారం ఒక స్త్రీ విషయంలో శ్రీ బుచ్చయ్యకు తీవ్రవాదులకు భేదాభిప్రాయాలు వచ్చాయి. ఈ విభేదాలు పెరిగి చివరకు హత్యకు దారితీసాయని తెలిసింది.

## 12 మంది శ్రీలంక ప్రదర్శకులు హతం

కొలంబో, జులై 30 శ్రీలంక రక్షక దళాలతో ఘర్షణకు దిగిన ప్రభుత్వ వ్యతిరేక ఆందోళన కారులు 12 మంది శనివారం నిహతులయ్యారు.

ప్రభుత్వంతో ఘర్షణను కొనసాగిస్తున్న జె.వి.పి. ఆందోళనను నిరోధించడానికి శ్రీలంక ప్రభుత్వం కర్ఫ్యూను కొనసాగిస్తోంది. ఈ కర్ఫ్యూ సాయంత్రం 5 గంటల నుండి ఉదయం 6 గంటల వరకు కొనసాగుతున్నది.

భారత శాంతిసేన ఉపసంహరణ విషయంపై జె.వి.పి. రెండురోజులు హర్తాళ్ జరపాలని పిలుపునిచ్చింది.

సింహళీయులు అధికంగా ఉన్న ప్రాంతాలలో ప్రజాజీవితం స్తంభించిపోయిందనీ, తమిళులు అధికంగా ఉన్న ఈశాన్య, తూర్పుప్రాంతాలలో ప్రజాజీవితం మామూలుగా ఉందని వార్తలు అందుతున్నాయి.

# Excerpts from the Managing Director's Speech at the Thirty-Fourth Annual General Meeting of the State Bank of India held on 27th July 1989 at Hyderabad

State Bank

*Shri V. Atal, Managing Director*

## ECONOMY

Taking a look first at the Indian economy, the picture we see is heartening. An exceptionally good monsoon in 1988-89 led to a record growth of about 19 per cent in agricultural production. Foodgrains production touched a new peak of over 170 million tonnes. Industrial growth during the year is also estimated at 8.8 per cent against 7.3 per cent in 1987-88. Going by official expectations, the Gross Domestic Product would have increased by about 9 per cent in 1988-89. With improved power availability, higher agricultural incomes and a pick-up in industrial production, corporate results have shown general improvement. Better corporate results, backed by improved fundamentals of the economy, have led to a buoyancy in the stock markets. All in all, the performance of the economy in 1988-89 augurs well for the Eighth Five Year Plan which seeks to step up the overall growth rate to 6 per cent per annum.

On the export front, the uptrend in growth continued apace. During 1988-89, exports increased by 29 per cent over and above the growth of 25.3 per cent recorded in 1987-88. The various liberalisations and export promotion measures announced over the period by the Government of India and in the Union Budget of 1988-89 are clearly having a positive impact on the country's export performance, especially in the identified 'thrust' sectors. The balance of payments position, however, continues to be under strain on account of the surge in imports, bunching of IMF and other repayment obligations and certain emerging protectionist trends in international trade.

## PERFORMANCE

In tune with improved performance of the economy, I am happy to report that your Bank has made good all-round progress. Among other things, all the major targets laid down by the Government in the matter of financing of the priority sectors and the weaker sections of society have been met. This reflects the Bank's unremitting commitment to these vital segments of our society in the national cause of employment generation and poverty alleviation. Despite the resultant pressures, profits have improved, reflecting the continued soundness of your Bank's business policies and its ability to adapt itself to the changing and increasingly competitive environment. Dividend has been maintained at Rs.25 per share per annum.

What has given us very particular satisfaction this year is a Balance Sheet which is altogether free of any qualifications. It may be said that a clean balance sheet is an elementary requirement of a modern bank. True, but this is no easy task because of the wide spread and diversity of our activities and the realities of the Indian situation. This achievement is the culmination of a prolonged and continuous process of toning up the working of the Bank on all fronts, viz. business development, house-keeping, recoveries, management of non-performing assets, providing adequately for bad and doubtful debts, etc., with distinct focus on productivity and profitability.

I may be permitted here a comment on the subject of profitability. While your Bank has shown good working results, the banking system as a whole seems to be operating under serious strain on profits as a result of escalating costs on the one hand and inadequate incomes on the other. Rising overheads, diminishing scope for remunerative fund-based business, and the imperative demands of social banking are making themselves felt through increasing pressure on profits. If these latter demands are to continue to be effectively met – as indeed they must – banks simply have to reverse the current disturbing trend and build up their capacity to withstand further profit erosion. Such erosion affects their ability to effectively handle development and social banking. Among the various parameters by which banks' performances are judged, it would perhaps be advisable that, for some time at least, banks place greater emphasis themselves on profits and balance sheet strength. A healthy and growing economy needs a sound banking system.

While public sector banks find themselves in this plight, we see in India the strange spectacle of foreign banks enjoying a better competitive position in this country than domestic banks. Not bound by developmental responsibilities and the regulatory measures that go with them, and unaffected by certain controls imposed on the public sector banks, foreign banks have a distinct operating advantage. With more and more foreign banks opening branches in India equipped with the latest that technology can offer, this advantage will make itself even more increasingly felt at the cost of the domestic banking sector. It merits mention here that foreign banks, which constituted at end-1987 only 3.5 per cent of the Indian banking system in terms of working funds, had a share of as high as 19.5 per cent in the net profits declared by the system for that year.

A word in this context on the term "controls" that I have just used. We feel that the logical accompaniment to the current process of deregulation in the banking industry should be to enlarge the areas of operational freedom available to every individual public sector bank, within the framework of overall guidelines about objectives or a memorandum of understanding spelling out mutual expectations between the Government, Reserve Bank of India and individual banks. In fact, the perspective plan which spells out the qualitative and quantitative goals to be reached by banks, would serve virtually as such an informal memorandum of understanding. We have experienced that the periodical monitoring of banks by the Governor of the Reserve Bank of India through, inter alia, the instrumentality of the quarterly perspective plan review meetings with the bank chief executives has been exceedingly helpful to the bank managements in monitoring their own efficiency and effectiveness. This being so, within the overall goals settled and broad policy parameters outlined, it would be desirable to allow banks – and even encourage them – to develop and blossom according to their own ethos, genius and culture. The emphasis on uniformity, with the accompanying mechanism of controls to enforce it, serves merely to stifle this process. It is clearly unnecessary, often dysfunctional, to attempt to have all public sector banks – however big or small – functioning within a straitjacket of uniform systems, procedures, organisation and personnel policies and practices. For example, a bank like the State Bank, which is distinguishable by its sheer size and strength and whose organisational and other needs cannot really be equated with those of the other public sector banks, could be given a measure of freedom to move on its own – always, of course, subject to the usual strict performance monitoring but without other external inhibiting procedural and operational controls. This would be in line with what is universally recognised as professionalisation of management which, incidentally, was one of the objectives behind the nationalisation of banks 20 years ago. You may recall that, in her broadcast to the nation after the nationalisation of 14 major banks on 19th July 1969, the late Prime Minister, Smt. Indira Gandhi, had made a special mention of "giving a professional bent to bank management". Should any bank then not measure up to the performance expected of it, corrective action could be taken which could include re-structuring and weeding out the inefficient.

The issue of re-structuring of the banking system in India has been a much debated one. However, ill-informed debate on the subject merely disturbs the banking environment and diverts attention from issues of consequence. It needs to be emphasised that there is no single standard rational size of a bank or single rational basis for re-structuring the industry. There are pluses and minuses to whatever arguments are put forward. Overall, across-the-board re-structuring would not be warranted or justified on the basis of cost-benefit analysis, because organisational reconstruction is an organic process and not a mechanical one. As to our own grass-roots experience, even if we take one aspect of this issue, viz. the size of a bank, we in the State Bank of India have always felt our size as being our strength. Indeed, the large number of achievements of the State Bank of India, including its international standing today, would not have been possible without the advantages of size. What is of consequence is an appropriate organisational structure backed up by a well-oiled delegation-cum-control mechanism and supportive management practices. The Talwar Committee on Customer Service in Banks apparently did not find any correlation between customer service and the size of a bank although it did find correlation between the size of an individual branch and the customer service offered by it. Even so, there is a felt need today for a close look at the organisational structure of individual banks from the angle of their present and future capacity to effectively meet the needs of a growing economy in a fast-changing domestic and global environment.

## RURAL CREDIT

In the field of rural credit, we welcome the initiative taken by the Reserve Bank of India in introducing the Service Area Approach, under which branch managers of banks will play an increasingly important role in rural development. They will have the responsibility to carry out detailed studies of the development potential of the villages in their Service Area, draw up credit plans on the basis of such studies, sanction and disburse loans as per plans and carry out the post-sanction tasks of monitoring, follow-up and review. The initial tasks under the Service Area Approach, viz. allocation of villages among branches of banks, surveys and plan-formulation, have already been completed, and we have geared ourselves to fulfil the high expectations the Approach has already generated.

The Service Area Approach take the credit planning process to the village level. Under Panchayati Raj, with its emphasis on planning at the grass-root level, a more systematic development of the rural areas is expected to take place and, with the Service Area Approach, banks will be in a better position to extend full support to local development efforts by providing credit facilities at the door-step of the rural people. Plan formulation at the grass-root level would naturally create a sense of partnership between the bank staff and the local development and extension staff. This should lead to more realistic planning and improvement in the quality of rural credit. Such improvement in the subsidy-linked programmes for the benefit of the weaker sections would also improve the efficacy of the poverty alleviation programmes. With these decentralisation measures, emphasis in rural development will come to be placed on integrated development of agriculture, horticulture, dairying, poultry farming, etc. in the service areas of branches, as also on the lateral development of production, processing, packaging, marketing and transportation. Such integrated sectoral development should lead to faster employment- and income generation in the rural areas.

I am also happy to report improved recovery performance of the Bank in respect of direct agricultural advances. This is due to improvement in agricultural production and agricultural incomes following an excellent monsoon. It is also due to intensification of the recovery effort by the Bank's staff. If State Governments render greater support to our efforts by strengthening the recovery machinery, recovery performance could be further improved. While on the subject, I consider it pertinent to mention that periodical announcements in some States to waive repayment of government loans or co-operative bank loans tend to vitiate the atmosphere for recovery. Concern of the State leaders for the poor farmers notwithstanding, we strongly feel that nothing should be done to disrupt the fabric of rural credit which has been assiduously built up by the commercial banking system over the past two decades. Such disruption will not be in the larger interests of the farmers themselves.

## INDUSTRY

In another sector of the economy, we are witnessing today the small scale industry as being an important contributory to growth, accounting for 45 per cent of the country's total industrial production and 30 per cent of industrial exports. Your Bank has been a major partner in this progress. In furtherance of the objectives of this partnership, an Industrial Technology Group has been in operation in the Bank, as you know, to facilitate the process of technological upgradation in the small as also the medium scale industrial sectors, to improve their competitiveness and also to arrest incipient sickness. In a constantly changing environment, unless entrepreneurs improve their management skills, manufacturing methods and product designs, it may be difficult for them to improve quality and productivity and remain competitive.

The Industrial Technology Group, given the name UPTECH, set up at the Bank's Central Office, is intended to assist and guide technology upgradation programmes. To ensure that these programmes are effective and well-monitored over a period of time, your Bank has, as a matter of strategy, taken up industry- and location-specific technology upgradation programmes, focussed on product and process areas and unit-level and institutional-level arrangements. The package of assistance covers both non-financial and financial support. The Bank's first technology upgradation programme was conducted in Coimbatore in September 1988 targeted at the agro-pumpsets industry. This was followed by a programme held in Kolhapur in March 1989, focussing attention on internal combustion engines and components industries – including both diesel and auto ancillaries. Exploratory work is in progress in Rajkot for the diesel engine and components industry, in Howrah for the foundry industry, in Hyderabad for solvent extraction of edible oil from rice bran, and in Varanasi for fans and domestic water pump industry. Your Bank's Board has decided to allocate from this year's profits a further sum of Rs.1 crore to fund the UPTECH programmes.

Our advances to large and medium industries have also recorded good growth and diversification in recent years, more significantly in thrust areas such as chemicals, electronics, petro-chemicals, food-processing, leather manufactures, etc. This has imparted greater stability and balance to the Bank's advances portfolio. Measures aimed at improving quality of credit have included the conduct of industry-specific training programmes and the opening of dedicated industrial finance branches.

A matter that nonetheless continues to cause concern is industrial sickness, which was earlier manifest in traditional sectors like jute and cotton textiles, etc., and has since spread into a broad spectrum of industrial activity. While efforts to contain industrial sickness have been made over the years, a positive response has been overdue. This has now come through the process of industrial revival, which received a push through the formation of the Board for Industrial and Financial Reconstruction in terms of the Sick Industrial Companies (Special Provisions) Act, 1985. The preamble to this Act defines its raison d'etre as the making of "......special provisions with a view to securing the timely detection of sick and potentially sick companies owning industrial undertakings, the speedy determination by a Board of experts of the preventive, ameliorative, remedial and other measures which need to be taken with respect to such companies and the expeditious enforcement of the measures so determined......". After overcoming legal impediments and eliminating delays by observing rigid time disciplines, the Board has already succeeded in expediting the filing of references, conduct of viability studies, formulation of revival packages, etc. Expeditious enforcement of these packages, involving sacrifices and co-ordinated action by all concerned agencies, has however proved somewhat elusive. I wonder whether the Board needs to be given more teeth, enabling effective performance by it of its role which is vital for re-cycling the very substantial funds blocked today as non-performing assets.

## PERSONAL BANKING

Turning to another area of the Bank's business, the personal banking segment of the Bank, which essentially consists of the household sector, has been contributing nearly half of the Bank's total deposits. The growing size of the Indian middle class, which constitutes the relatively better-off segment of the market for consumer durables and new financial instruments and services, is increasingly becoming the focus of attention of banks. Cultivating this segment is important from yet another angle. It is very vocal and generally provides the opinion leaders in society. To meet this segment's felt needs, your Bank has introduced schemes such as "Big Buy", "Own Your Personal Computer", etc., and is energetically prospecting this market for novel need-based deposit, loaning and investment schemes.

## CREDIT: DEPOSIT RATIO

One of the objectives of nationalisation of the major commercial banks was to facilitate balanced economic development of the country. In the post-nationalisation era, through systematic and planned deployment of credit to different sectors of the economy, commercial banks have been able to step up their credit:deposit ratios in the backward areas of the country. There remains nonetheless a constant clamour at various State-level forums for raising this ratio.

Raising this ratio was a useful tool to remind the banking system of its responsibility to give increased attention to the development needs of all areas and not concentrate on loaning in the urban and metropolitan centres only. With banks having achieved diversification of their credit portfolios to cover most productive activities, this performance parameter has lost its edge, and is not really a stable and reliable measure of a bank's contribution to development. The credit:deposit ratio may be high in certain areas, though credit may be low and deposits still lower. In fact, a low level of credit extension per se is a greater cause for worry than a low credit:deposit ratio. What is important, therefore, is to ensure that the credit needs of all productive and income-generating activities in an area are satisfied. Development efforts need to be systematically directed towards evolution of bankable projects which can absorb credit and towards motivating entrepreneurs to start activities in the various sectors of the economy. In other words, in the current environment, growth in credit is a better measure of the contribution of banks to the development of an area. In the absence of such growth, the hindering factors then need to be identified and critically looked into. In very many cases, the factors may be found to be external to the banking system.

## MONEY MARKET

The Indian money market has been undergoing major structural changes during the last few years in the wake of the recommendations made by the Chakravarty Committee and the Vaghul Working Group. This has heralded the beginning of a new era of liberalisation and deepening of the financial structure in the country to meet the needs of a diversifying economy. This liberalisation process received a further fillip during the last financial year as a result of steps taken to improve the efficacy of the interest rate mechanism. Interest rate policy has been further liberalised by permitting free play of market forces in the determination of interest rates in the call money market as also on two new instruments being introduced, viz. Certificates of Deposit and Commercial Paper. At the same time, the ceiling on interest rates on working capital finance has been removed, and these rates have been linked to the quality of credit. Clearly, the administered interest rate policy is showing a greater degree of realism.

The process of review of the administered interest rate structure should also be extended to cover the grant of credit at concessional interest rates. It may be recalled that such a review was recommended by the Chakravarty Committee which felt that undue emphasis on concessional rates of interest could well prove to be counter-productive. Interest concessions do not by themselves promote or improve the viability of the economic activities pursued by the weaker sections, unless accompanied by matching efforts in terms of input supply, marketing, training, etc. Not surprisingly, these ventures do not often succeed in raising the incomes of the target groups in spite of the interest concessions. This is because these concessions are no substitute for those linkages which have a vital bearing on viability and income-generation. In the absence of such linkages, interest concessions merely go to generate pressures on the already strained profitability of banks.

## CAPITAL MARKET

I would now like to turn to the developments in the capital market in India during the period under review. The market remained buoyant, marked by a strong return of investor confidence which had suffered to some extent during late 1987 and early 1988. Apart from the increasingly visible strong fundamentals of the economy, several measures taken by the authorities, including some as a part of the 1988-89 budget, were instrumental in bringing about the turnaround. Resources raised during 1988-89 from the primary capital market touched a new peak of Rs.5,600 crores as against Rs.5,166 crores in the immediately preceding year. At another level, this figure needs to be contrasted with the amount of resources that was being raised a decade ago, say in 1980-81, when the figure was Rs.165 crores only. Estimates of investor population in India range from 12 million to 16 million, placing us globally in the third position after USA and Japan.

Brisk activity in the primary market was matched by a strong performance in the secondary market as well. The RBI All-India index of ordinary share prices (1980-81=100) rose from 189.3 at the end of 1987-88 to 306.6 at the end of 1988-89, a growth of 62 per cent – the highest growth in any one year in the recent past. Overall, therefore, the capital market, both at the primary and secondary ends, remained very active during the period, providing excellent opportunities to corporate fund-raisers to mobilise resources for the various projects.

Perhaps the most important single factor which influenced the turnaround of the capital market in recent times has been the role played by institutional investors. The Unit Trust of India, along with new mutual funds, have been active investors in the market and, since these institutions make investment decisions professionally and on the basis of researched information, the market showed much greater stability than we had seen earlier. The size of operations of these institutions and their professional approach to investment decision-making proved to be of greater significance in countering the adverse effects of purely speculative transactions. SBI Mutual Fund set up by your Bank launched two new schemes during the period, the Magnum Tax Saving Scheme 1988-89 and the Magnum Regular Income Scheme 1989, both of which attracted enthusiastic response. Another scheme has since been launched last month – the Magnum Monthly Income Scheme 1989 – and this too is receiving a strong response. The Fund has a few more schemes on the anvil to be launched in the coming months.

While Mutual Funds provide an ideal conduit to allow investors to participate in the stock market without having to acquire specialised skills or knowledge of the market, we are also noticing that the number of investors who are desirous of making their own investment decisions is steadily increasing. Partly, this has been the result of increasing sophistication on the part of the community of savers who are encouraged by a greater flow of information through the ever-increasing volume of financial media. This, of course, is a welcome sign, as it testifies to the increasing maturity of the country's investing community. To assist them, your Bank has taken the step of setting up Personal Investment Centres or investment shops at selected branches of the Bank. At these Centres, a full range of advisory services will be provided to intending investors to assist them in making appropriate investment decisions conforming to their individual objectives. The Centres also provide services such as the buying and selling of shares and other financial instruments, once clients make their investment decisions. We are hopeful that this facility will prove to be of interest to our individual clients and, depending on experience, we would be happy to open additional centres as we go along in our quest for what we ourselves term as a "creative partnership with our customers" in financial services.

The buoyancy in the capital markets has also encouraged some of the more well-known companies to raise large resources for their existing and future projects **directly from the capital market** instead of seeking financial assistance from institutions and banks. Your Bank's merchant banking subsidiary, SBI Capital Markets Limited, was closely associated with a number of such transactions. It does seem that a trend is emerging for some of the more established corporate names to turn to the capital market for raising resources rather than tapping the institutional sources which was the pattern in the past. This, too, is an example of the growing sophistication of the corporate sector, and is a welcome feature. In fact, the Government have recognised this and are now granting approvals for large projects in a number of cases on the understanding that the promoters would raise the required resources from the market and not look to financial institutions for support. This development is likely to contribute to continued buoyancy of the capital market.

Another development noticed in the recent past has been the increasing interest exhibited by overseas investors in the Indian capital market. A number of institutional investors have visited the country singly and in groups and, in the course of their visits, have called on your Bank as well as on SBI Capital Markets Limited. With the better knowledge that they now have of the Indian capital market and its potential, there seems to be a keenness on the part of a number of these institutional investors to participate in this market. We are pursuing these interests with a view to setting up appropriate vehicles and organisations to channelise such investments into India. The NRI-Bonds floated by State Bank of India and managed by SBI Capital Markets Limited succeeded in mopping up over US $ 91 million from non-resident Indians. I am also happy to inform you that the Government of India have recently approved your Bank's proposal to set up an off-shore fund under the name India Magnum Fund N.V. which will be managed by SBI Capital Markets Limited in association with Morgan Stanley Asset Management, New York, a well-known international investment management institution. This Fund, which will be privately placed, is targeted at institutional investors mainly in U.S.A. In addition to this, we have received indication of interest from a few other institutions who are keen to promote similar off-shore funds in association with us for attracting institutional investment into the Indian capital market. These are being appropriately pursued.

Looking back, events have now proved the soundness of your Bank's decision to set up in 1986 its wholly-owned subsidiary, SBI Capital Markets Limited. This subsidiary is now in the forefront of capital market activities in the country, and has enabled the State Bank Group to retain its primacy not only in banking but also in the emerging financial services sector. The years ahead will no doubt be challenging, as demands for newer services steadily emerge from the increasingly liberalised corporate sector. Your Bank and its merchant banking subsidiary are well placed to respond to these challenges fully and completely.

Buoyancy in the capital markets, with the resultant increasing participation therein of individuals and corporate clients of the Bank, does in a sense pose certain threats to the Bank's traditional business. As corporate clients raise resources from the capital market in preference to institutions and banks, we do lose in the area of credit business. Similarly, as mutual funds and other financial products emerge and gain in popularity, deposits available from our individual and corporate customers may be affected. However, these are aspects which are a part of the process of financial sophistication and maturity which is emerging in our country, and we must accept these developments as they come. Your Bank believes that, as these developments take place, new business opportunities, **particularly in securities and capital markets areas,** will emerge for us and, overall, the market for the group as a whole will become larger rather than smaller. On our part, we are closely watching these developments and are responding directly or through the Bank's merchant banking arm with appropriate strategies and products to capture the new and emerging business opportunities. Your Bank is also constantly watching out for any need for organisational responses that may be needed, such as formation of new subsidiaries or vehicles to take care of the rapidly emerging scenario in the financial markets, and will take appropriate steps in good time.

## TECHNOLOGY

A word on technology in the banking industry is very necessary at this stage. The clientele of banks – both corporate and individual – have long since been clamouring for sophisticated services which simply cannot be extended without the aid of computers. In a fast-changing world, where information is power, induction of state-of-the-art technology is not only necessary but crucial to our very survival. Without crossing the technology barrier, we cannot even manage our existing domestic business, let alone meet the competition of foreign banks. We cannot aspire to usher in the 21st century with the outmoded tools that we possess and work-loads that manual systems are simply unable to bear.

Unfortunately, while noticeable progress has indeed been made in certain data-processing areas, it is in the field of branch banking and accounting that, notwithstanding assertions to the contrary, technology seems to have passed us by. Branch computerisation is central to any integrated computerised system and holds the key to the ushering in of electronic banking in the country. In this respect, what we are doing today is primitive when we compare ourselves with banks abroad, not only in the west but also in many developing countries. In fact, even foreign banks operating in this country offer electronic banking services which we find ourselves helplessly unable to match. Unfortunately, business does not wait. It flows in a direction where it finds itself optimally serviced. I am sure that the bank managements and employee representatives appreciate the realities of the situation and will strive to reach understandings which will ensure that Indian banking keeps pace with the times. A complete break has to be made from the past. The time for soft options is over. This, I may also add, has perhaps been the major casualty of the process of enforcing uniformity in the banking industry.

While on this subject, I can do no better than quote the eloquent words of Pandit Jawaharlal Nehru in the Scientific Policy Resolution adopted by the Government of India in 1958. The Resolution reads inter alia "...the key to national prosperity, apart from the spirit of the people, lies, in the modern age, in the effective combination of three factors, technology, raw materials and capital, of which the first is perhaps the most important.

## INTERNATIONAL OPERATIONS

An event of far-reaching significance for the Bank's international operations has been the assignment of prime/near-prime short-term ratings by two internationally reputed rating agencies from USA. The decision to seek the ratings and in the process, subject the Bank's operations systems and procedures, organisational structure etc. to a comprehensive scrutiny, stemmed from our desire to access the vast US domestic financial market for raising foreign currency resources for our overseas operations. The ratings secured by your Bank represent, we understand, the highest ratings for a banking institution from the developing world, and provide ample testimony to the strength of your Bank's policies and operations and the confidence of international agencies in the central banking regulatory system in our country. The diversified resource-raising operations abroad at competitive costs, which the ratings are facilitating, will enable the Bank to meet the increasing demands on the Indian banking system for financing the large scale imports flowing from technological upgradation, massive investments envisaged in the Eighth Five Year Plan, and the imperative need for a quantum jump in exports, both traditional and non-traditional. The resources that we are so raising will also enable us to diversify our operations at our foreign offices, whose assets are now in excess of US $ 8 billion.

Your Bank's ratings have also to be looked at in the context of another important development in the field of international banking. Concern for the robustness of the international banking system has prompted the banking supervisors of the Group of 10 countries, meeting under the aegis of the Bank for International Settlements, to prescribe minimum standards of Capital adequacy. Capital is a bank's ultimate line of defence and so a true measure of its strength. Judging ourselves by these exacting standards our own ratio of Capital to risk-weighted assets was in the region of 6.5 per cent as on 31st December 1987. The corresponding standards stipulated for achievement are 7.25 per cent by end-1990 and 8 per cent by end-1992, of which at least 50 per cent has to be by way of core Capital. Our attempts at achieving these ratios may, inter alia, necessitate the raising of resources in the international financial markets through a variety of instruments whereby these resources qualify to be treated as Capital. The ratings that your Bank has obtained will facilitate this process also.

The major objectives of our operations abroad have been to service Indian business and trade and to assist the export efforts of the country. This has been accompanied in recent times by a carefully planned move into areas of non-ethnic business and by bestowing greater attention on liability management through a mix of markets institutions and instruments. This has generated better liquidity at optimum cost. Your Bank also continues the process of introducing Indian companies to the international capital market and assisting them to raise resources abroad.

All these are clear signs that your Bank – which has been ranked by the Institutional Investor as the 100th among international banks in terms of size of assets – is growing beyond domestic banking and developing into a truly international bank. In line with this new approach, your Bank is striving to have access to the latest in communications and information technology. As a first step in this direction, the Bank inaugurated the dedicated and integrated communication network known as SBINET, the first and biggest communication project in the Indian banking industry, aimed at improved customer service, operational efficiency and administrative effectiveness. The Bank has also been admitted to the membership of the Society for Worldwide Interbank Financial Telecommunication, popularly known as SWIFT, a medium for faster international transfer of funds.

## LOOKING AHEAD

In conclusion, we can indeed draw satisfaction from the manner of evolution of your Bank in these past three decades or so. Over this period, your Bank has pioneered a number of activities. It has taken the initiative in providing finance to small scale industries on liberalised terms, spearheaded rural banking and made significant contributions to agricultural financing and rural development and also taken a lead in developing merchant banking. The role of a national bank such as the State Bank obviously keeps changing according to the changing needs of the economy. With the increasing opening up of the Indian economy, your Bank will have to play an important role in promoting exports, raising resources abroad, assisting in the technological upgradation of industries to improve their competitiveness in the international markets, without for a single moment overlooking its responsibility to contribute extensively to balanced and all-round development of the rural economy and to the process of employment generation and poverty alleviation. At the same time, the Bank will have to pay due attention to the expanding market for deposits and for other financial services to the corporate sector as also to the growing middle-class in the country. Your Bank faces this future with supreme confidence. I am particularly happy to report that our staff at all levels share this confidence and our vision of the future. Their constructive approach has always been – and will remain – a source of strength to the Bank. With accompanying and even growing emphasis on professional competence, your Bank is determined to retain its position as the premier commercial bank in the country committed to service and national development and to assume with increasing stature its rightful place in the international banking community.

డైలీ సీరియల్


భవన నిర్మాణ పరిశ్రమమీద తొలి వెలుగులు ప్రసరిస్తున్న వెన్నెల జలపాతం

# చల్లా సుబ్రహ్మణ్యం


అరగంట గడిచింది. ఆమె జరిగిన విషయం మర్చిపోయి తన పనిలో మునిగిపోయింది రమణి.

ఫోన్ మోగడంతో రిసీవరెత్తి-

"గుడ్‌మార్నింగ్! త్రిభువన్స్!" అంది కాజువల్‌గా

"హలో మిస్ రమణీ! అందంతో పాటు గొంతు కూడా కమ్మగా ఉండడం అరుదైన విషయం సుమండీ!"

"హలో... ఎవరు మీరు? ఏంకావాలి?" అందామె.

"అరె మీరింకా నన్ను గుర్తుపట్టలేదా? వెరీ బాడ్! ఉదయం మీ అందం గురించి అంతలా పొగిడాను కదా... అప్పుడే మర్చిపోయారా?"

రమణి ముఖం జేవురించింది.

"చూడు మిస్టర్! నీ గురించి మీ కార్పొరేషన్‌లో ఇప్పుడే కంప్లైయింట్ ఇచ్చాను. ఈ రోజే మీ ఇంజనీర్‌కి నీ వేషాలు చెప్పబోతున్నాను. ధైర్యముంటే నీ పేరు చెప్పు..." అంది రమణి.

"నేను మీ పేరు తెలుసుకున్నట్లే మీరూ నా పేరూ తెలుసుకోండి అయినా ఈ అభిమాని మీద మీకు అంత కోపం ఎందుకండి? రేపు మా బాస్‌కి కంప్లయింట్ చేసిన తర్వాత - అయ్యో! ఒక చిరు హృదయాన్ని ఎందుకు గాయపరిచానా అని తెగ బాధపడి పోతారు. తర్వాత నన్ను క్షమించమని..."

"షటప్! రేపేం జరుగుతుందో చూద్దువుగాని" అని ఫోన్ ధడాలున పెట్టేసింది రమణి.

మర్నాడు-

తన క్యాబిన్‌లో కూర్చుని టైప్ చేసుకుంటోంది రమణి.

"హాయ్ రమణీ! బాస్ నిన్నంతా చాలా చికాగ్గా ఉన్నారు కదూ!" అనడిగింది సీనియర్ ఎగ్జిక్యూటివ్ జలజ.

"అవును... ఆర్ అండ్ బి... కాంట్రాక్ట్ చేజారి పోయిందా?"

"అది మామూలుగా పోలేదట... ఎవరో మన కొటేషన్ లీక్ చేశారట... దానికంటే అర పైసా తక్కువ కోట్ చేసి గోవర్ధన్‌రావు ఆ టెండర్ కొట్టేశాడట... సో మన బాస్ ప్రెస్టేజ్‌కి దెబ్బగా భావించి తెగ వర్రీ అయిపోతున్నారట...."

"అవునవును... ఆ గోవర్ధన్ మనుషులు మన దగ్గరున్నారన్న మాట అయినా ఆ గోవర్ధన్‌కి ఇన్ని తెలివి తేటలెలా వచ్చాయబ్బా... పైగా మన ఖమనరీనే ఆ వర్క్‌కి కావాలని మనిషిని పంపాడు నిన్న... డీల్ సెటిలయినట్లుంది" చెప్పింది రమణి.

"కాని ఈ తెలివి తేటలన్నీ గోవర్ధన్ బుర్రలోవి కాదంటున్నారు. ఎవరో వైభవ్ అట... ఇంజనీర్ అట అక్కడ...."

"ఏవ్... ఇప్పుడతనే కాబోలు వస్తున్నాడు..." అని రమణి అంటుండగానే వర్క్ మేనేజర్ మణిరత్నం వచ్చాడక్కడికి.

"గోవర్ధన్‌రావు తాలూకు ఇంజనీర్ వచ్చాడు. మన మిషనరీ గురించి మనకు తెలియని చాలా విషయాలు చెప్పాడు. ప్రైవేట్‌గా ఇంజనీరింగ్ డిగ్రీ సంపాదించాడట... వెరీ బ్రిలియంట్ ఫెలో... ఏ విషయంలోనూ టెక్నికల్‌గా అతన్ని మాయ చెయ్యలేం. డీడ్ పేపర్స్ మీద సంతకం చెయ్యడానికి ఇక్కడికొస్తున్నాడు. ఆ పేపర్స్ రెడీ చెయ్యండి మేడం!" అని చెప్పాడు మణిరత్నం.

రమణి వెంటనే చేస్తున్న పని ఆపి డీడ్ పేపర్లు రెడీ చెయ్యడంలో నిమగ్నమై పోయింది.

తెలివి ఎవరి సొమ్ము? తాడిని తన్నేవాడుంటే తల తన్నేవాడుంటాడు ఏ వ్యాపార సంస్థకయినా ఆడింది ఆటగా పాడింది పాటగా ఎప్పటికీ సాగదు... ఈ టెండర్‌తో గోవర్ధన్‌రావుకి ఇమేజ్ పెరిగిపోతుంది.... త్రిభువనరావుకి సరైన పోటీగా నిలిచేది వీళ్లే అనుకుంది రమణి.

"మేడం... పేపర్లు రడీ అయ్యాయ్యా? మీట్ మిస్టర్ వైభవ్! యంగ్ అండ్ డైనమిక్ ఇంజనీర్ ఫ్రం గోవర్ధన్ కంపెనీ!" అన్న మణిరత్నం మాటలకి-

"ఓ! రడీ! అంటూ వెనక్కి తిరిగిన రమణి అవాక్కయింది" ఎదురుగా అతను!! తనని టీజ్ చేసిన యువకుడు!!

తన కళ్ళను తానే నమ్మలేక పోయింది.

"షి ఈజ్ మిస్..." పరిచయం చేయబోయాడు మణిరత్నం

"రమణీ! డైనమిక్ యంగ్ లేడీ ఫ్రం త్రిభువన్స్! పర్సనల్ సెక్రటరీ టు మిస్టర్ త్రిభువన్‌రావ్... యామై రైట్?" అన్నాడు వైభవ్ అమెనే చూస్తూ.

కొన్ని క్షణాలపాటు ఆ షాక్ నుంచి తేరుకోలేక పోయింది రమణి. యాంత్రికంగా ఫార్మాలిటీస్ ముగించింది.

అతను థాంక్స్ చెప్పి వెళ్ళబోతూ-

"మేడం! మా స్టాఫ్ ఎవరో మీతో మిస్ బిహేవ్ చేశారట... ఎవరతను? మా ఆఫీస్‌లో కంప్లెయింట్ ఇచ్చారట?" అని సీరియస్‌గా అడిగిన అతని కళ్ళు చిలిపిగా నవ్వుతున్నాయ్.

ఈ కంప్లైయింట్ గొడవేమిటా అని- మణిరత్నం- ఇంకా మిగిలిన స్టాఫ్ ఆశ్చర్యంతో చూస్తున్నారు. రమణి ఏం చెప్పాలో తెలీక తత్తరపడింది.

అతని పేరేమిటో మీకు తెలీదుకదూ! అయినా ఫర్వాలేదు. నేను కనుక్కున్నాను. అతన్ని టెర్మినేట్ చేశాను ఇదుగో... అతనికిచ్చిన ఆర్డర్ కాపీ!" అని ఓ కాయితాన్ని ఆమె చేతికిచ్చి-

"కమాన్ లెట్స్‌గో!" అని అక్కడ నుంచి వెళ్ళిపోయాడు వైభవ్..

ఆశ్చర్యపాటో కాయితం విప్పింది రమణి.

"మనం పోట్లాట ద్వారా ఫ్రెండ్స్ మయ్యాం! ఈ సందర్భంగా సాయంత్రం మీకు డిన్నరిస్తున్నాను. ఏడు గంటలకు కృష్ణా ఒబెరాయ్‌లో టేబిల్ రిజర్వ్ చేయించి మీకోసం ఎదురు చూస్తుంటాను....."

అది చదివిన రమణి మొదట తెల్లబోయింది. ఆ తర్వాత ఎర్రబోయింది.

"యూ ఫెలోస్.....గెట్ లాస్ట్ ఫ్రం మై ఛాంబర్స్..." ఆవేశంతో ఊగిపోతున్నారు త్రిభువనరావు.

"సారీ సర్......." నసిగారు త్రిభువనరావు.

"ఎవడిక్కావాలి మీబోడి సారీలు...నీ సారీ...... పోయిన నా ప్రతిష్ఠను తెచ్చి పెట్టగలదా?"

"సార్.....మీరేమనుకోనంటే....ఒక్కమాట......ఈ టెండర్ ఎస్టిమేట్ చెయ్యడంలో మనమేమీ పొరపాటు పడలేదని మాత్రం చెప్పగలను" చెప్పారు చీఫ్ ఇంజనీర్

"ఓ......కే......ఓ.కే......చిదంబరం......" ఆవేశాన్ని అణచుకుంటూ అన్నారు త్రిభువనరావు "మీ ఎస్టిమేట్స్, ఫాక్ట్స్, 'తప్పు' అని నేననడం లేదు అవన్నీ బానే వున్నాయ్! బట్.....రిజల్ట్ ఏమిటి? మొత్తం దేశంలో బిల్డర్స్ ప్రపంచంలో మన సంస్థకున్న జెగాంటిక్ స్ట్రక్చర్స్, లెవెల్ మీ అందరికీ తెలుసు!"

మనలాంటి ప్రెస్టీజియస్ ఆర్గనైజేషన్‌లో ఒక 'చిల్లు' పడడం మొదలయిందంటే....నా బాధ ఈ ఒక్క కాంట్రాక్ట్ పోయినందుకు కాదు. ఆఫ్టరాల్ గోవర్ధన్ లాంటివాడు ఇంత పెద్ద దెబ్బకొట్టగలిగాడంటే......."

బాధగా కళ్ళు మూసుకున్నారు త్రిభువనరావు.

అంతలో ఫోన్ రింగయింది.

"హలో....యె.....స్....." అసహనంగా అరిచారు త్రిభువనరావు.

"సరే.......అమ్మాయిగారు...కేంబ్రిడ్జ్‌నుంచి......"

"ఓ.కే.....ఓ.కే....పుట్ హర్ ఆన్ ది లైన్....."

"హాయ్....డాడ్......హౌ......యూ......"

"నాకేం తల్లీ....ఫైన్...వెరీఫైన్......"

అంటున్న తండ్రి మాటల్ని మధ్యలోనే కట్ చేస్తూ-

"మీరెంత ఆనందంగా వున్నారో నాకు తెలీదనుకుంటున్నారా.....? ఎవడో అనామకుడు ఒక్క కాంట్రాక్ట్ కొట్టేస్తే మీరు అంత ఆవేశపడిపోయి బి.పి. పెంచుకోవాలా.....?సారీ డాడ్..."

"అదే....అదే....ఆ అనామకుడు కొట్టెయ్యడమే బాధగా వుంది...ఏ వీరూభాయ్ పటేలో, ఏ పచియప్పనో కొట్టేసి వుంటే నిజంగా ఇంత బాధపడేవాణ్ణికాదు." అని...."అవునూ.. ..ఇవన్నీ అప్పుడే నీకెలా తెలిశాయ్....."

అంటూ అవమానంగా చిత్తరంజన్ వేపు చూశారు.

"అదుగో....కోపంగా చిత్తరంజన్ అంకుల్ వేపు చూస్తున్నారు కదూ! మీ గురించి నాకెవరూ చెప్పనవసరంలేదు డాడ్! నేను మీ కూతుర్ని. మీరు ఏ క్షణం ఏం చేస్తున్నారో ఇన్నివేల మైళ్ళదూరంలో వున్నా నేను స్పష్టంగా చూడగలను. ఓ.కే...అయినా డాడ్ జీవితంలో ఎన్నో అఖండ విజయాలను సాధించిన మీరు ఇలా "

(ఇంకావుంది)

## టాప్‌స్టార్ ది గ్రేట్‌స్టార్

సమాజ నైజంపైనే కేంద్రీకరించుకొని రచిస్తున్న సీరియల్ టాప్‌స్టార్ రచయిత మేధాశక్తి, సమాజ పరిశీలన అద్భుతం, అవితర సాధ్యం అసదైన శైలితో పాఠకుల హృదయాల నాయన కొల్లగొంటున్నారు సమాజంలో జీవితాన్ని నవల రూపంలో పాఠకుల ముందుకు తెచ్చారు నవల అంటే కేవలం సస్పెన్స్, థ్రిల్స్ మాత్రమే కాక సెంటిమెంట్‌ను కూడా జయప్రదంగా ప్రయోగించవచ్చు అని మరోసారి నిరూపించారు టాప్‌స్టార్ వైభవ్ మమ్మల్ని అలరిస్తున్నాడు ఇలాంటివే కావాలి ఎప్పుడూ

- పుట్టా శ్రీనివాసరావు, అత్మకూరు, గుంటూరు జిల్లా


# ఈ తరానికి అవసరమైన పాతతరం కథలు

**1986-87** సంవత్సరాలలో ఆంధ్రజ్యోతి ఆదివారం అనుబంధంలో "సైన్స్ సంగతులు" పేరుతో డా.కె.బి.గోపాలం ఒక శీర్షికను నిర్వహించేవారు. అప్పుడు ప్రచురించబడిన వ్యాసాలన్నిటిని "సైన్స్ సంగతులు" పేరుతోనే పుస్తకంగా తీసుకువచ్చారు. దీనిలో 50 సైన్స్ వ్యాసాలున్నాయి.

వ్యాసాలను తారీఖుల వరుసక్రమంలో కాకుండా 'అంశం' ప్రాతిపదికపైనే అమర్చడం జరిగింది. వీటిలో అతి తక్కువ అంశాలు మాత్రమే మౌలిక శాస్త్రం గురించి చెప్పేవి ఉన్నాయి. మిగతా వాటిలో ఆధునిక శాస్త్రప్రగతిలో సాధించిన విషయాలను విప్లవాత్మక మార్పులను చెప్పడానికే ప్రాధాన్యత నిచ్చారు. పుస్తకంలో మూడు వ్యాసాలు మానసిక శాస్త్రపరమైనవి ఉన్నాయి. "రిలాక్స్ అయ్యేదారులు వెతకండి", "మతిమరుపు పరిశోధనలు", "సజెస్టోపీడియా పద్ధతి", అనే వ్యాసాలలో "మతిమరుపు పరిశోధనలు", తప్పించి మిగతా రెండు, మొత్తం ఎన్నుకున్న అంశాల దృష్ట్యా, ఈ పుస్తకంలో చోటు చేసుకోతగ్గవి కాదు.

ఇక పుస్తకంలోని వ్యాసాలు సంకలనంగా చదువుకోతగ్గవా? అని ఆలోచిస్తే, పత్రికలలో ఆధునిక శాస్త్ర ఉత్పన్నాలను, వాటి పరిణామాలు చెప్పినంతగా, అవే వ్యాసాలు పుస్తకంగా వస్తే ఎంతో కాలం ఉపయోగించబడవు. నేడు కొత్త వస్తువు కనుగొంటే, వెంటనే పోటీ పడి మరొకరు మరో కొత్త వస్తువును కనుగొంటున్న కాలంలో, పుస్తకాలలో అటువంటి వ్యాసాలు వస్తే, కొద్దికాలంలోనే పాతబడిపోతాయి. అలాంటి వ్యాసాలు సుమారు సగం వరకు దీనిలో ఉన్నాయి. మౌలికాంశాలను గురించి చెప్పిన విషయాలలో సాధారణంగా చెప్ప తగ్గ మార్పులు ఎప్పటికో గాని ఉండవు. అలాగని సమకాలీన శాస్త్ర ప్రగతి గురించి పూర్తిగా విస్మరించమని ఉద్దేశ్యంకాదు. దానికీ ఒక పరిధి ఉంటుంది. ఆ పరిధిలో కొన్ని మంచి వ్యాసాలు కూడా దీనిలో ఉన్నాయి. ఇక 'మొనాలిసా' వంటి విషయములు ఎప్పుడు రాసినా తెగని సమస్యలు అందునా ఆసక్తిగా కూడా ఉంటుంది కాబట్టి, ఇలాంటివి రాయొచ్చు.

పుస్తకంలో కొన్ని వ్యాసాలలో ఎత్తుకున్న అంశాన్ని సరైన పద్ధతిలో వ్యక్తపరచలేకపోయారు. చెప్పే విధానం బాగున్నా 'ఫ్రేమింగ్'లో మరింత శ్రద్ధ అవసరం.

పుస్తకం మొత్తం మీద బాగుంది. ఈ మధ్య వచ్చిన పుస్తకాలకంటే, భిన్నంగా ఉంది. లైబ్రరీలలో పెట్టుకోతగినంత విలువలు లేవుగాని, శాస్త్ర ఆసక్తి కలవారు ఒకసారి తప్పనిసరిగా చదవతగ్గది.

[రచన డా.కె.బి.గోపాలం వెల 12-00 పేజీలు-111, ప్రతులకు-విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్‌కు చెందిన అన్ని బుక్ హౌసుల్లో]

-క్రాంతికార్

# క్షేపాల గంగోత్రి

[రచన - కపిలవాయి లింగమూర్తి; వెల లేదు; ప్రతులకు - శ్రీ టి. లక్ష్మీనరసింహారెడ్డి, సాయికృపా కాంప్లెక్సు, పోస్టు: బూత్‌పూర్ (మండలం), మహబూబ్‌నగర్ జిల్లా.]

**సు**మారు వంద కుటుంబాలవారున్న క్షేపాల గోత్రికులైన రెడ్లు యీ మధ్యనే 'సంఘం'గా ఏర్పడి, దాని ప్రాచుర్యంకోసం పరిశ్రమించగల రచయితని పట్టుకొని వ్రాయించుకొన్న కుటుంబ చరిత్ర ఈ క్షేపాల గంగోత్రి.

పుస్తకంలోని 'ఇతివృత్తం' విషయం ప్రక్కనపెట్టిచూస్తే, రచనలో గ్రంథకర్త పడ్డ శ్రమ పరిశీలనాదృష్టి అభినందించదగ్గవిగానే వున్నాయి. ఇందులోని పద్నాలుగు అధ్యాయాల్లో అన్నీ కాకపోయినా రెడ్డి పదోత్పత్తి వికాసం, గోత్రసూత్రాలు, తూమువారి పరిపాలనా ప్రస్థావాలు మొదలైన కొన్ని ఆసక్తి దాయకమైన అంశాల్నే పేర్కొంటాయి. తూమువారి కథల పేరిట యిందులో పేర్కొబడ్డ కథలు కొన్ని వివిధ ప్రాంతాల్లో యితర శూద్ర (వ్యవసాయదార్ల) కుటుంబాలకి సంబంధించిన గాథలుగా చెలామణిలోనున్న విషయం రచయిత గమనించ లేదనే అనుకోవాలి. శ్రీ సత్యసాయి గురుకులాన్ని గురించి, క్షేపాలగోత్ర డెవలెప్‌మెంటు సొసైటీగురించి 'పబ్లిసిటీ' కోసం యిందులో వ్రాయించి రచయితని పాడుకోవటం చూస్తే, పుస్తకం విలువ చరిత్రస్థాయినుంచి కరపత్రం స్థాయికి దించేదిలావుంది. సమకాలీనుల జీవిత చరిత్రలు వ్రాసేటప్పుడు, అందులోనూ ఒక గోత్రికులు ప్రత్యేకం కోరి వ్రాయించుకొంటున్నప్పుడు, వారి సంతృప్తి కోసం పుస్తకం యింతకన్నా మరోలావుండే అవకాశం లేదనిపించారు రచయిత.

తెలుగునాట నృసింహోపాసన శైవంలోని వీరభద్రపూజకు బదులుగా వ్యాపించిందనేప్పుడు (పే. 1), విజయనగర సామ్రాజ్యం కాకతీయ రాజ్యమంత పెద్దదికాదు అనేటప్పుడు (పే. 5), రెడ్డిరాజుల కాలంనాటి వరకు రెడ్లకు కూడ ఉపనయనాధికారం, వైదిక కర్మాధికారం ఉన్నాయన్నప్పుడు (పే. 22), పరిమళ చోళుని కాలంలో (?!) ఆర్షేయ పౌరుషేయ పీఠాలకు వివాదాలు జరిగి బ్రాహ్మణేతరుల ఋషి గోత్రాలు లుప్తమైపోయాయనేప్పుడు (పే. 23), మహమ్మదీయుల అలజడిలో ఒక్క బ్రాహ్మణులవితప్ప తక్కినవారి గోత్రసూత్ర సంప్రదాయాలు విస్మృతిలో పడిపోయాయని చెప్పేటప్పుడు (పే. 23), యుద్ధాల్లో బ్రాహ్మణులు తప్ప ఇతర జాతులవారెందరో సైన్యంగా వెళ్ళవలసి ఉండేది అని వ్రాసేటప్పుడు (పే. 36) - రచయిత తొందరపాటు చూస్తే తప్పకుండా ఎవరైనా 'చరిత్ర వక్రీకరణ' అనుకొనే ప్రమాదం వుంది. సరైన ఆధారాలు లేని అంశాల జోలికి పోకుండావుంటే బాగుండేది.

సాధారణ పాఠకులకి పెద్ద ఆసక్తి కల్గించకపోయినా తూము వంశస్థులకి, వారి సంబంధీకులకి ఆనందం కల్గించే అంశాలిందులోవున్నాయి. సంకుచితమైన కుల దురభిమానానికి తావీయనంత వరకు యిలాంటి గ్రంథాలు రావటానికి అభ్యంతరం ఉండక్కరలేదు.

- డా. కొల్లూరు సూర్యనారాయణ

అక్షర వీథి

# సమకాలీన శాస్త్రాన్ని చెప్పే "సైన్సు సంగతులు"

**సం**ఘంలో అట్టడుగున పడియున్న బడుగుజాతి జీవితంపట్ల, వారి వేషభాషల తీరుతెన్నుల పట్ల సానుభూతిని కనబరుస్తూ గోఖలేగారు వ్రాసిన సత్యకథాస్రవంతి మా గోఖలే గారి కథా సంపుటి.

ధనికవర్గం జరుపుతున్న అక్రమాలను, అన్యాయాలను వస్తువుగ తీసుకుని ఉన్నవవారి మాలపల్లి లాగ అన్ని తరాలకు ఉపయోగపడే కథలనందించారు. దాదాపు అన్ని కథలు పత్రికలలో వచ్చినవేను. భారతి, అభ్యుదయ, ఆంధ్రజ్యోతి మొదలైన పత్రికలు మూడు దశాబ్దాల క్రితం నుండి ప్రకటించాయి. అభ్యుదయ సాహిత్యోద్యమం మూడుపూలు ఆరుకాయలుగా పరిమళించిననాడు గోఖలే గారి కథలు, చిత్రాలు ఎక్కువగా వెలువడ్డాయి. గోఖలేగారికి కష్టజీవుల రెక్కల కష్టం, భూస్వాముల బుద్ధులు బాగా తెలుసును. వాళ్ల వాళ్ల మనసుల్లో మెదిలే రకరకాల ఊహలకు గోఖలేగారు చిత్రలేఖకుడు. వారివారి మాటల్లో బొమ్మలు కట్టారు. ప్రతి కథలోనూ చిత్రం కనిపిస్తుంది.

పేదరైతు కుర్రాడు స్వగతంగా "నెర్రెయిచ్చిన భూమిలో బంగారం పండుద్ది ! ఆడ పండిన పంట కుప్పలు కోటయసాని పెరలకు మర్లే ఉంటయ్. ఆ గింజతో అయ్య యీపదేళ్ల నుండి కరుజులు సద్దుతా ఉంటాడు. ఆ గింజ రుచి తమకు తెలిసినంతగా ఊరి జనానికి తెలవదు"

ఉత్సాహంగా అనుకుంటాడు. ఊరట నందుతాడు. భూస్వామి అన్యాయం, అక్రమం తెలుసుకున్న ఆ కుర్రాడే పల్లుమండి భూస్వామి పళ్లు వాయగొడతాడు. ఎందుకు కొడతాడనేది "పంటసేలు" కథ చూస్తే తెలుస్తుంది. మార్పు "అంటే ఏముంది? అప్పగా వెల్లిన సొమ్ము రిజిస్ట్రారాఫీసులో వేలిముద్రలతో భూమి అవతారం దాల్చి తిరిగి వస్తుందన్న మాట." పొలం వ్యవహారం దాటేసి "మన ఊరు యింత మారిపోయిందేరా సుబ్బులూ?" అనడిగాడు సత్యం. " మనుషులు మార్తుంటే ఊళ్లూ మార్తాయి." అంటాడు సుబ్బులు. ఆ ఊరు మారడానికి బడుగుజాతికి జరిగిన అన్యాయం ఈ కథలో కనిపిస్తుంది. బడుగుజాతి పట్ల రచయిత సంవేదనా వ్యక్తమౌతుంది.

పుట్టుకచేత అట్టడుగు వారి విభాగానికి చెందకపోయినా, గోఖలేగారు వారి నుడికారాన్ని, దాని యింపు సొంపులను ఆకళింపు చేసుకోవడమే కాక... పాండిత్యం కూడా సంపాదించారని పిస్తుంది. వారి నుడికారంతో పాటు వారి పరిసరాలు, కష్టసుఖాలు, ఆశలు, కోరికలు, సరదాల వంటి వెన్నో మనసుకు పట్టించుకొని మంచి కథలు సృష్టించగలిగారనిపిస్తుంది.

ఎంతో పరిశీలన, పరిశ్రమ చేసిన వారి కథలలో కొన్ని ఇంతకుముందే "మూగజీవాలు"? "బల్లకట్టు పాపయ్య" సంపుటాలుగా వచ్చాయి. ఇప్పుడు వారి కథలను విభైని సంపుటిగ తీసుకువచ్చిన వారు, శ్రమనక సేకరించి ఇచ్చినవారు అభినందనీయులు.

'శివరాత్రి సంబరం' కథ చూస్తుంటే గోఖలేగారు చిత్రకారుడేకాక కవికూడా అనిపిస్తుంది. రవీంద్రులు, బాపిరాజుగారు తలపు కొస్తారు. కవిత్వం కూడా రామంటే వారి సరసన వీరి పేరు కూడా వుండేదేమోననిపిస్తుంది. నేతిలో ఎదురుకర్ర, నెత్తిన బువ్వమూట ఎట్టుకుని మైలు పైచిలుకు పయానానికి వుసారుగా పదాలాడుకుంటూ నడిచే కొండాయికి కూత్తి లెక్క కొండెక్కగానే పొరిగింటి ఆదిలచ్చి బుంగ సంకనెట్టుక, వూరెంపల బాయికాడికి నీలకొత్తా కొండయకు అగుపడ్డది. ఆ జంట మాటల్లో పాటలు దొర్లుతాయి. "నీకు నాకూ జోరు అయితే-నల్లగొండా లడ్డ పయితే-నీలి మొబ్బు నీరుగార్చెరా- ఓ ఎత్తుకొండల మందర నా సావా" అంటూ లచ్చి రాగయుక్తంగా అంటే- అదే రాగంలో "సీకటి కమ్ముకుండది. రయిదుఖున అగు దోల్తండది కిట్టకాలువ" అంటూ అరమరికలు లేని ఆ పల్లీయులు పాడుకుంటూ కష్టాన్ని మరచి గట్టెక్కినవైనం కనిపిస్తుంది ఈ కథలో. నండుగాగి వారి ఎంకిని చూడగలం.

"కిట్ట కాలవకి నీరొచ్చిందంటే గూడెంలో వుండే కూల్జనం ఆ వానన పీలుత్తా లెగిసి కూకుంటారు. ఆ వానన పీలుత్తేనే ఆల్ల మొగాలకి రంగొచ్చిద్ది. కోతల్లో రాల్చకుండా తిండిగింజలు ఎండదెబ్బలకి ముంగిళ్లే నలుసుకుపోటాన పడతిత సాగేతలికి నెర్రబగిల్ని రేగడి నేలన పీక్కుపోయిన డొక్కల్తో పొర్లాడుతుండ జీవాలు కిట్టకాలువ తడిసల్లగా తగిలేసరికి చినుకులకు కప్పలు బెకబెక మంటున్నట్టు తిండిగింజలకు నోళ్లు తెరుసుకు లెగిసి కూకుంటారు." ఈ చక్కని వర్ణన 'రత్తి కోక కట్టింది' అన్న కథలోనిది. మా గోఖలేగారు గుంటూరు జిల్లావారు కావటాన కృష్ణానదిని, కోటప్పకొండ సంబరాన్ని కొన్ని కథల్లో పొందుపరచారు. "కోటయ కొండకు" అనే కథలో మండిగానికి బొంగు బాతే ఒడ్రంగయ్యలేనా, సీలలు దిగేసే కమ్మరేనా, కొనలు దిగిచ్చే కుమ్మరోరేనా, రంగుకాగితాలంటించే ఆరిరేనా! పత్తివ్వాడి ఆసాముల పెల పెలపెల్మిద తయారైపోతుంది. అందర్నీ ఉసి గోలుపుతూ పెత్తం దారి నేసే సొదరయ్యలను ఈ కథలో చూస్తుంటే- 'కమ్మరి కొలిమి, కుమ్మరి చక్రం' అన్న శ్రీశ్రీ కవిత్వం గుర్తుకొస్తుంది. సర్దాలు దొరలవి. చాకిరీ పేదోళ్లది కనిపిస్తుంది.

'మూగ జీవాల' కథ చూస్తుంటే-ధనికుల మాయ మాటలు, పేదల లొంగుబాటుతనం వొల్లు వంచి పని చేసినా ఫలితం మళ్లని విధం కనిపిస్తుంది. వారివారి ధోరనులు అద్దం పెట్టేట్లు చూపగల్గిన నైపుణ్యం గోఖలేగారికే వుండేమోననిపిస్తుంది. కాత్తె బాగా కన్సికటి పెద్దుండది. వయసుమీదుండ యానాది ముసలాయి బామ్మర్ద నందులో రామయ్య గారి గుమ్మంముంగల నిలబడి సీతమ్మను 'ఆల్లేరా!' అని అడుగుతాడు. "పొదుంకాయుంటే పెల్లాం, ఇల్లు అక్కర్లేదు. ముష్టెత్తుకు. వచ్చి కట్టెలతో పొయ్యి మండక చస్తున్నాను. (గుంటూరు బావులు చాలా లోతు) నాలుగు కడవలు నీళ్లు తోడమంది సీతమ్మ. ముసలాయన తోడుతుంటే..రెండు తొట్లు నింపమని మాటల్లోకి దింపుతుంది. కొత్తగా పెండ్లైన ముసలాయన పెండ్లాన్ని గూర్చి సీతమ్మ అడుగుతుంటే సిగ్గూ, సంబరం ముంచుకురాగా, కబుర్లింటో, కావల సిన నీళ్లతోడి కడవక్కడ పెడుతుంటే..పాకలో పిడకలు తెమ్మని, పిల్లలకు మంచాలు వెయ్యమని పని పురమాయిస్తుంది. పని భారమై సంబరం సన్నగిల్లుతుంటే- "రామయ్యగోరూ సందేలవుపించమన్నారండీ!" అనే ముసలాయి మాట పూర్తి కాకముందే- "ఏరీ ఎక్కడ వుట్టిగట్టుకు వూరేగుతున్నారో" అని ముసలాయిని ఇక వెళ్లమన్నట్టు సీతమ్మ అంటుంది. ' ఒక పావల్లబ్బులు దయసెయ్యమంటే'- సందేళ్ల.. రమ్మన్నారంటాడు ముసలాయి. 'పొయ్యిమీద ఎసరెట్టా వెళ్లాలి. రేపొద్దున కనిపించు' అంటుంది. కాసిన్ని బియ్యంగింజంటే ఇప్పించమని నింపాదిగా అడిగే ముసలాయితో 'మడి మండితే..అన్నీ మొల్లోనే వున్నాయి. రేపెప్పుడైనా ఇటు వస్తావుగా'..అన్న సీతమ్మ చివరి పనిగా 'దర్భల వాళ్లింట్లో మా పిల్లలున్నారు. కొంచెం కేకేసి వెళ్లంటుంది. పట్టెడు బియ్యం, సావలా డబ్బులూ ఇవ్వని అమె మాట కాదనలేక ముసలాయి మూగజీవయ్యాడు. సీతమ్మ పిల్లల పిలవవెళ్లిన ముసలాయిని చూసి ఆ ఇంటాయన కాలిగిలక దగ్గర బెణికిందని, ముసలాయితో తోమించుకుంటాడు. మా గూడెంలో కూడొండుకున్నట్టుయాడా కనిపించలేదన్న ముసలాయి మాటలకు- రాక్షస సంహారం, శంకర దర్శనమంటూ మధ్య మధ్యలో తోమించుకుంటున్న ఆ దర్భలవారి ఇంటాయన అబ్బబ్బ అంటుంటాడు. పొద్దుటానుంచి కూడు తినక అల్లాడుతున్నానంటే ఇక తోమడం చాలు కాని ఆ చేత్తోనే అరికాలు రుద్ది వెళ్లమంటాడు. 'ఒక పావలా ఇప్పించండంటే ఒక రూపాయి వుంటే నేతిదొచ్చి తినుకు వచ్చిందిరా' అంటాడు. 'కూసిని బియ్యమిప్పించండి దొరా!' అంటే 'నేనేమో కుంటికోడినైతిని. పాతర తీయించాలని కబురెడితే అతిగాడు లేదురా!' అంటాడు. చిన్నముఖం చేసుకుని వీధినిబడ్డ ముసలాయిని చూసిన వెంచయ్య, 'పొద్దున కట్టెలు పగలేస్తానన్న మనిషివి పత్తాలేకుండా పోయినావేందిరా!' అంటాడు. వెంచయ్య కొట్టుకొచ్చిన పెద్దమనిషి 'ఈ యానాదాళ్లు పస్తన్నా పడుకుంటారు గాని నీకు నాకు పలుకుతారటయ్యా' అంటాడు.




గోఖలే గారి కథల్లో వాస్తవాలు, వేదనలు కనిపిస్తాయి. హేతువుకు నిలిచేవిగా వుంటాయి. అందుకనే మాధవపెద్ది గోపాలకృష్ణ గోఖలే గార్ని చదువుకుంటూ ఎవరికి వారు అరే...మా వూరి విషయం రాశాడు. అందుకే మా గోఖలే అయ్యాడా? అనే వారున్నారు. సమకాలీన సమాజానికి సవాళ్ళు విసిరి మానవత్వం నింపిన మనిషి మా గోఖలే అన్నవారున్నారు.

'గూడెంలో పోకడ'లో కూలీలు "కూలీ దొరకనన్నాలు కూడు లేక సత్తావుంటే గాడ్డెకొడుకులు పన్లేసినావరు అనంటిరి. యియ్యాల కూలిగిరాకై అడీడకు బోయి నాలుగు డబ్బులు తెంటాలు బడ్డంటే యిస్సానం లేదిళ్ళకంటిరి! ఓ రోజు పేళ్ళు పగిలెయటానికి పద్దినాల కూలీ పోమాకమంటాడు. నాయం ఉండక్కర్లా!" అని విచారిస్తారు.

'పొలం పిల్లలు' కథలో ఎర్రాయి, ఎంకటాం తలిదండ్రుల కొచ్చే తగదాను గూర్చి మాట్లాడుకోవడం ద్వారా సత్యాన్ని ముచ్చటగ వినిపించారు. ఈ కథలో ఆర్థిక బాధ, ఆసాముల ఇండ్లల్లో బాధరవరవలకు దారితీసినట్లు పిల్లల ద్వారా చెప్పించిన తీరు ఆ పిల్లలను పరిశీలన చేసిన వారికే తెలుసనిపిస్తుంది. 'దారితప్పిన ఇద్దరు మనుషులు' కథలో పల్లెనుండి పట్నాని కొచ్చి ఊసుపోని వారి, వృద్ధావ్యంలో కష్టపడే వారి వేదన కనిపిస్తుంది. హృదయ విదారకమైన వారి సంభాషణ ద్వారా కథ నడపడంలో గొప్ప పరిశీలన కనిపిస్తుంది.

మా గోఖలే గారి కథలను న్యూస్ ప్రింట్ పైన అచ్చువేసినప్పటికీ ప్రచురణకర్తలు మంచి కృషి చేసారు. అయితే ఇందులో గోఖలేగారు రాసిన అన్ని కథలూ రాలేదు. వచ్చిన విభైకథలు సంపూర్ణ సమీక్ష జరిగితే వందపేజీలు కావచ్చును.

బడుగువర్గాల పట్ల, బాధితుల పట్ల సానుభూతి లేని వారికి గోఖలేగారి కథలు, కథలందలి భాషా అంతగా నచ్చకపోవచ్చునేమో! 'కొయ్యబొమ్మలె మెచ్చు కళ్ళకు కోమలుల సౌరెక్కునా?' అని గురజాడ అప్పారావుగారు అన్నారు కదా! ఇప్పుడు మన భాషలో అన్ని ప్రాంతాల వారివీ, అంతస్తుల వారివీ, వృత్తుల వారివీ ఎన్నో పదజాలాలున్నాయి. అవన్నీ భావి సాహిత్యానికి మూలధనం కావాలి. అఖిలాంధ్ర భాషకు వాటి మేలు కలయిక ప్రాతిపదిక అవుతుందనుకునేవారు, సమసమాజ నిర్మాణం జరగాలనుకునేవారు గోఖలేగారి కథలు చదవగలరు, చదువుతారు. గతం, భవిష్యత్తులు రెండూ వర్తమానానికి రెండు కొసలు. గతంలేని వర్తమానం, వర్తమానం లేని భవిష్యత్తు వుంటుందా? అనిప్రశ్నించుకుని గతానుభవం తీసుకోవాలి.

ఇప్పుడు కథా సాహిత్యంలో కొంతమంది కలాలనుండే మంచి కథలు వస్తున్నాయనీ, క్షీణ, క్షుద్ర సాహిత్యం కుప్పతెప్పలుగా వెలువడి...పాఠకులకు, రచయితలకు నీచమైన అభిరుచులను కలిగిస్తున్నాయనీ సంస్కార ప్రియులంటున్నారు. విమర్శకులు ఇదే అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. చాలా చోట్ల విరసన ప్రదర్శనలు కూడా జరిపారు. కొన్ని పత్రికలు గోఖలేగారివి, మరికొందరు కథకులవీ మంచి కథలను ఆణిముత్యాలు, పాలవుంత, వాడని మందారాలు,.....శీర్షికన ప్రచురిస్తున్నారు. ముదావహం. ఈ సమయంలో గోఖలే గారి కథా సంపుటి రావటం అంతకన్నా సంతోషం. ఈ నాటి కథలకు నిరుత్సాహపడే పాఠకులకు, కొత్త రచయితలకు మా గోఖలే కథలు బాగా ఉపయోగపడతాయి. ఈ తరానికి అవసరమైన పాత తరం కథలు మా గోఖలేగారి కథలు.

(మాగోఖలే కథలు-మాగోఖలే; 1/4డెమ్మీ; 362 పేజీలు; వెల రూ. 25-00; ప్రతులకు: విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, 4-1-435, విజ్ఞాన భవన్, బ్యాంక్ స్ట్రీట్, హైదరాబాద్-500 001; విశాలాంధ్ర బుక్ హౌస్ అన్ని బ్రాంచీలు)

-కొండపల్లి కోటేశ్వరమ్మ

# నిర్భయత్వపు బీజాలు నాటడమే నా ఆదర్శం

కైఫీ ఆజ్మి....

కళాత్మకమైన రీతిలో విప్లవ బీజాలను వెదజల్లిన ప్రముఖ కవి. కైఫీ ఆజ్మి....

జనం బాధల్ని జనానికే తెలియజేసిన వాస్తవిక వాది.

కైఫీఆజ్మి....

ఆధునిక ఉర్దూ సాహిత్యంలో ఎన్నదగిన కవి.

## కైఫీఆజ్మితో కాస్సేపు....

ఉర్దూ కవితా ప్రియులకు కైఫీ ఆజ్మి కవిత, దొరికితే చాలు, వదలకుండా అన్నం, నీళ్లు కూడా మరిచి పోయి చదువుతారు. ఆ కైఫీఆజ్మి మన హైదరాబాద్ అల్లుడనే విషయం చాలా మందికి తెలియదేమో ! తనే పొంగిపోతూ గర్వంగా ఇలా చెప్పకుంటాడు కైఫీ-"హా భాయ్ మేరా ససురాల్ హైద్రాబాద్ హై, మైతో హయిద్రాబాద్ కా దామద్ హూ..." అని.

ఇటీవల ఏవో సొంత పనుల మీద హైదరాబాద్ కొచ్చిన కైఫీ అజ్మిని యాదృచ్ఛికంగా ఆంధ్రపత్రిక ప్రతినిధి **విద్యారణ్య కామ్లేకర్** కలుసుకున్నారు. ఈ సందర్భంగా సుమారు పది, పదిహేను నిముషాల పాటు కైఫీ భారతీయ సాహిత్యంపై, ఉర్దూ సాహిత్యంపై ఇష్టాగోష్ఠిగా ముచ్చటించారు. ఆ ఇష్టాగోష్ఠిలోని కొన్ని ముఖ్యాంశాలే ఇవి :

ప్రశ్న: రచయితకు సమాజం పట్ల బాధ్యత వుంది కదా? మరి పేరు కోసం డబ్బు కోసం ఇవాళ్టి రచయితల్లో చాలా మంది అనుసరిస్తున్న విధానాన్ని మీరెంత వరకూ సమర్థిస్తారు?

కైఫీ: ఆధునిక రచయిత తనకుతానే తెలియకుండానే భగవత్‌సాక్షాత్కారం, మోక్షం అనే వాటినుంచి మానవతా వాదం, సామాజిక దృక్పథం వైపుకు రచనలు మొగ్గు చూపుతున్నట్లు గ్రహించాడు రవీంద్రనాథ్ టాగోర్, మహాత్మాగాంధీ, మార్క్స్ లాంటి వారంతా ఆధ్యాత్మిక భావాల్ని, పరలోక చింతనల్ని భక్తులకు మతాధికారులకు, మఠాధిపతులకు వదిలివేసి మేధావుల దృష్టిని సమకాలీన మానవ సమస్యలపైకి, సమాజం వైపుకి మళ్లించే ప్రయత్నం చేశారు తోటి మానవుల కన్నీళ్లను తుడువటమే తన ధ్యేయమని గాంధీజీ చెప్పారు దురదృష్టవశాత్తు పాశ్చాత్య దేశాల్లోని వ్యాపారాత్మక సాహిత్య ధోరణి మన దేశ రచయిత దృష్టిని మళ్లించింది వాళ్ల మేధాశక్తిని కలుషితం చేసింది. కొందరు కొందరు రచయితల్ని గుడ్డిగా అనుకరిస్తున్నారు ఇలాటి రచయితలే మానవ నైతిక విలువల మీద దాడి చేస్తున్నారు ప్రచురణ కర్తలు పత్రికలు ఇలాటి వారినే ప్రోత్సహిస్తున్నారు చైతన్య వంతులైన సామాజిక అవగాహన వున్న పాఠకులే దీన్ని అరికట్టాలి ముఖ్యంగా కథా, నవలా సాహిత్యం చెడిపోయాయి మన దేశంలో

ప్రశ్న. రచయితలకు స్ఫూర్తినిచ్చే ఆదర్శమేదో వొకటుంటుంది కదా? మరి మీకు స్ఫూర్తినిస్తున్న ఆదర్శమేంటి?

కైఫీ (దీర్ఘంగా వొక శ్వాస విడిచి) ఆదర్శం... ప్రతి మనిషి ముందు ఏదో వొక ఆదర్శం తచ్చాడుతూనే వుంది అయితే వొక్కొక్కర్లో వాటి వాటి రూపురేఖలు వేర్వేరుగా వుంటాయి దీన్ని మీరు ఆలోచనాత్మక ధోరణిలోనయినా పరిశీలించండి లేదా కేవలం ఆదర్శం ఆదర్శమేనన్న ధోరణిలోనయినా పరికించండి ఏది ఎలాగున్నా ప్రపంచంలో నిజాయితీ పరిఢవిల్లాలని మనిషి ఆశిస్తాడు, ప్రపంచం అతి సుందరంగా వుండాలని భావిస్తాడు నైతిక విలువలకు విలువ పెరగాలని కోరతాడు అందరూ సమానంగా వుండాలని-అందరికీ అవసరమైనవి అందుబాటులో వుండాలని కూడా కోరతాడు మన ముందు ఎన్నో Political systems వున్నాయి, ఆలోచనా విధానాలున్నాయి. వాటిని మనం మమేకం చేసుకొని వుండాల్సింది. కాని చేసుకోలేక పోయాం ఏదైనా వొక్క ఆలోచనా విధానాన్నయినా సరిగా అనుసరించామా? కమ్యూనిజం వున్న చోట వాక్ స్వాతంత్ర్యముండదనీ, అణచివేయబడతారనీ, గొంతులు నులిమివేయబడతాయని కొందరు మనల్ని భయపెడ్తుంటారు ఇలా భయపెట్టేవారి ఆంతర్యమేమిటంటారు? అందుకే నిజం నిజాయితీగా వెరడవిల్లటం మనిషిలో నిర్భయత్వపు బీజాలు నాటడం నా ఆదర్శం. ఆ ఆదర్శమే నన్ను ముున్నుందుకు నడిపిస్తోంది.

ప్రశ్న: సాహిత్యానికి, సమాజానికీ నడుమ ఎలాటి సంబంధముండాలంటారు?

కైఫీ: నేను సమాజంలో జీవిస్తున్నా, కనుక సమాజంతో నాకు సంబంధముంది. అయినా సమాజమంటే ఏమిటని ప్రశ్నించే వారూ లేకపోలేదు. మీరు కూడా సమాజంలో బతుకుతున్నాను, నేనూ సమాజంలో బతుకుతున్నారు. మీరు సమాజాన్ని వొక కోణంలో చూస్తారు, నేను మరో కోణంలో. కానీ మనిద్దరి అభిప్రాయం వొకటే, మనం సమాజంతో మమేకమై వున్నామనేది. సాహిత్యంలో మా తొలి అవగాహన Formతోనే మొదలవుతుంది. అంటే దీని అర్థం నేను Contentని తిరస్కరిస్తున్నానని గాదు, Formను విడదీసి Contentను చూడలేము, దాన్ని సంపూర్ణంగా అవగాహన చేసుకోలేము కూడా అసలు చిక్కేమిటంటే ఒక తాత్కాలిక యదార్థాన్ని మరో పెద్ద యదార్థంతో ఎలా బేరీజు వేయగలం? మనిషి పడేబాధలవల్లే ప్రపంచంలో ఈ దుఃఖమంతానూ. కానీ రచయితల్లో ఇవాళ ఒక తప్పుడు అభిప్రాయం ఏర్పడింది, దేన్నయినా తాము సమూలంగా మార్చగలమని. అయినా సంపూర్ణంగా సాధించలేరనేది నా అభిప్రాయం. దానికి కారణమూ వుంది. చాలా మంది వ్యాపారాత్మక ధోరణిలో కొట్టుకొని పోతున్నారు. సరే, అదంతా ప్రక్కన పెడదాం. సమాజంలో వున్న చెడును చీల్చిచెండాడాల్సిన బాధ్యత రచయితలదీ, మీ జర్నలిస్టులదీనూ, ఈ విషయంలో మీరెవరూ రాజీపడకూడదు, మౌనం వహించ కూడదు.

ప్రశ్న: దేన్నయినా మార్చగలమనే తప్పుడు అభిప్రాయానికి రచయితలు లోనయ్యారని మీరన్నారు కదా, మరి గతంలో 'ఇప్టా' లోని రచయితలు సఫలీకృతులయ్యారా?

కైఫీ: చాలా వరకుసఫలీకృతులయ్యారు. వారి ఊపిరి ప్రజలే ఆనాడు. నాటికీ నేటికీ తేడా కనిపిస్తోంది కదా, ప్రజల కోసం రచన చేస్తున్న వాళ్ళ నివాళ అనుమానంగా. పిచ్చివాళ్లగా చూస్తున్నారు. అదే వ్యాపారాత్మక ధోరణిలో కొట్టుకపోతున్న వారిని పల్లకీలలో మోస్తున్నారు. మొత్తం భారతీయ సాహిత్యంలో ఇది కనపడ్తుంది.

ప్రశ్న: మనదేశంలో ఉర్దూ కవిత పోకడలెలా పోతున్నాయో చెబుతారా?

కైఫీ: మనదేశంలోని అన్యభాషల కవితాగమనం కన్నా ఉర్దూ కవితా గమనం భిన్నమయిందే. కాదు. ఇవాళ మానవ జాతి యొక్క నైతిక, మానసిక, ధార్మిక, రాజకీయ జీవితాలలో కల్లోల పరిచిన విషయాలన్నిట్నీ ఉర్దూ కవులు రాశారు. వీళ్ళలో కొందరు విప్లవభావాలు గల వారు, ఇంకొందరు నవ్యతనే అభ్యుదయ మని భావించిన వారు, కొందరు మార్క్స్ ఉపాసకులు, ఇంకొందరు ఫ్రాయిడ్ శిష్యులు, మరి కొందరు వీరి భావాలను సమన్వయపరచువారు, ఇలా వివిధ శైలులతో, వివిధ మనస్తత్వాలతో ఉర్దూ కవిత పోకడలు పోతుంది.

ప్రశ్న: యువ రచయితలకు సందేశమేమైనా ఇస్తారా?

కైఫీ: సందేశమంటూ ఏమీ ఇవ్వను. వారిని నేను కోరేదొక్కటే-ఆధునిక సమాజంలోని అన్ని రంగాల్లోని సంక్లిష్టతలను చిత్రించటానికి అన్ని ప్రక్రియల్లో నిజాయితీగా కృషి చేయమని.

## దేశదేశాల కవితా రహస్యం — రష్యన్ కవిత

### అరచేతి గీతం

నా అరచేతుల్లోంచి తీసుకో
కొంచెం తేనే, కొంచెం సూర్యధూళి
నీ గుండెలమీద రాసుకో

ఎప్పుడూ ఒడ్డుకి లాగి కట్టెయ్యని ఓడని
ఎట్లాగని విడుదల చెయ్యగలవ్?
దాని తెర పొరల్లోపల దాక్కున్న నీడల్ని
ఎట్లాగని బయటికి రాల్చగలవ్?

ఒడ్డుకెదురుగ్గా పరుచుకున్న జీవితం మీద
ఎట్లాగని భయం లేకుండా సంచరించగలవ్?

మనకింక మిగిలిందల్లా వాడిపోయిన ముద్దులే
పట్టువదిలి బయటికొచ్చి చచ్చిపోయి
అట్టకట్టిన తేనెటీగల్లా.

స్వచ్ఛమైన రాత్రి లోతుల్లోదాక్కుని
కొండమీది గాఢారణ్యం లోపల్లోపల-భూతకాలంమధ్య-
చీకటినంతా ఆవరించుకుని-బతుకు సంచరాన్ని
కొంచెం తేనే - కొంచెం నక్షత్రరశ్మితో
పలవరిస్తున్నాను.

ఒసిప్ మాండెల్‌స్టామ్

స్వేచ్ఛానుసరణ.
శ్రీనివాసప్రసాద్ ముళ్లపూడి

## కవిత్వమొక తీరని దాహం

### మౌనం మాటల కరువు కాదు

ఇవాళ రాజ్యమేలుతున్నది
మౌనమే కావచ్చు
హృదయం నిశ్శబ్ద యంత్రం
చప్పుడు చేయడం ఇంకా నేర్వలేదు నేను
నీ కళ్ళకు నేను సాయం సంధ్యనే అయినప్పుడు
నా ప్రేమ నీకర్థం కానప్పుడు
సాహసించడానికి శబ్దాలు రాక
చూస్తూ ఉండిపోయాను
నా దృశ్యానికి
నేనే ప్రేక్షకురాలినయ్యాను
నా మౌనానికి
నేనే శ్రోతనయ్యాను
అప్పుడప్పుడూ
మాటలకోసం తడబడ్డాను
ఎదురు దెబ్బలు తిన్నాను
అప్పుడెప్పుడో
కలలో నేనూ మాట్లాడిన జ్ఞాపకం
ఇప్పుడు కలల్లోనూ నీదే రాజ్యమై
నీ మాటలే నేర్పుతుంటే
చూస్తూ ఊరుకోను
నిశ్శబ్దాన్నే ఆయుధం చేస్తాను
నిశ్శబ్దం మాటల కరువు కాదు
అసంఘటిత ఒంటరితనం
ఇక సంఘటితమై
భాషను తిరగరాస్తాను
నిశ్శబ్దాన్ని చీలుస్తాను
కేకలతో ప్రపంచాన్ని కుదిపేస్తాను
మనసారా ఏడ్చి
ఊపిరి పీల్చుకుంటాను
నా విముక్తి గీతాన్ని
నేనే రాసుకుంటాను
నేనే పాడుకుంటాను
అప్పటిదాకా
మౌనం రాజ్యమేలినా సరే
నిశ్శబ్దమూ ఆయుధమే

-కె. అనూరాధ



# సాహితి

## మరొకసారి యజ్ఞం-4

(జూలై 24 'సాహితి' తరువాయి)

శ్రీరాములునాయుడు గాంధీ సిద్ధాంతాలని ఒంటపట్టించుకొని, పల్లెటూర్లకి తరలండి అనే ఆయన మాట పెట్టుకొని గ్రామ స్వరాజ్‌లను ఏర్పాటుచేయడానికి ప్రయత్నించాడు. కానీ అదెంతగా బెడిసికొట్టిందో అప్పలరావుడి మాటల్లో వ్యక్తమయింది. దాంతో గాంధీవాదం విఫలమయిందనే విషయం స్పష్టమవుతోంది. అతనికిమంచి ఉద్దేశ్యమే ఉండి ఈ ఊరు వచ్చినా, మామల అండదండలతో, ప్రభుత్వంలో పలుకుబడి సంపాదించి గ్రామానికి అన్ని సౌకర్యాలు చేసాననుకొంటాడు. కానీ ఫలితం మాత్రం ఉన్నవారు మరింత పెరగడం, చిన్న రైతుల కుటుంబాలు, కూలీల కుటుంబాలు రోజురోజుకీ దిగజారడం, శ్రీరాములునాయుడు ఉద్దేశాలు ఎటువంటివయినా అతను తలపెట్టిన యజ్ఞం సీతారావుడి కొడుకు బలితో తప్ప ముగియలేదు. మధ్యలో ఆ యజ్ఞానికి అప్పల్రావుడి లాంటి పేదల నెత్తురూ, చెమటా కావలసి వచ్చింది. యజ్ఞఫలం మాత్రం దక్కింది. గోపన్నలకు, సూర్యంబాబులకు, లక్ష్మం నాయుడులకు!

ఇంతవరకు అప్పలరావుడు గ్రహించాడు. కానీ తరువాతేమిటో, ఇదిలా ఎందుకవుతుందో అతనికి అర్థం కాదు. జరిగిన విషయం అంతా నేడు కాకపోతే రేపయినా జరగవలసిందే. కాదూ పూర్వపు గ్రామాలు కావాలంటే రావు. పెట్టుబడిదారీ సమాజం ...

## మంచి కథగా మారిన సామాజిక చరిత్ర శకలం

వైపు మారుతున్న ఈ క్రమంలో కుటుంబ వ్యవస్థ విచ్ఛిన్నం అవడం గమనిస్తాం. మనిషికి మనిషికి మధ్య ఉన్న బంధాలు, ప్రేమలు, ఆప్యాయతలు, యిగిరిపోయి వాటన్నింటి స్థానాన్ని డబ్బు ఆక్రమిస్తుంది. డబ్బున్నవాడు మరింత సంపాదిస్తాడు. చిన్న రైతులు, చిన్న వ్యాపారులు చితికి రైతుకూలీలుగానో, ఫ్యాక్టరీ కూలీలుగానో మారతారు. మనుషుల్లో డబ్బును బట్టి రెండు వర్గాలు స్పష్టంగా తయారవుతాయి. ఏదో ఒకనాడుశ్రామికులు కూలీలందరూ కలిసి ఈ పరిస్థితిని నిలదీసి భూమిని, పరిశ్రమలను స్వంతం చేసుకొంటారు. అప్పుడుగానీ మనిషికి ప్రశాంతత చిక్కదు. ఇదంతా అప్పల్రావుడికి అర్థం కాదు. దీనికిముందు జరిగే కార్యక్రమమే తమకు జరిగే అన్యాయాలను ఎదురించడం. ఇక్కడ ఎదిరించడం జరగలేదుకానీ, పూర్వంనుండి వస్తున్న కొన్ని విలువలను అంటే నాయకత్వం పట్ల విలువ తీసివెయ్యలేక, కొత్తగా తెలుసుకొన్న తమ పరిస్థితి పట్ల మౌనం వహించలేక సభలో చెప్పకున్న ఆవేదనే ఒక మలుపు. దీనినే ఈ కథ ముఖ్యంగా చెప్పదల్చుకొంది.

ఇదంతా అయినాక శ్రీరాములునాయుడు, కనీసం తల ఎత్తి అప్పల్రాముడి ముఖంలోకి కూడా చూడడు. తరువాత సభలో సీతారాముడు లేచి పరుగుపెట్టడం దాంతో, నాయుళ్లు కర్రలు తేవడం చూచి "ఏ వేళ చూసినా చెరగని చిరునవ్వులు వెల్లివిరిసే శ్రీరాములు నాయుడి నవ్వు మొహంలో చీకట్లు చిక్కనై, గుడ్డి కళ్లక్కూడా తెలిసిపోయేయి."

తరువాత వణకడం మొదలుపెట్టాడు. "ఆయన ఆపాదమస్తకం వణికిపోవడం జనంలో భయం కలిగించింది." తాను చెప్పిన తీర్పు న్యాయమని నమ్మినప్పుడు ఇంతగా వణికి, భయపడనవసరం లేదు. తన తీర్పు అన్యాయమని, దాన్ని అప్పల్రావుడు ప్రశ్నించినప్పుడు తెలుసుకొన్నాడు. అప్పటిమండి దాన్ని సమర్థించుకోటానికి ప్రయత్నించాడు. ఇదిగాక అప్పల్రాముడు

అప్పు చరిత్రను అందరి ముందు పెట్టినప్పడయినా దాని గురించి ఆలోచించకుండా తల వంచుకే కూచుంటాడు. అప్పలరావుడు అమాయకుడు, అలా చెప్పకొంటే మాత్రం ఏమవుతుందిలే అనుకొంటాడు కానీ సీతారాముడు నిశానే వెయ్యకుండా పరుగెత్తేటప్పటికి శ్రీరాములునాయుడి కళ్లకు చీకట్లు కమ్మాయి.

శ్రీరాములునాయుడు మొదటినుండీ ఏదో విధంగా పేదవాళ్లకి సహాయం చేద్దామని ప్రయత్నించినా, కొంతకాలం కూలి యిప్పించగలిగాడు గానీ అంతకుమించి ఏమీ చేయలేక పోయాడు. అప్పల్రావుడి తీర్పు విషయంలో మాత్రం అతనిలో ఉండే వర్గ స్వభావం కుడిఎడమల ఉన్న సూర్యంగారు, లక్ష్మంనాయుడుల బోధనలవల్లగానీ, మరెందువల్లనైనా బయటపడింది. అది తానుగా చెప్పటానికి వెనుకాడి పట్నం వెళ్లి, తప్పనిసరిగా వచ్చి, కళ్లెర్రబడకుండా జాగ్రత్త పడి, చివరికి ఆవేశపడిపోయి చేసినపనిని సమర్థించుకోవడంలో మునిగిపోయాడు.

రామారావుగారు యజ్ఞం కథలో గుణాత్మకమైన మార్పుకి ముందు గ్రామాల్లో పరిస్థితి ఎలా ఉంటుందో వర్ణించారు. కులంవల్ల, ధనంవల్ల పెద్దలయినవాళ్లు ఎలా పేదవాళ్లను అణచాలనుకొంటారో, నమ్మిన భూమిని వదులుకోవలసివచ్చినప్పుడు అప్పల్రాముడు వంటివాళ్లు కూడా ఎలా ప్రశ్నించగలుగుతారో యిందులో ఉంది. మార్పు జరగడం కోసం జనం అందరూ యింకా చైతన్యవంతులు కాని సమయంలో, జరుగుతోంది అన్యాయమని తెలిసిన ప్రజలు ఎలా ఎదురు తిరుగుతారో యిందులో చూపించారు. అంతేకాదు యిందులోనికి సీతారాముని పాత్ర విప్లవకారుని పాత్రకాదు. విప్లవావగాహన అంటే కొడుకునే చంపేవాడుకాదు. కొంతకాలం పట్నంవెళ్లి రావడంవల్ల అప్పల్రాముడి మిగిలిన కొడుకుల కన్నా అతని ధోరణి వేరుగా ఉంది. చిన్నప్పటినుండి కూలీల బతుకులు, కంబారోళ్ల జీవితం అతనికి తెలుసు. పట్నంవెళ్లి అక్కడి బతుకులూ ఎండమావులేనని తేల్చుకున్నాడు. ఈ స్థితిలో జీవితాధారమయిన మడిచెక్కను వదులుకోవడం, అందులోనూ అన్యాయమైన అప్పకోసం వదిలెయ్యడం అసలు యిష్టం ఉండదు. అందుకే తండ్రిని ముందే హెచ్చరించాడు. తన మాట వినకపోతే చంపుతాననీ బెదిరించాడు. అంతగా గొడవ చేసినా వినకుండా అందరిముందు అప్పను అంగీకరించి భూమిని వదులుకోవడానికి తన తండ్రి సిద్ధపడడం సీతారావుడికి నచ్చదు. అందుకే వేలుముద్ర వేసే వంతు తన దగ్గరకు వచ్చినప్పుడు ప్రయత్నించినా తనలో ఆవేశం ఆపుకోలేకపోయాడు. ఆ కోపానికి మూలకారణం తండ్రేనని తెలిసినా అతనిని ఏమీ చేయలేక, ఎంతగానో ప్రియమయిన తల్లిలేని పిల్లవాడిని చంపాడు. అయినా అతని కసి తీరదు. తండ్రితో నీ కొడుకులు నీ మాట తప్పనట్టే నాకొడుకూ నా మాట తప్పలేదు చూడమన్నాడు. ఇంకా "నీకు జనం మెప్పకావాల అప్పల్రావుడు శానా మంచోడు. ఆడితప్పనోడన్న మాట కావాల. అమాయకుడన్న పేరుకావాల. నీబిడ్డపాపలెలాగటుపోనీ. నీకున్న డంబం అంతపటుటు? దరమం తప్పదు, కర్మి ఎవదు సెప్పిన దరమం? ఏటా దరమం?

"ఓరయ్యా నువు నీబిడ్డలకేం సేస్తన్నవో, నీ కుటుంబానికేటవుతుందో, నేనెంత సెప్పినా నీకంటిగ్గాని జనంకంటిగ్గాని కావడ్డం నేదు. పరికంటిక్కనపడకుండా నువ్వేం ,సేస్తన్నావో అదే పని అందరికంటికీ కనపడేటట్లు నానా సేసేను-నూనుకో-అన్నాడు.

అప్పగాని అప్పకింద ఉన్న కాస్తా భూమి చెల్లిపోతే, నాలుగు కుటుంబాలు కలిసిన ఆ పెద్ద కుటుంబం తప్పనిసరిగా కంబార్లుగానే ఉండవలసి వస్తుందని, ఆ కంబారితనం చావుకంటే చాలా భయానకమయినదని - అది కంటికీనిపించకుండా మనుషుల జీవితాలను మృత్యువుపైపే నడిపిస్తుందని ఓ రకంగా మృత్యువు కన్న కంబారితనం ఎక్కువయినదని, అలాంటి జీవితం తన కొడుకు అనుభవించడం యిష్టంలేక-అంతకుమించి తనేం చేయలేక అలాచేశాడు. పిల్లలకంటే మనుమల మీద ప్రేమ ఎక్కువుంటుంది కాబట్టి. తన కొడుకును చంపి తండ్రి మీద కసితీర్చుకొన్నాననుకొన్నాడు. అయినా అతని కోపం చల్లారలేదు. శ్రీరాములునాయుడుని వెతికి పట్టుకున్నాడు.

బాబు, శ్రీరావులుబాబు నువ్వంటే నాకు మాపెద్ద కసి. ఎప్పడు? ఇంతకు పూరవం. ఇప్పడు - నేదు. ఎందుసేతో తెలుసునా?...ఈ రాజ్జాన్ని, నిన్నూ ఏలే దొరలెవరో యెరుగుదువా- అదిగో ఆ బాబులిద్దరూ. అదిగో ఆ కరణమయ్య, అదిగో ఆ మునసబయ్య. ఆళ్లకి ఆళ్లు సేసుకోలేని మంచిని నువ్వు సేసినంత కాలవేనీరాజ్జెం. ఆ తరువాత-ఆ తెవరో, నువ్వెవరో ఆ సంగతి నీకిప్పుడు తెలీదు." అంటూ అటు తండ్రి గొప్పకోసం పోయి ఎంత అన్యాయం చేశాడో చూపించి, ఇటు శ్రీరాములునాయుడు నాయకుడుగా ఎంతకాలం జీవించగలడో, నిజమైన జోస్యం చెప్పేశాడు.

రామారావుగారు విరసంలోకి వచ్చాక సాహిత్య ఎకాడెమీ బహుమతి "యజ్ఞం ఇతర కథలు"లకి రావటం, దానిని ఆయన సకారణంగా తిరస్కరించటం జరిగాయి. దానివల్ల ఈ కథ చాలా ప్రచారాన్ని పొందింది. విమర్శకులందరూ అప్పటి రామారావుగారు విప్లవ రచయితల సంఘ సభ్యులు కాబట్టి ఆ దృష్టితో ఆ కథను విమర్శించడానికి పూనుకొన్నారు. "పరిష్కారాలన్నీ తెలిసీ, ఆయన స్పష్టంగా, వాక్యంగా దేన్నీ చూపరని నా ఉద్దేశ్యం" అన్నారు కె. వి. ఆర్. గారు కథ యజ్ఞంలో.

యజ్ఞం కథ రాసే నాటికి రామారావు గారికి శ్రీకాకుళ పోరాటంతో పరిచయం వుంటే ముగింపు వేరే రకంగా వుండేదేమో అసలు రామారావుగారు చూపదలచింది సమస్యకి ముగింపు కాదు. ఒక క్రమంలో జరిగే మార్పును మాత్రమే. అలాటి కథను 1970 తర్వాత రామారావుగారి దృష్టితో ఊహించి విమర్శించటం సరైన పద్ధతి కాదు. 1970 మాత్రం ఆయన 'కుట్ర' రాశారు. అప్పటికి ఆయన ఇంకా ఎక్కువ ఆలోచించి ఏది కుట్రో, ఏది కుట్ర కాదో విడమరిచి, ధైర్యంగా విపులీకరించారు.

బంజరు భూమి విషయంలో ఎంతో అప్రమత్తంగా వున్న సీతారావుడు ఈ విషయంలో ఇంత చేతగాని తనంతోనో, తండ్రిమీద కసితోనో, శ్రీరామునాయుడి తీర్పు పట్ల అసంతృప్తితోనో లేదా అన్నీ కలిసో కన్నకొడుకును చంపుకొన్నాడు ఇది బీభత్సంతో కూడిన ముగింపే. అయితే దీనివల్ల కథకి ఒక ప్రయోజనం నెరవేరింది. పాఠకుడికి ఈ ముగింపు షాక్ చేస్తుంది. స్తబ్దత కాలంగా వుండిన కాలంలో యజ్ఞం ముగింపు అలా షాక్ చెయ్యడం చారిత్రక అనివార్యత కావచ్చు. ఆ అర్థంలో సీతారావుడ్ని దిగంబర కవుల ఫోర్ రన్నర్‌గా చెప్పవచ్చేమో. ఈ షాక్ వల్ల పాఠకుడు కుదుపు గురయి జరిగిన దాని గురించి ఆలోచిస్తూ, కథని మరోసారి చదవటానికి ప్రయత్నం చేస్తాడు ఒక కథ పాఠకులను ఆలోచింపజేసి, మరోసారి చదివిస్తే దాని ప్రయోజనం నెరవేరినట్లే కథ ప్రయోజనానికి, ముగింపుకీ సంబంధం వున్నా, ముగింపు వల్ల దాని ఉద్దేశం ఏమయినా కథా ప్రయోజనం నెరవేరినట్లుగానే భావించవచ్చు

యజ్ఞంలో పాత్రలు పొందిన చైతన్యానికి, పాత్రల అభివృద్ధికి అంతర్గత కారణాలతోపాటు బాహ్య కారణాలు కూడా ఉన్నాయి. అప్పల్రావుడి మాటల్లో, ఎర్రయ్య చుట్టం వచ్చి ఉన్నాడని ఆయన అసలు మాయను విప్పిచెప్పాడని తెలుస్తుంది. "పండిన పంటంతా కావందుల గోదాలకెళ్లాల. ఎల్లకుండా కూలోడు అడ్డు తగుల్తున్నాడు. ఎనకట్రోజుల్లో అయితే తన్ని సేయించుకునేవోరు ఇప్పటి రోజుల్లో ఆ పప్పులుడకవు. కూలోడి అడ్డు వదిలించుకోవాలంటే మెసీన్లు కావాలి. మెసీన్లు తేవాలంటే యెలట్రిసిటీ, రోడ్లూ కావాలి. అంతేకాదు. సదువుకున్న కూలోళ్లు కావాలి. అందుకనే యీ యిస్కూళ్లు, అందుకనే యీ రోడ్లు, యీ యలట్రిసిటీ. ఇయన్నీ మనకోసమేననుకోవడం మన బుద్ధితక్కువ. నీల్లు తోడ్డానికి మిసీన్లొచ్చినాయినే గుంజుకుపోతున్నారు. రేపొద్దున్న దున్నడానికి, ఊడుపులకి, గొప్పలకు, కోతలకు గూడా మిసీన్లు రాబోతున్నాయి. అప్పుడు చూసు కోండి తడాఖా" అని ఆ చుట్టం వివరించాడు. ఈ వివరణ కూడా రహస్యంగా వ్యక్తిగతంగా జరిగినట్టు లేదు "రాత్రి మా ఇంటికాడ సిన్న తగూవయ్యింది" అంటూ మొదలెట్టి చివరికి "ఇది యిలాగ బోదపరిస్తే మాలోడిగాడితో కలుపుకొని అందురూరుకొన్నారు" అన్నాడు అప్పల్రావుడు ఈ మధ్యలో చుట్టం మాటా, బారిక ఎర్రయ్య మాటా "నోళ్లు పారేసుకొన్న" వాళ్ల మాటా "ఓ గుంట పాపడి" మాట కలిసి "పెద్ద వోదన (వాదన) అయింది" అన్నాడు అప్పల్రావుడు. అంటే అది కనీసం మాలపల్లి అంతా కూర్చుని సమావేశం అయి వుండాలి. ఈ సంఘటిత చర్చే వాళ్ల చైతన్యంలో అభివృద్ధికి కారణం అనుకోవచ్చు

ఒక గ్రామంలోని అంతర్గత వైరుధ్యాలనన్నింటినీ దృశ్యరూపమంత వివరంగా చిత్రించి ఆ వైరుధ్యాలు ఏ పరిణామాలకి దారి తీశాయో ఈ యజ్ఞం చూపిస్తుంది. తెలుగు సమాజంలోని ఒక గ్రామపు చలన సూత్రాలను గ్రహించడానికి తగిన అవగాహనను యజ్ఞం కలిగిస్తుంది. ఒక సామాజిక ఆర్థిక, విశ్లేషణా వ్యాసంలో మానవ స్వభావం లోని సంక్లిష్టత లోపించవచ్చు. ఒక మామూలు కథలో సామాజిక నేపథ్యం , సమాజ చలన సూత్రాల అవగాహన లోపించవచ్చు. యజ్ఞం ఈ రెండు లోపాలనూ అధిగమించింది. అందువల్లనే 'యజ్ఞం' ఒకే సమయంలో మంచి కథగానూ, మంచి సామాజిక చరిత్ర శకలంగానూ నిలిచిపోయింది.

యజ్ఞంలో అంతర్గత వైరుధ్యాలు పరిష్కారానికి సిద్ధమవుతున్న సమయానికే బాహ్య కారణాలూ తోడయ్యాయి. ఒక పరిష్కారం జరిగింది. జరగవలసిన పరిష్కారం అదేనా అంతకంటే సవ్యమయిన పరిష్కారం లేదా అనే ప్రశ్నలు రావచ్చు. కానీ 1964 సుందర పాలెంకు తెలిసినవన్నీ అపసవ్యపు పరిష్కారాలే. అటువంటి సామాజిక స్థితికి రచయితను తప్పపట్టి ప్రయోజనం లేదు. కొద్దికాలంలోనే సామాజిక స్థితి, ముఖ్యంగా శ్రీకాకుళం జిల్లాలోనే సరయిన పరిష్కారాలు అన్వేషించింది. ఆ అర్థంలో 'కుట్ర' యజ్ఞానికి కొనసాగింపే.

(అయిపోయింది)

-డి. రజనీకుమారి

# విశ్వోదయ అధ్యాపకుల నిరసన

వెంకటగిరి, జూలై 30 : (నవవార్త) స్థానిక ఎడ్యుకేషనల్ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో 1968 లో విశ్వోదయ కళాశాల స్థాపించడం జరిగింది. కానీ కళాశాల యాజమాన్యంలో స్పర్థలు ఏర్పడినందున యాజమాన్యం కళాశాలను 1977లో ప్రభుత్వానికి అప్పగించింది. కానీ అధ్యాపకుల సర్వీసులు క్రమబద్ధం చేయలేదు. అధ్యాపకేతర సిబ్బంది సర్వీసులు కూడా ప్రభుత్వపరం కాలేదు.

గోగడ కొంతమంది అధ్యాపకులను బదిలీచేస్తూ విద్యాశాఖవారు ఉత్తర్వులు ఇచ్చారు. ఆ బదిలీలు అమలు చేయకుండా అధ్యాపకులు కోర్టు ఆశ్రయం పొందారు.

ఇటీవల వాకాడులో విద్యవైజ్ఞానిక మహాసభకు వచ్చిన విద్యాశాఖా మంత్రిణి శ్రీమతి వై. సీతాదేవిని అధ్యాపకుల సమస్యలు- తమ సమస్యలపై విన్నవించుకున్నారు. కానీ ఏ చర్య తీసుకోలేదు.

జులై 19న కళాశాల అధ్యాపకులు శ్రీయుతులు ప్రభాకర్, రాజేశ్వరరావు, విశ్వనాథం, కోదండరామయ్య. షేక్ గౌస్, గ్రంథాలయాధికారి శ్రీ గోపాలకృష్ణ, పి. ఇ. టి. శ్రీ పెంచలయ్యలను బదిలీ చేస్తూ ఉత్తర్వులు వచ్చాయి. అధ్యాపకుల బదిలీ విషయం ప్రహసనంగా మారి విశ్వోదయా కళాశాలలో కలవరం బయలుదేరింది.

### మరల బదిలీలు

జూలై 24న మరో ముగ్గురు అధ్యాపకులు శ్రీ కె. సూర్యానారాయణ, శ్రీ ఎ. ఎస్. కృష్ణరావు, శ్రీ సూర్యనారాయణరెడ్డిలను విద్యాశాఖ డైరక్టరు బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీచేశారు.

కోర్టు ఉత్తర్వులను ఖాతరుచేయకుండా కళాశాల అధినేత వ్యవహరించిన తీరుపై అధ్యాపకులు నిరసన వ్యక్తంచేస్తూ మరల ధర్మాసనాన్ని ఆశ్రయించాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది.

# హామీలు అమలు కావాలి

వెంకటగిరి, జూలై 30 (నవవార్త) : రాష్ట్రంలో మరో వెయ్యి ఆరోగ్యకేంద్రాలను ప్రారంభించబోతున్నట్లు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి డా. సుబ్బయ్య ప్రకటించారు.

రాష్ట్రంలో చాలా చోట్ల తగినంతగా వైద్య సిబ్బంది లేరు. రాష్ట్రంలో గత 5 సంవత్సరాలుగా 400 వైద్యుల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. వాటిని త్వరలో భర్తీ చేస్తామని వైద్యశాఖా మాజీ మంత్రులు శ్రీ ఎం.ఎస్.ఎస్. కోటేశ్వరరావు, శ్రీ దగ్గుబాటి వెంకటేశ్వరరావులు ప్రకటించారు. ఇప్పుడు శ్రీ సుబ్బయ్య కూడా ప్రకటించారు. ప్రకటనల వరకే పరిమితం కాకుండా హామీలు అమలు చేయడానికి ప్రయత్నించాలి.

### సీట్ల సంఖ్య పెంపు

గూడూరు ఎస్.కె.ఆర్. ప్రభుత్వ కళాశాలలో డిగ్రీకోర్సులలో సీట్ల సంఖ్య పెంచారు. బి.ఎలో 20, బి.కాంలో 15 సీట్లు, బి.ఎస్.సి.లో 5 సీట్లు పెంచారు. ఇదే విధంగా వెంకటగిరి ప్రభుత్వ కళాశాలలో సీట్ల సంఖ్యను పెంచారు.

# కాంగ్రెస్‌కు పల్లెల్లో పట్టు పెంచాలి

పర్చూరు, జులై 30 (నవవార్త): గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ మరింతగా బలపడటం కోసం కార్యకర్తలు కృషిచేయాలని మాజీ శాసనసభ్యుడు శ్రీ మద్దుకూరి నారాయణరావు కోరారు. పర్చూరులో జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంకు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ ఇరిగినేని తిరుపతినాయుడు అధ్యక్షత వహించారు.

వ్యక్తుల కన్నా పార్టీ ముఖ్యమని శాసనమండలి మాజీ సభ్యుడు శ్రీ ఎస్.ఎం.గౌస్ అన్నారు. తెలుగుదేశం ఎత్తులకు పై ఎత్తులు వేసేందుకు కార్యకర్తలు సహకారం అదించాలని కోరారు. మండల కమిటీలలో మైనారిటీలకు, షెడ్యూలు కులాలవారికి ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు శ్రీ వి. మాలకొండయ్య కోరారు. సంక్షేమ పథకాలలో లబ్ధిదారులుగా తెలుగుదేశం వారినే రాష్ట్ర ప్రభుత్వం ఎంపిక చేస్తోందని జిల్లా కార్యదర్శి శ్రీ రావూరి సత్యనారాయణ ఆరోపించారు.

ప్రభుత్వ కార్యాలయాలలో హరిజనులపట్ల చిన్న చూపు చూస్తున్నారని మైనారిటీ సెల్ కన్వీనర్ శ్రీ జోసఫ్ అన్నారు. ప్రకాశం జిల్లాలో 3 లక్షల మందిని కాంగ్రెస్ పార్టీలో చేర్పించేందుకు కృషి చేస్తున్నట్లు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ తిరుపతినాయుడు చెప్పారు.

పర్చూరు మండల కాంగ్రెస్ అధ్యక్షుడిగా శ్రీ కొల్లా సీతారామాంజనేయులు ఏకగ్రీవంగా ఎన్నికైనారు.

### వసతి గృహ సలహా సంఘ సమావేశం

పర్చూరు మండల ప్రభుత్వ వసతి గృహముల సలహాసంఘ సమావేశం మండలాధ్యక్షుడు శ్రీ జి. వీరయ్యచౌదరి అధ్యక్షతన జరిగింది. పలువురు అధికారులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

### లక్ష్యాన్ని అధికమించిన భారతీయస్టేట్ బ్యాంకు

పర్చూరు భారతీయ స్టేట్ బ్యాంకు శాఖ రుణాల పంపిణీలోను, డిపాజిట్ల సేకరణలోను లక్ష్యాన్ని అధికమించినట్లు బ్యాంకు మేనేజర్ శ్రీ యస్. నరశింహారావు తెలిపారు.

బ్యాంకు తనిఖీ నిమిత్తం ఇక్కడకు వచ్చిన ఉన్నతాధికారి శ్రీ వి.కె. పరాషార్ సమగ్ర గ్రామీణాభివృద్ధి పథకం క్రింద లబ్ధిదారులకు యూనిట్లను అందజేశారు.

### త్వరలో గృహపథకం

భారత రిజర్వు బ్యాంకు ఆదేశాల మేరకు స్టేట్‌బ్యాంకు పర్చూరు శాఖలో ప్రజలను ప్రోత్సహించే గృహనిర్మాణముకు హౌసింగ్ పథకమును త్వరలో ప్రారంభించమున్నట్లు బ్రాంచి మేనేజర్ శ్రీ యల్. నరసింహారావు తెలిపారు.

### పర్చూరు అభివృద్ధి

తాను సర్పంచ్‌గా ఎన్నికైన 16 నెలల కాలంలో మండలం కేంద్రమై అనేక దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించినట్లు పర్చూరు గ్రామ సర్పంచ్ డాక్టర్ శ్రీ యన్. బైరాగి నాయుడు తెలిపారు. శాసనసభ్యుడు శ్రీ దగ్గుబాటి వెంకటేశ్వరరావు సహాయ సహకారాలతో ఈ కార్యక్రమాలు చేపట్టినట్లు ఆయన అన్నారు.

### మండలాధ్యక్షుడిపై ఆరోపణలకు ఖండన

అద్దంకి, జులై 30 (నవవార్త): కాలువకు అద్దంకి మండల ప్రజాపరిషత్ అధ్యక్షుడు గండ్లు కొట్టి అక్రమంగా చేపల చెర్వుకు నీళ్లును మళ్లించారని కల్వకోరు గ్రామస్తులు చేసిన ఆరోపణ నిరాధారమైనదని అద్దంకి మండల తెలుగుదేశం అధ్యక్షుడు శ్రీ ఈదా అంజిరెడ్డి, కార్యదర్శి శ్రీ మాదిరాజు హనుమంతరావు, దేశం నాయకులు శ్రీ పోడపాటి మోహనరావు, శింగరకొండ దేవస్థానం ట్రస్ట్ బోర్డు చైర్మన్ శ్రీ మాదిరాజు వెంకటసుబ్బారావు సంయుక్తంగా ఖండించారు.

అద్దంకి మండలాధ్యక్షుడు శ్రీ యర్రాకుల యానాదిని అప్రతిష్టపాలు చేయాలని కొంతమంది ప్రత్యర్థులు చేస్తున్న ఆరోపణ సరైనది కాదని అన్నారు.

# కళాశాలలో అవకతవకలు!

కొత్తగూడెం, జులై 30 (నవవార్త): రాష్ట్ర ప్రభుత్వ పరంగా గుర్తింపు పొంది ప్రభుత్వాల నుండి నిధులు పొందుతున్న సింగరేణి కాలరీస్ వారి సింగరేణి మహిళా కళాశాల అడ్మిషన్లలో అవకతవకలకు పాల్పడుతోందని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం జిల్లా కార్యవర్గ సభ్యుడు శ్రీ పి.హెచ్. రవీంద్ర ఆరోపించారు. కళాశాల నిర్వాహకులు సింగరేణి సిబ్బందేతర వారికి సీట్లు యివ్వటంలేదని ఆయన ఆరోపించారు.

ప్రభుత్వ సాయం పొందుతున్న కళాశాలలు అందరికి సీట్లు యివ్వాల్సి ఉండగా, అందుకు భిన్నంగా పనిచేస్తున్న మహిళా కళాశాల నిర్వహణ తీరు, అవకతవకలు, అడ్మిషన్ల పర్వం పట్ల వెంటనే దర్యాప్తు జరపాలని, పి.డి.యస్.యు. డిమాండ్ చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

### నాలుగు సమస్యలపై ఒప్పందం

సింగరేణి యాజమాన్యంతో హైద్రాబాద్‌లోని అసిస్టెంట్ లేబర్ కమీషనర్ కార్యాలయంలో జరిగిన తుది చర్చల్లో తమ ప్రధాన సమస్యలు నాలిగింటిపై ఒప్పందం కుదిరిందని, సింగరేణి ఎంప్లాయిస్ స్టీవర్స్ అసోషియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ బి. అప్పారావు తెలిపారు.

### రోజ్‌గార్ నిధులపై వాచ్‌డాగ్స్

పంచాయితీలవారిగా జవహర్ రోజ్‌గార్ యోజన ప్రచార విభాగం తరపున వాచ్‌డాగ్స్ ను నియమిచటానికి నిర్ణయం తీసుకున్నామని, ఆసక్తి కలిగిన యువకులు దరఖాస్తులు చేసుకోవచ్చునని, జవహర్ రోజ్‌గార్ యోజన జిల్లా కన్వీనర్ శ్రీ కావ్వల రఘునాధ్ తెలిపారు. దరఖాస్తు చేసుకునే-అభ్యర్థులు తప్పనిసరిగా కాంగ్రెస్ లేదా దీని అనుబంధ సంస్థలకు చెందినవారు కాని లేదా సానుభూతిపరులై ఉండాలని అన్నారు.

### అక్రమవ్యాపారికి జైలు

కొత్తగూడెం, జులై 30 (నవవార్త): చౌక డిపోల ద్వారా ప్రజలకు అందాల్సిన పంచదారను అక్రమంగా బయటి ప్రాంతాలకు తరలించ ప్రయత్నించిన ఒక వ్యాపారస్థునికి మూడు నెలలు కఠిన కారాగార శిక్ష, వంద రూపాయల జరిమాన విధించారు. 1980 అక్టోబర్ 23న ఓ.ఆర్.జి. 2448 నంబరు గల లారీపై కొత్తగూడెం డీలర్ల వద్ద పంచదార కొనుగోలు చేసిన మద్దుల కాశీవిశ్వనాధరావు అనే వ్యాపారస్తుడు పశ్చిమగోదావరి జిల్లా గుండుగొలను గ్రామానికి తరలించుచుండగా చంద్రుగొండలో అక్కడి యస్.ఐ. శ్రీ మాధవచారి (ప్రస్తుతం మణుగూరు సి.ఐ.) తన సిబ్బందితో అటకాయించి నిలుపుచేశారు. కేసులో డ్రైవరుకు శిక్షపడి, శిక్షా కాలం పూర్తయింది. అయితే వ్యాపారస్థుడు పరారీలో ఉండి కొన్ని రోజుల తరువాత దొరకటం వల్ల కేసు విచారణలో ఆలస్యం అయింది. కేసు విచారణానంతరం వ్యాపారస్తుడైన యం. కాశీవిశ్వనాథ్‌రావు నేరం చేశాడని భావించి స్థానిక ప్రిన్సిపల్ మున్సిఫ్ మేజిస్ట్రేట్ శ్రీ వి. గణపతి మూడు నెలలు కఠిన కారాగార శిక్ష, వందరూపాయలు జరిమాన, వందరూపాయలు చెల్లించని పక్షంలో మరో నెల రోజులు కఠినకారాగార శిక్ష విధిస్తూ ఆయన తీర్పు చెప్పారు. పి.పి.ఓ. శ్రీ రామచంద్రం ప్రాసిక్యూషన్ తరపున వాదించారు.

### నాయీబ్రాహ్మణ మహాసభ

వెంకటగిరి, జూలై 30 (నవవార్త) : నెల్లూరు జిల్లా నాయీబ్రాహ్మణ సేవా సంఘం ప్రథమ వార్షిక సమావేశం నెల్లూరులో జరిగింది. మహాసభను నెల్లూరు మున్సిపల్ చైర్మన్ శ్రీ రమేష్‌రెడ్డి ప్రారంభించారు. సభకు శ్రీ పి. సి. రెడ్డి అధ్యక్షత వహించారు.

ఈ కార్యక్రమాలను, సంఘ అధ్యక్షుడు కిన్నెర మాలకొండయ్య కార్యదర్శి శ్రీ కనియం శ్రీనివాసరావు ప్రదర్శనలకు దర్శకత్వం వహించారు. సుప్రసిద్ధ స్వరవాయిద్య పండితులైన పి. ఎం. రాజగోపాల్, కొత్తకోట మునిరత్నం, టి. ఎల్లప్ప, జరుగుమిల్లి వెంకయ్య, మోమిడి రామయ్యలను కళోద్ధారక జె. కె. రెడ్డి సత్కరించారు. సభలో సాహిత్యరత్న సి. సి. సుబ్బరాయులు పాల్గొన్నారు.

సౌత్ సెంట్రల్ జోన్ కల్చరల్ సెంటర్ నాగపూర్ మరియు సమాచారశాఖ వారిచే తిరుపతి బాలాజీ భవన్‌లో చిత్రలేఖనం పోటీలు ప్రారంభిస్తున్న వైద్య ఆరోగ్యశాఖమంత్రి డా. సుబ్బయ్య. ప్రథమబహుమతిపొందిన నందితమోనికకు బహుమతిఅందజేస్తున్న మహిళావిశ్వవిద్యాలయం ఉపాధ్యక్షురాలు డా. కోలా రాజ్యలక్ష్మి.

# 'దేశం' విమర్శలకు ఖండన

వెంకటగిరి, జులై 30 (నవవార్త): రాష్ట్రంలో కరువు సహాయక నిధులు అందచేయు విషయంలో కేంద్రంపై తెలుగుదేశం నాయకులు చేస్తున్న విమర్శలను పి.సి.సి. మాజీ అధ్యక్షుడు శ్రీ నేదురుమిల్లి జనార్ధనరెడ్డి ఖండించారు.

గతంలో వెంటవెంటనే సహాయం అందజేసిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. గతంలో కేంద్రం ఇచ్చిన నిధులు ఖర్చు చేయక దుర్వినియోగం చేసినట్లు ఆరోపించారు.

కాలపరిమితి ముగుస్తున్నందువల్లే ప్రతిపక్షపార్టీల ఎం.పి.లు రాజీనామా చేశారని అన్నారు. రాజ్యసభ సభ్యత్వాలకు ఎందుకు రాజీనామా చేయలేదని ప్రశ్నించారు. బోఫోర్సు పై చర్చకు రాని ప్రతిపక్షాలు రాజీనామా చేసి ప్రచారం పొందాలని ఎన్నికల ఎత్తుగడవేశాయని శ్రీ రెడ్డి విమర్శించారు. చర్చకు వస్తే వి.పి. సింగ్ పాత్ర వెలుగులోకి వస్తుందని ఆయన అన్నారు. కోర్టు తప్పుపట్టినా రాజీనామా చేయని ఎన్.టి.ఆర్. రాజీవ్‌గాంధీని రాజీనామా చేయాలని కోరడం చిత్రంగా ఉందని అన్నారు.

### రాజీవ్ రాజీనామాచేయాలా?

గ్రామస్థాయి సమస్యలను కూడా పరిష్కరించలేని తెలుగుదేశంకు చెందిన పాలకులు ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీ రాజీనామా చేయాలని డిమాండ్ చేయడం సరైనదికాదని వెంకటగిరి విభాగం కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షుడు శ్రీ రాంతిరుపాలు అన్నారు.

### పదితలల నాగదేవతా విగ్రహం చౌర్యం

రావూరు మండలం జోరేపల్లి గ్రామంలోని చోరమ్మ దేవాలయంలోని పదితలల నాగదేవతా విగ్రహాన్ని ఎవరో దొంగతనం చేశారు. దాని విలువ రు. 40 వేలు. దర్యాప్తు జరుగుతోంది.

### ఈ ఏడాది అంతంలోగా రైతులకు పాస్‌పుస్తకాలు

ఈ ఏడాది డిశంబరు 31లోగా పట్టాదారులందరికీ పాస్‌పుస్తకాలు అందజేయడం జరుగుతుందని నెల్లూరు జిల్లా కలెక్టరు శ్రీ కె. రాజ అన్నారు.

గూడూరు మండల కార్యాలయంలో జరిగిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. అగస్టు 15 నాటికి 246 గ్రామాలకు సంబంధించిన రైతులకు పాస్ పుస్తకాలు అందజేస్తారు.

జాయింట్ కలెక్టరు శ్రీమతి ప్రీతిసుడాన్, గూడూరు ఎం.ఎల్.ఎ. శ్రీ దురా ప్రసాదరావు, సబ్ కలెక్టరు శ్రీ సతీష్‌చంద్ర, పలువురు మండలాధ్యక్షులు మాట్లాడారు.

# పొగాకు రైతుల పాట్లు

పర్చూరు, జులై 30 (నవవార్త): ప్రత్తి పంట పండించి దెబ్బతిన్న ఈ ప్రాంత రైతాంగం ఈ ఏడాది వైట్‌బర్లీ పొగాకును మంగళసూత్రాలను సైతం తాకట్టుపెట్టి పండించింది. ఈ పొగాకు కొనుగోలు చేయవలసిన ఐ.ఎల్.టి.డి. కంపెనీ అనేక ఇబ్బందులకు గురిచేస్తోందని రైతులు ఆరోపిస్తున్నారు.

గత ఏడాది పంటకాలంలో కొందరు రైతులకు బాండ్లు ఇచ్చి మరి కొందరికి ఇవ్వకపోవడంతో పంటసాగు పెరిగినందున పొగాకు కొనుగోలు చేసే నాధుడులేడని వీర్నపాలెం మాజీ సర్పంచ్ శ్రీ రావూరి సత్యనారాయణ అన్నారు. ఇచ్చిన బాండ్లను కూడా తిరస్కరిస్తున్నారని ఆరోపించారు. బాండ్లు సాయంత్ర సమయంలో ఇస్తున్నందున దూరప్రాంత రైతాంగం ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొనవలసివస్తోంది. కొనుగోలు కేంద్రంను దూరప్రాంతమైన కంతేరులో ఏర్పరిచారు. ఇబ్బందులకు గురికావలసి వస్తోంది. ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

-00-

# ధర్మల్ కేంద్రంలో నీరు

పాల్వంచ, జులై 30 (నవవార్త): భారీ వర్షాల కారణంగా పాల్వంచ ధర్మల్ కేంద్రంలోకి నీరు విపరీతంగా రావడంతో ప్లాంటులోని ఎనిమిది యూనిట్లు పూర్తిగా పనిచెయ్యక పోవటంతో విద్యుత్ ఉత్పత్తి పూర్తిగా స్థంభించి పోయింది.

ధర్మల్ కేంద్రానికి బొగ్గును తీసుకొని వెళ్ళె కన్వేయరు బెల్టులు పూర్తిగా నీట మునగటంతో విద్యుత్ కేంద్రానికి నిరంతరం కావలసిన బొగ్గు సరఫరా నిలిచిపోయింది. కర్మాగారానికి చెందిన ఇంజనీర్లు, కార్మికులు, మోటార్ల సహాయంతో నీరు తోడటానికి ప్రయత్నాలు చేస్తున్నారు. ఏ స్టేషన్‌లోని రెండు యూనిట్లకు బొగ్గు సరఫరా నిలిచిపోవటంతో ఆయిల్‌తో నడిపించారు.

### ప్రతిపక్షాలఅవకాశవాదం

సి.ఎ.జి. తన నివేదికలో కేంద్ర ప్రభుత్వం పై చేసిన కొన్ని వ్యాఖ్యలు దృష్ట్యా ప్రధాని శ్రీ రాజీవ్ రాజీనామా చేయాలంటూ భారత్ బంద్‌కు యిచ్చిన పిలుపు ప్రతిపక్షాల స్వార్థ పూరిత, అవకాశవాద రాజకీయాలకు నిదర్శనమని ఖమ్మం జిల్లా ఐ.యన్.టి.యు.సి. కౌన్సిల్ ఆర్గనైజింగ్ కార్యదర్శి శ్రీ యస్.ఎ. జలీల్ అన్నారు. కులతత్వ, మతతత్వ, ప్రాంతీయ, విచ్ఛిన్నకర శక్తులకు, అవినీతి, స్వార్థ రాజకీయాలకు ప్రతిరూపమైన నేషనల్ ఫ్రంట్ నాయకులకు రాజీవ్‌ను రాజీనామా చేయమనే హక్కు లేదని అన్నారు.

### సారా పట్టివేత

తిరుమల, జులై 30 (నవవార్త) : నెల్లూరుజిల్లా కొత్తగూడెం గ్రామనికి చెందిన టి. శ్రీనివాసులు (32) ప్రభుత్వ ముద్రలున్న 35 సారాప్యాకెట్లను, తిరుమలకు చెందిన ఎం చంద్రశేఖరనాయుడు సారాప్యాకెట్లు తీసుకొని స్థానిక బాలాజీనగర్ వైపు వెడుతుండగా ఎక్సైజ్‌పోలీసులు పట్టుకున్నారు ఎక్సైజ్ ఎస్ ఐ శ్రీ లక్ష్మీనారాయణ వారిని అరెస్టు చేసి కోర్టుకు హాజరు పరిచారు

### సుబ్బరామిరెడ్డి సేవాసమితి

శ్రీ సుబ్బరామిరెడ్డి సేవాసమితి పాల్వంచ శాఖను ప్రారంభించారు. రాష్ట్ర శాఖ నుండి ఉత్తర్వుల ద్వారా పట్టణ శాఖకు శ్రీ గుంటూరు వెంకటేశ్వరరావు అధ్యక్షులుగా నియమితులయ్యారు.

### తిరుమల కాటేజిలో యువకుని ఆత్మహత్య

తిరుమల, జులై 30 (నవవార్త): ప్రకాశం జిల్లా మిర్యాలపాలెంకు చెందిన కె. శ్రీనివాసులు తిరుమల శేషాద్రినగర్‌లో 3420 నెంబరు కాటేజి తీసుకుని విషం తాగి చనిపోయి ఉండగా అటెండరు కనుగొన్నారు. అధికారులు ఫిర్యాదు చేసిన తర్వాత టుటౌన్ పోలీసులు తలుపులు పగులకొట్టారు. శవం భరించరాని దుర్వాసన వస్తోంది. అతని వయసు 16 సంవత్సారాలు ఉండవచ్చు. కాటేజి తీసుకునేటప్పుడు అతనితో మరొకరు కూడా వచ్చారు. దర్యాప్తు చేస్తున్నారు.

### ఆంధ్రాబ్యాంకుబ్రాంచి ప్రారంభోత్సవం

షాపింగ్ కాంప్లెక్స్ భవనంలో ఆంధ్రాబ్యాంకు బ్రాంచిని తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ శ్రీ దేవినేని సీతారామయ్య ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రాబ్యాంకు చైర్మన్ శ్రీ కె.ఆర్. నైర్, దేవస్థానం ఇ.ఓ. శ్రీ వెంకటపతిరాజు, జె.ఇ.ఓ. శ్రీ రమేష్‌కుమార్ పాల్గొన్నారు.

# మురికికూపమైన చెరువు

పర్చూరు, జులై 30 (నవవార్త) : మండల కేంద్రమైన పర్చూరులోని పల్లెచెర్వులో క్రిమికీటకాలుకు నిలయమై దుర్గంధ పూరితంగా ఉంది. ఆ చెర్వుపై ఆధారపడిన 5 వేల జనాభాకుపైగా ప్రజలు అంటురోగాలు, అనారోగ్యాలతో బాధపడుతున్నారని పట్టణ కాంగ్రెస్ నాయకుడు శ్రీ కోలా సుబ్బరామయ్య తెలిపారు. ఈ విషయమై సంబంధిత అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదులుచేసినా జిల్లా అధికారుల వరకు ఎవరూ పట్టించుకునే నాధుడేలేడని విమర్శించారు.

కాగా చెరువు కట్టపైనున్న ఆక్రమణ తొలగించి చెరువును శుభ్రపర్చవలసిందిగా కలెక్టరుకు ప్రజల తరపున విజ్ఞాపన సమర్పించినట్లు ఆయన తెలిపారు.

### వెంకటాద్రి నియామకం

పర్చూరు మున్సిఫ్ మెజిస్ట్రేట్ కోర్టులో ప్రభుత్వ కేసులు వాదించేందుకు (ఎ.జి.పి.) సహాయ ప్రభుత్వ న్యాయవాదిగా శ్రీ పోతిని వెంకటాద్రి నియమితులైనారు. ఆయన ఈ పదవిలో మూడేళ్లు కొనసాగుతారు.

### భారీవర్షాలకు జలమయం

గత మూడురోజులుగా మండలంలో కురుస్తున్న బారీ వర్షాలకు పర్చూరు ప్రాంతం జలమయమైనది. పర్చూరు వాగు పొంగినందువలన రాకపోకలు స్తంభించి ప్రయాణీకులకు అసౌకర్యం ఏర్పడింది. బస్సుల రాకపోకలు స్తంభించినాయి.

పర్చూరు మండల ప్రాంతంలో ఇప్పటివరకు జూలై మాసంకు సంబంధించి 220.6 మి. మీ. వర్షం కురిసినట్లు రికార్డులందు నమోదుయినట్లు ఎం.ఆర్.ఓ. శ్రీ లక్ష్మయ్య తెలిపారు.

### కల్తీ విత్తనాల నివారణకు చర్యలు

రైతాంగ శ్రేయస్సు దృష్ట్యా కల్తీ విత్తనాలు నిరోధించే కార్యక్రమంలో భాగంగా పర్చూరులో వివిధ రకములైన విత్తనములు (64) శాంపిల్సను తీసినట్లు ఒంగోలు అగ్రికల్చరల్ డిప్యూటీ డైరెక్టర్ శ్రీ బి. జి. కృష్ణుడు తెలిపారు.

కల్తీ విత్తనములు అమ్ముచున్నట్లు తెలిసిన వెంటనే తమ శాఖకు ఫిర్యాదు చేసి తమకు సహాయపడాలని రైతులను కోరారు.

### 213 యూనిట్లు కేటాయింపు

1989-90 సంవత్సరానికిగాను సమగ్ర గ్రామీణాభివృద్ధి పథకం క్రింద పర్చూరు మండలానికి 213 యూనిటలు కేటాయించినట్లు మండలాభివృద్ధి అధికారి శ్రీ కె. రామారావు తెలిపారు.

కాగా లబ్ధిదారులను ఎంపికచేసేందుకు ఆయా గ్రామాలలో గ్రామసభలు ఏర్పాటుచేస్తున్నట్లు ఆయన తెలిపారు.

# నిత్యావసరవస్తువుల కోసం ప్రజలుఇబ్బంది

అద్దంకి, జులై 30 (నవవార్త): అద్దంకి మండల ప్రజలు నిత్యావసర వస్తువులు, కిలో రు. 2ల బియ్యం, పంచదార సరిగ్గా అందక తీవ్ర ఇబ్బందులకి గురౌతున్నారు. కోటికలపూడి గ్రామంనకు శివారు మూడు గ్రామాలకు ఉన్న చౌకడిపోలడీలర్ల తొలగించి కుంకుపాడు డీలరుకు ఇవ్వడం వలన మైళ్ళ కొంది దూరం వెళ్ళి పంచదార, బియ్యం ఎంతో వ్యయ ప్రయాసలకు గురై తీసుకొనవల్సివస్తోంది. అద్దంకికి అతి సమీపంలో యున్న చక్రాయపాలెం, గోపాలపురం గ్రామాలలో చౌకడిపోడీలర్లులేనందున ఈ రెండు గ్రామాలకు 8 మైళ్ళ దూరములో ఉన్న వెంపరాల గ్రామము వెళ్ళి సరుకులు తెచ్చుకొనవల్సి వస్తోంది. మండలంలోని గోవాడ, వేలమూరిపాడు, చక్రాయపాలెం, కల్వకూరు, అద్దంకి పట్టణంలోని రెండు చౌకదుకాణాలలో, ఖాళీలేర్పడ్డాయి. ఈ స్థానాల్లో క్రొత్తగా చౌకడిపో డీలర్లని నియమించాలి. మండలంలోని పలు గ్రామాల ప్రజలకు నిత్యావసరవస్తువుల కొరతను తీర్చవల్సినదిగా జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు శ్రీ జాగర్లమూడి హనుమయ్య కోరారు.

# బాధితుల 'సర్వే' ప్రారంభం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విజయవాడ జులై 30 : వరదల వలన నగరంలో నష్ట పడిన ఇండ్ల పరిశీలన శనివారం ప్రారంభమైంది.

గుర్తింపు కార్డులతో ప్రత్యేక బృందాలను ఇందుకోసం నియమించినట్లు సబ్ కలెక్టరు శ్రీ ఎస్. వెంకట్రావు తెలియజేసారు.

పాయకాపురం, ప్రకాశ్ నగర్, ఫైర్ స్టేషన్ వీధి, బర్మా కాలనీ, రాధా నగర్, ప్రజాశక్తి నగర్, సుందరయ్యనగర్, శాంతినగర్, సింగ్ నగర్, నందమూరినగర్, విద్యాధరపురం, ఊర్మిళా సుబ్బారావునగర్, జోజినగర్, అయోధ్యనగర్, న్యూజోజినగర్, కంసాలిపేట, రాజరాజేశ్వరిపేట ప్రాంతాల్లో ఈ సర్వే జరగాల్సి వుంది.

## కేథలిక్ మిషన్ సహాయం

కృష్ణాజిల్లా వరద బాధితుల కోసం 600 బస్తాల గోధుమ, 70 క్వింటాళ్ల బియ్యం, 7 వేల కిలోల వంటనూనె, 5 వేల కిలోల పాలపొడిలను బిషప్ జోసఫ్ తుమ్మ కేటాయించారు. సోషల్ సర్వీసు సెంటర్ లో జరిగిన సమీక్షా సమావేశానికి ఆయన అధ్యక్షత వహించారు.

వరద ప్రాంతాల్లో కేథలిక్ మిషన్ కార్యకర్తలు చేస్తున్న సహాయాల పట్ల ఆయన సంతృప్తి వ్యక్తం చేసారు. డైరెక్టర్ ఫాదర్ జోజి వరద ప్రాంతాల నష్టాల తీరుతెన్నులను సమావేశం దృష్టికి తెచ్చారు.

కార్మికనగర్ లోని పోస్టల్లు, ఇతర సంస్థల కమ్యూనికేషన్ సౌకర్యాలను వరదకు తెగించి, వెళ్ళి పునరుద్ధరించిన లైన్ మెన్ అల్ఫాన్సను సమావేశం అభినందించింది.

## నిడదవోలు నుంచి బస్సు సర్వీసులు

నిడదవోలు నుంచి కాకినాడ, రాజమండ్రి, జంగారెడ్డిగూడెం, తాడేపల్లిగూడెం, యెర్నగూడెం, కామారులకు బస్సులు నడుపబడుతున్నట్లు ఆర్.టి.సి. రీజనల్ మేనేజరు శ్రీ అయ్యన్న తెలియజేసారు.

ఏలూరుకు విజయవాడనుంచి మినహా ఇతర ప్రాంతాల నుంచి బస్సులు లేవు.

తాడేపల్లిగూడెం, నిడదవోలుల నుంచి ఏలూరు వైపు దెందులూరు వరకు మాత్రం బస్సులు వస్తున్నాయి.

నిడదవోలు నుంచి పోలవరం మార్గంలో తాళ్లపూడి వరకు వెడుతున్నాయి.

నర్సాపురం, భీమవరం, కొవ్వూరు, జంగారెడ్డిగూడెం డిపోల నుంచి ఏలూరుకు మినహా తక్కిన ప్రాంతాలకు బస్సులు నడుస్తున్నాయి. అలాగే నూజివీడు నుంచి బస్సులు నున్న వరకు మాత్రమే వస్తున్నాయి.

సెంట్రల్ లియో క్లబ్ విజయవాడ గట్టువెనుక ప్రాంతంలో సహాయ శిబిరాన్ని నిర్వహించారు. కార్పొరేటరు శ్రీమతి దోగిపర్తి ఝాన్సీలక్ష్మీబాయ్ బాధితులకు సహాయపడ్డారు.

శ్రీ సంభవనాథ జైన శ్వేతంబర ట్రస్ట్ సహకారంతో సి.పి.ఐ. కార్యకర్తలు పాయికాపురం సెంటర్ లో వరద బాధితుల శిబిరాన్ని నిర్వహించారు.

భవానీపురం, కొత్త అజిత్ సింగ్ నగర్, కృష్ణలంక పోలీసు స్టేషన్ రోడ్డు ప్రాంతాల్లో మానవధర్మ శిక్షణ సంస్థ హోమియో వైద్య శిబిరాలను నిర్వహిస్తోంది.

## పాస్ పుస్తకాలగడువు పొడిగించాలి

జగ్గయ్యపేట, జులై 30 :(నవ వార్త): గత వారంరోజులుగా కురుస్తున్న భారీవర్షాల వల్ల రైతన్నలు పిల్లా జల్లలతో బతికి బయటపడ్డ ఈ సమయంలో ప్రభుత్వంవారు నిర్ణయించిన పాస్ పుస్తకాల గడువు జులై 31వ తారీఖుతో ముగుస్తున్నదని తెలిసి ఏమిచేయాలో దిక్కుతోచని పరిస్థితులలో పెనుగంచిప్రోలు మండల రైతులు వున్నారని జగ్గయ్యపేట డివిజన్ భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య అధ్యక్షుడు శ్రీ వేల్పుల రవి తెలిపారు.

అయితే గడువుకుముందే పాస్ పుస్తకాల కొరకు ఆర్జీ దరఖాస్తు ఫారములు స్థానిక మండల కార్యాలయంలో అయిపోయినందున రైతులు బయట కొనుక్కోవలసి వస్తుందని గత కొద్ది రోజులుగా కురుస్తున్న వర్షాల వల్ల బస్సు సౌకర్యం సరిగ్గా లేకపోవుట వలన అనేక ఇబ్బందులకు గురి అవుతున్నారని, మరియు పట్టా దస్తావేజులు బ్యాంకులలో ఉన్నందున అవి తెచ్చుకొనుటకు కూడా రైతులు ఇబ్బంది పడవలసి వస్తుందని, ఇప్పుడున్న పరిస్థితులలో రైతులు అనేక విధాలుగా నష్టపోయినందున రైతుల బాధలను గమనించి మరో నెలరోజులు గడువు పెంచి ఉచితంగా దరఖాస్తు ఫారములు అందించి రైతులను ఆదుకోవాలని శ్రీ రవి కోరారు.

# ఫలితాన్నిస్తున్న శిక్షణ

న్యూఢిల్లీ, జులై 30 : భారత్ కు చెందిన బహదూర్ సింగ్ ఇంగ్లండ్ లోని ఏలింగ్ ఓపెన్ మీట్ లో 3 వేల మీటర్ల పందెంలో జాతీయ రికార్డును అధిగమించి రెండవస్థానాన్ని పొందాడు. సింగ్ 8.03.4 నిమిషాల్లో సాధించాడు. భారత్ కే చెందిన దినారామ్ 8:10.9 నిమిషాల్లో మూడవ స్థానాన్ని పొందాడు.

షైనీ అబ్రహాం 400 మీటర్ల పందెంలో 55.3 సెకండ్లలో టైటిల్ సాధించింది.

అదేవిధంగా రోసాకుట్టీ 1500 మీటర్లను 4ని.32.7 సెకండ్లలో కమలేష్ 300 మీటర్లను 10 నిమిషాల 6 సెకండ్లకు పూర్తి చేసి గెలిచారు.

400 మీటర్ల పురుషుల విభాగంలో అవతార్ సింగ్ 49 సెకండ్లలో, పూర్తి చేసి గెలుపొందాడు. ఎస్.పి. మొహంతా 49.2 సెకండ్లలో మొదటిస్థానాన్ని రెండవ స్థానాన్ని దక్కించుకొన్నాడు. 1500 మీటర్ల విభాగంలో సుఖవంత్ సింగ్ 3ని.49.4 సెకండ్లలో మొదటి స్థానాన్ని పొందాడు.

దీనితో మొత్తం 5 టైటిల్స్‌ను గెలుపొందారు భారత అథ్లెట్లు. ప్రస్తుతం మనదేశానికి చెందిన 10 మంది ఇంగ్లండ్ లో శిక్షణ పొందుతూ, అక్కడ జరిగే టోర్నమెంటులో పాల్గొంటున్నారు.

(260 పరుగులకే ఇంగ్లండ్ ఆలౌట్)

## పోలీసు కాల్పుల్లో 6గురు బోడోలుమృతి

గౌహతి, జులై 30 : అస్సాం బంద్ 5వ రోజున పోలీసులు జరిపిన కాల్పులలో అఖిల బోడో విద్యార్థుల సంఘానికి చెందిన నలుగురు కార్యకర్తలతో సహా 6గురు మృతి చెందగా అనేక మంది గాయపడ్డారు.

బార్పేట జిల్లాలో ని అధాకిక్ కనకడిసా గ్రామంలో పోలీసు కాల్పులలో అస్సాం గిరిజన మండలి మద్దతుదారులు ఇద్దరు మృతి చెందగా, కొక్రాజార్ జిల్లాలోని బార్‌పారా గ్రామంలో నలుగురు 'అబ్సు' కార్యకర్తలు మరణించారు.

## చైనా సైనికాధికారికి ద.కొరియా ఆశ్రయం

సియోల్, జులై 30 : చైనా సైనిక అధికారి మేజర్ జియోగ్జి యూకై, ఆయన సతీమణి శనివారం దక్షిణ కొరియా తరలివెళ్ళారు. వారికి దక్షిణ కొరియా ప్రభుత్వం రాజకీయ ఆశ్రయం కల్పిస్తుంది.



# దేవీ సమాలోచనలు

చండీఘర్, జులై 30 : 6గురు మంత్రుల రాజీనామా వ్యవహారంపై హర్యానా ముఖ్యమంత్రి శ్రీ దేవీలాల్ శనివారం పార్టీ నాయకులతో చర్చలు జరిపారు. రాష్ట్ర జనతాదళ్ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి పెద్ద కుమారుడు శ్రీ ఓంప్రకాశ్ చౌటాలా, హోంశాఖా మంత్రి శ్రీ సంపత్ సింగ్, ఇతరులతో శ్రీ దేవీలాల్ చర్చలు జరిపారు.

మంత్రుల రాజీనామాలపై వ్యాఖ్యానించేందుకు భారతీయ జనతాపార్టీ నాయకుడు, ఉప ముఖ్యమంత్రి శ్రీ మంగళ్ సేన్ నిరాకరించారు. ఇది జనతాదళ్ పార్టీ అంతరంగిక వ్యవహారమని ఆయన పేర్కొన్నారు.

ఇది ఇలా ఉండగా రాజీనామా చేసిన 6గురు మంత్రులు శ్రీ రంజిత్ సింగ్ గృహంలో శనివారం సమావేశమయ్యారు. శ్రీ రంజిత్ సింగ్ ఆ తర్వాత యు.ఎన్.ఐ.తో మాట్లాడుతూ శ్రీ దేవీలాల్ నాయకత్వం పట్ల విశ్వాసం వ్యక్తం చేసారు. ముఖ్యమంత్రికోరితే తాము శాసనసభా సభ్యత్వాలకు కూడా రాజీనామా చేసేందుకు సిద్ధమేనని ఆయన స్పష్టం చేసారు. దినపత్రికలలో పేర్కొన్నట్లుగా జనతాదళ్ పార్టీలో ఎటువంటి సంక్షోభం లేదని ఆయన పేర్కొన్నారు.

రవాణామంత్రిగా ఎంపికయిన శ్రీ ధర్మవీర్ ప్రమాణ స్వీకారోత్సవానికి శుక్రవారం ఉద్దేశ్యపూర్వకంగా 6గురు మంత్రులు గైర్హాజరయినారా లేదా అనే విషయాన్ని విచారించిన తరువాత వారి రాజీనామాల విషయమై ఒక నిర్ణయం తీసుకుంటానని హర్యానా ముఖ్యమంత్రి శ్రీ దేవీలాల్ శనివారం ఇక్కడ పత్రికల వారికి తెలియజేసారు.

## దెబ్బతిన్న గృహాలకు బ్యాంకు రుణాలు

ఏలూరు, జులై 30 : పశ్చిమగోదావరి జిల్లాలో ఏడాదికి ఆరువేలకు పైగా ఆదాయం లభించే ఇళ్ళు దెబ్బతిన్న యజమానులు మరమ్మత్తులు చేయించే నిమిత్తం ఐదువేల రూపాయల చొప్పున ఋణాలు ఇవ్వడానికి అన్ని బ్యాంక్ లువారు అంగీకరించారు.

జిల్లా కలెక్టరు అధ్యక్షతన జరిగిన బ్యాంకర్ల సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. రైతులు తీసుకున్న కాలపరిమితి ఋణాలు పొడిగించి, ఒక్కొక్కరికి 500 రూపాయలు మించకుండా వినియోగపు ఋణాలు మంజూరు చేయడం, స్వల్ప వడ్డీపై ఋణాలు, వరద దెబ్బతిన్న పైర్లు తిప్పుకునేందుకు ఆర్థిక సహాయం చేయడం, పొలాలు మేటలు వేసిన ఇసుకను తొలగించడానికి ఆర్థిక సహాయం చేయడం, చెడిపోయిన ఎలక్ట్రిక్, ఆయిల్ ఇంజన్లు రిపేర్లకు 500 రూపాయలు మించకుండా ఋణాలు ఇస్తారు. జిల్లా అభివృద్ధిసంస్థ లబ్ధిదారులకు తిరిగి ఋణాలు ఇస్తారు. చిన్న పరిశ్రమలవారికి తిరిగి ఋణాలు ఇస్తారు.(ఐ)

# పట్టణబిల్లుకు కేంద్ర మంత్రిమండలి ఓ. కే.

న్యూఢిల్లీ, జులై 30 : పురపాలక సంఘాలు, స్థానిక సంస్థలను పటిష్టం చేసేందుకుగాను రాజ్యాంగాన్ని సవరించాలనే ప్రతిపాదనను కేంద్రమంత్రి మండలి శనివారం ఆమోదించింది.

ప్రధాని శ్రీ రాజీవ్ గాంధీ అధ్యక్షతన జరిగిన మంత్రి మండలి సమావేశం రాజ్యాంగ సవరణ అంశం గురించి సుమారు నాలుగు గంటలపాటు చర్చించింది. ఈ సవరణ బిల్లును పార్లమెంటు ప్రస్తుత సమావేశంలో ప్రవేశపెట్టే అవకాశం ఉంది.

ప్రజలకు అధికారాలు ఇవ్వడానికి సంబంధించి కేంద్ర ప్రభుత్వం ఇటీవల తీసుకున్న రెండు ప్రధాన నిర్ణయాలలో ఇది ఒకటి కాగలదు.

కౌన్సిలర్లు, కార్పొరేటర్లు, ఇతర ప్రజాప్రతినిధులు, పురపాలక సంఘాల అధికారులతో సమగ్రంగా ఈ బిల్లు గురించి చర్చించడం జరిగిందని, బిల్లును ప్రభుత్వం ఖరారు చేస్తోందని శుక్రవారం జరిగన కాంగ్రెస్ (ఐ) పార్లమెంటరీ పార్టీ సమావేశంలో ప్రధాని శ్రీ రాజీవ్ గాంధీ పేర్కొన్నారు.

62వ రాజ్యాంగ సవరణ బిల్లులో వలే ప్రజలకు మరిన్ని ఎక్కువ అధికారాలు కల్పించడం, ప్రజాస్వామ్యాన్ని పటిష్టం చేయడం ఈ బిల్లులో ప్రధాన అంశం కాగలదు. ప్రణాళిక అభివృద్ధి రంగాలలో జరిపేందుకుగాను గ్రామీణ, పట్టణ ప్రాంతాలను సమీకృతం చేయడం ఈ బిల్లు ప్రధాన అంశం. గ్రామీణ, పట్టణ అభివృద్ధికి జిల్లా స్థాయిలో సమీకృత కృషి జరిపేందుకు జిల్లా స్థాయిలో ప్రణాళికా సమన్వయ మండలి ఏర్పాటు చేయడం ఈ బిల్లు లక్ష్యం.

## విజయలక్ష్మీపండిట్ కు ప్రధాని పరామర్శ

లక్నో, జులై 30 : ప్రధాని శ్రీ రాజీవ్ గాంధీ శనివారం డెహ్రాడూన్ లోని సైనిక ఆసుపత్రికి వెళ్లి అక్కడ చికిత్స పొందుతున్న శ్రీమతి విజయలక్ష్మీపండిట్ ను పరామర్శించారు. శ్రీ గాంధి వెంట ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ ఎన్.డి.తివారీ కూడా ఉన్నారు.

కోమాలో ఉన్న శ్రీమతి పండిట్ (89)ను ఈ నెల 26న ఆసుపత్రిలో చేర్పారు. ఆమె కోలుకొంటున్నారు.

## దళ్ కు సక్లేచా గుడ్ బై

భోపాల్, జులై 30 : మధ్యప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి శ్రీ వీరేంద్రకుమార్ సక్లేచా జనతా దళ్ ప్రాథమిక సభ్యత్వానికి శనివారం రాజీనామా సమర్పించారు.

## మొలలోతు నీటిలో ఏలూరు మండలం

ఏలూరు, జులై 30 : భారీ వర్షాలు, వరదలవల్ల ఏలూరు మండలంలోని కొమరోలు, పంచాయితీకి చెందిన వివినగర్, చాటపర్రులోని ఉప్పరపేట, శనివారపుపేటలోని గవరవరం, మాదిగపేటలలోని పూరిళ్లు అన్ని నేలమట్టమైనవి.

చాటపర్రు, కాట్లంపూడి, పోణంగి, మల్క్యాపురం, శ్రీపర్రు, మానూరు, కలకుర్రు, హరిపురం, అనంతవరం, కోటేశ్వరదుర్గాపురంలోని వడ్డిపేట, మొండికోడు, తంగెళ్ళపూడి, సత్రంపాడు, వెంకటాపురం, హనుమాన్ జంక్షన్, ఎల్.టి.నగర్, కొల్లేటి లంక గ్రామాలలో పలు ప్రాంతాలు నడుం లోతు నీటిలో గతవారం రోజులుగా వున్నవి. ఫలితంగా రెండు వేల కుటుంబాలు నిర్వాసితులైనారు.

## పోలెండ్ కమ్యూనిస్ట్ నేత రాజీనామా

వార్సా, జులై 30 : పోలెండ్ కమ్యూనిస్ట్ పార్టీ అధ్యక్షుడు శ్రీ వొజిక్ జరుజెల్ స్కీ తన పదవికి రాజీనామా చేసినట్లు అధికార 'పాప్' వార్తా సంస్థ తెలియజేసింది. శ్రీ జెరుజెల్ స్కీ ఈ పదవిలో 1981 నుండి ఉంటున్నారు.

ఆయన రాజీనామాను పార్టీ కేంద్ర కమిటీ ఆమోదించింది. శ్రీ జరుజెల్ స్కీ వారసునిగా ప్రధాని మిజీస్లా రాకోస్కీ ఎన్నికైనట్లు డి.పి.ఎ. తెలియజేసింది.

# రాజ్యాంగ సంక్షోభంలేదు

న్యూఢిల్లీ, జులై 30 : లోక్ సభ నుండి ప్రతిపక్షాలు మూకుమ్మడిగా రాజీనామా చేయడంతో పార్లమెంటుపై నమ్మకం దెబ్బతింటుందని భారత మాజీ సొలిసిటర్ జనరల్ శ్రీ సోలీసొరాబ్జీ వ్యాఖ్యానించారు. అయితే కోరం ఉన్నంతవరకూ పార్లమెంటు విధి నిర్వహణపై ప్రతిపక్షాల రాజీనామా ప్రభావాన్ని ప్రసరింప చేయజాలదని ఆయన అన్నారు.

దీనిని రాజ్యాంగ సంక్షోభంగా భావించలేమని, అయితే ప్రభుత్వంపై ప్రజల విశ్వానికి దెబ్బగా పేర్కొనవచ్చని, ప్రజాస్వామ్య వ్యవస్థే సంక్షోభంలో పడిందని ఆయన వ్యాఖ్యానించారు.

ప్రతిపక్ష సభ్యుల రాజీనామాలు రానున్న ఎన్నికలు దృష్టిలో పెట్టుకొని చేసినప్పటికీ ప్రజలందరినీ ఆకర్షించే క్రొత్తరకం నిరసన అని బొంబాయి హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ వి.ఎం. తార్కుండే వ్యాఖ్యానించారు. అధికార పార్టీ జవహర్ రోజ్ గార్ యోజనా, పంచాయతీరాజ్ బిల్లులు ప్రవేశపెట్టి ప్రదర్శించిన సాహసోపేత వైఖరికి ప్రతిపక్ష సభ్యుల రాజీనామా తులతూగుతుందని ఆయన అన్నారు. అయితే ప్రతిపక్ష సభ్యులు రాజీనామా చేసినంతమాత్రాన లోక్ సభను రద్దు చేయవలసిన అవసరంలేదని ఆయన పేర్కొన్నారు. ఇదే అభిప్రాయాన్ని మరొక న్యాయవాది డాక్టర్ వై.ఎస్. చితాలే వ్యక్తంచేశారు. కోరం లేకపోయినప్పటికీ లోక్ సభను రద్దు చేయవలసిన అవసరం లేదని, వాయిదావేస్తే సరిపోతుందని ఆయన అన్నారు. ఓటర్లను వంచించేందుకు ప్రతిపక్షాలు పన్నిన కుట్రగా దీనిని ఆయన వ్యాఖ్యానించారు.

బోఫోర్స్ తుపాకుల కొనుగోలు వ్యవహారంలో కంట్రోలర్, ఆడిటర్ జనరల్ ఇచ్చిన నివేదిక ఆధారంగా

## న్యాయశాస్త్ర కోవిదుల అభిప్రాయం

ప్రధాని రాజీనామాను కోరుతూ ప్రతిపక్షాలు రాజీనామా చేయడంపట్ల అఖిలభారత న్యాయవాదుల సంఘం హర్షం వ్యక్తంచేసింది. ప్రతిపక్షాలు సరైన సమయంలో సరైన నిర్ణయం తీసుకున్నాయని సంఘం కార్యదర్శి శ్రీ మాధ్యుజాచారయ్య వ్యాఖ్యానించారు.

పార్లమెంటులో ప్రధాని శ్రీ రాజీవ్ గాంధిని నిలదీయవలసిందిపోయి ప్రతిపక్షాలు రాజీనామా చేయడం తమ బాధ్యతల నుండి తప్పించు కోవడమేనని జనతాపార్టీ నాయకుడు శ్రీ హెచ్.డి. దేవగౌడ వ్యాఖ్యానించారు. ఈ వ్యవహారాన్ని వీధులలో పరిష్కరించుకోజాలమని ఆయన అన్నారు. 1986-87లో శ్రీ రామకృష్ణ హెగ్డే ముఖ్యమంత్రిగా ఉండగా ఎక్సైజ్ వ్యవహారంలో రు. 9 కోట్లు నష్టంవాటిల్లినట్లు అకౌంటెంట్ జనరల్ రాష్ట్ర ప్రభుత్వంపై చురకలు వేసిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తుచేశారు. అప్పుడు ఎవరూ రాజీనామా చేయలేదని ఆయన అన్నారు.

మూకుమ్మడిగా రాజీనామా చేయడం ద్వారా ప్రతిపక్షాలు పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థకు తీరని అన్యాయం చేసాయని ఐక్య కమ్యూనిస్టుపార్టీ ప్రధానకార్యదర్శి శ్రీ మోహిత్ సేన్ విమర్శించారు. ప్రస్తుతం దేశం ఎదుర్కొంటున్న అనేక సమస్యల నుండి ప్రజల దృష్టిని మళ్ళించేందుకే ప్రతిపక్షాలు ఈ చర్యకు పాల్పడ్డాయని ఆయన వ్యాఖ్యానించారు.

ప్రతిపక్షాల రాజీనామా రాజకీయ దురుద్దేశ్యంతో కూడినదని అఖిలభారత అన్నా డి.ఎం.కె. ప్రధానకార్యదర్శి కుమారి జయలలిత వ్యాఖ్యానించారు. రానున్న ఎన్నికలు దృష్టిలో పెట్టుకొని ప్రతిపక్షాలు ఈ చర్యలకు పాల్పడ్డాయని ఆమె విమర్శించారు

ప్రతిపక్ష సభ్యుల మూకుమ్మడి రాజీనామా పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఎస్ప్లనేడ్ వామపక్షాల అధ్వర్యంలో పెద్ద ప్రదర్శన జరిగింది. ప్రధాని శ్రీ రాజీవ్ గాంధిని అధికారం నుండి తొలగించేందుకు ప్రజలు మరింత పెద్ద ఉద్యమాన్ని నిర్వహించేందుకు సమాయత్తం కావాలని పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ జ్యోతిబాసు పిలుపు ఇచ్చారు.

ప్రతిపక్షాల మూకుమ్మడి రాజీనామాతో పార్లమెంటు ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిందని ప్రజల అభిప్రాయానికి పార్లమెంటు ప్రతీకగా ఇక ఎంతమాత్రం నిలవలేదని శ్రీ జ్యోతిబాసు వ్యాఖ్యానించారు.

ప్రతిపక్షాల రాజీనామాను ఆయన చారిత్రాత్మక మైనదిగా అభివర్ణించారు. కాగా నివేదికను గౌరవించి రాజీనామా చేసేందుకు ప్రధాని అంగీకరించకపోవడంతో ప్రతిపక్షాలు రాజీనామా చేయడంతప్ప మరో మార్గం లేకపోయిందని ఆయన అన్నారు.

ప్రధాని రాజీనామా చేసేందుకు వత్తిడి చేసేందుకు ప్రజా ఉద్యమాన్ని నిర్వహించడం ప్రతిపక్షాలకు ప్రస్తుతం మిగిలిఉన్న మార్గమని ఆయన అన్నారు. జనతాదళ్ వామపక్షాల సమాఖ్యలోని ఇతర భాగాసామ్య పక్షాలతో చర్చించి భవిష్యత్ కార్యక్రమాన్ని రూపొందించడం జరుగుతుందని ఆయన చెప్పారు.

# ప్రభుత్వ భుజాలపై మతసంస్కృతి స్వారీ!

విజయవాడ, జులై 30 :(నవ వార్త) : భారతదేశంలో ప్రభుత్వాన్ని కులతత్వం, మతతత్వం నడిపిస్తున్నాయని, ప్రతిమతం రాజ్యాంగానికి కట్టుబడి ఉండవలసినప్పటికీ, ప్రతిమతం రాజ్యాంగం స్త్రీకి కల్పించే చట్టపరమైన హక్కులను కాలరాయడానికి ప్రయత్నిస్తున్నాయని మహిళా సంఘం జాతీయ స్థాయి నాయకురాలు అహల్యా రంగ్నేకర్ అన్నారు.

శనివారం సాయంత్రం తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రంలో జరిగిన కులమత మౌఢ్య శక్తుల నిర్మూలనకోసం ఏర్పాటుచేసిన రాష్ట్ర మహిళా సదస్సుకు ఆమె ముఖ్య అతిధిగా వచ్చారు.

ఉద్యమాలలో మహిళల పాత్ర మహోన్నతమైనదని, ఇంతకుముందు జాతీయస్థాయిలో భూమికోసం, భుక్తి కోసం జరిగిన అనేక పోరాటాలలో స్త్రీ పాత్ర కొనియాడదగినదని ఆమె అన్నారు.

ఎన్నికలలో స్త్రీలకు 30 శాతం రిజర్వేషన్లు కలిపిస్తానని వాగ్దానాలు చేస్తున్న శ్రీ రాజీవ్ గాంధీ ఇంతవరకు ఒక నిర్దిష్టమైన నిర్ణయాన్ని తీసుకోలేకపోయాడని, స్త్రీలకు ఎలాంటి రిజర్వేషన్లు ఈ ప్రభుత్వం కలిపించలేదని ఆమె అన్నారు.

రాజ్యాంగాన్ని గౌరవిస్తామని తలలాడిస్తున్న అన్ని మతాలూ రాజ్యాంగపరంగా వారసత్వ హక్కులను కల్పించే 125వ అధికరణాన్ని తొలగించాలని ప్రభుత్వంపై వత్తిడి తేవడాన్నిబట్టి చూస్తే మతంయొక్క క్రూర స్వరూపాన్ని మహిళలు అర్థం చేసుకోవాలని ఆమె హెచ్చరించారు.

ఇటీవల మహారాష్ట్రలో ఒక గ్రామంలో జరిగిన ఒక సంఘటనను ఈ సందర్భంగా చెప్తూ, ఆ గ్రామంలో ఒక్కసారి ఏడుగురు పిల్లలు చనిపోవడంతో, ఆ వూళ్లో ముగ్గురు విధవలు ఉండటమే ఆ పిల్లలు చనిపోవడానికి కారణమని, ఆ ముగ్గురిని కాలుతున్న పెనంపైన కూర్చోమని, అందుకు తిరస్కరించిన ఒక స్త్రీ నాలుకకోసి మండుతున్న పెనంపైన వేసిన సంఘటనను ఆమె ఉద్వేగపూరితమైన స్వరంతో వివరించారు.

రాష్ట్ర మహిళా సంఘం అధ్యక్షురాలు శ్రీమతి మల్లు స్వరాజ్యం సభకు అధ్యక్షత వహించారు.

సి.పి.ఐ.(ఎం) నాయకులు శ్రీ మోటూరి హనుమంతరావు, శ్రీమతి మోటూరి ఉదయం, డా. వి. కోటేశ్వరమ్మ తదితరులు ప్రసంగించారు. సభకుముందు నగరంలో ప్రదర్శన జరిగింది.

## హెండెజ్ టి.వి.ల విడుదల

విజయవాడ. జులై 30 :"హెండెజ్"వారి కొత్త టి.వి.లు మార్కెట్ లో విడుదల అయ్యాయి. ఈ సందర్భంగా జరిగిన సమావేశానికి మేయరు డా. శంకర్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు.

రీజినల్ సేల్సు మేనేజరు శ్రీ ఎ.ఆర్. కృష్ణ స్వాగతం పలికారు. మార్కెటింగ్ మేనేజరు శ్రీ జి. బాలచంద్రన్ సంస్థ ప్రగతిని వివరిస్తూ టి.వి.లు ఆడియో పరికరాలు, కార్డులేని టెలిఫోన్ లు ప్రస్తుతం తయారవుతూండగా వాషింగ్ మిషన్లు, కాష్ రిజిస్టర్లు, పేఫోన్లులను త్వరలో ఉత్పత్తి చేసేందుకు ప్రయత్నిస్తున్నామని చెప్పారు.

ఎక్జిక్యూటివ్ డైరెక్టరు శ్రీ అబ్దుల్ మజీద్ వందన సమర్పణచేసారు.

# అవినీతి నిర్మూలనకు చైనా కఠిన చర్యలు

బీజింగ్, జులై 30 : పార్టీ నాయత్వంలో అవినీతిని అంతమొందించడానికి ఆరు సూత్రాలతో కూడిన ఒక పథకాన్ని బీజింగ్ పోలిట్ బ్యూరో ఆమోదించినట్లు చైనా ప్రభుత్వ టెలివిజన్ తెలిపింది. కమ్యూనిస్టు పార్టీ కీలకమైన విధాన నిర్ణయాలను ఈ పోలిట్ బ్యూరో చేస్తుంది.

మొట్టమొదటి సారిగా ఈ చర్యలకు బలైన వారిలో చైనా నాయకుడు శ్రీ డెంగ్ జియావోపింగ్ పెద్ద కుమారుడి సంస్థ అయిన కంగ్ హువా కంపెనీ గురైంది. చైనాలో విదేశీ వర్తకం చేసే కంపెనీలలో ఇది ప్రధానమైన కంపెనీ.

పార్టీ నాయకత్వంలో, ప్రభుత్వంలో అవినీతిని అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని పోలిట్ బ్యూరో నిర్ణయించిందని టెలివిజన్ తెలిపింది.

ఉన్నత హోదాలో ఉన్న అధికారులపై కూడా విచారణ జరపడానికి వెనుకాడబోమని పోలిట్ బ్యూరో ప్రకటించింది. మే, జూన్ నెలలలో బీజింగ్ లో పెద్దయెత్తున ప్రదర్శనలు నిర్వహించిన విద్యార్థుల డిమాండ్లలో అవినీతిని అంతమొందించాలనేది ప్రధాన డిమాండ్ అన్న విషయం పాఠకులకు విదితమే. బీజింగ్ నాయకుల ఆదేశానుసారం సైనిక దళాలు ఈ ప్రదర్శకులను పెద్దపెట్టున హతమార్చాయి.

పోలిట్ బ్యూరో నిర్ణయం ప్రకారం పార్టీ అధికారులు, ప్రభుత్వ సభ్యులు వస్తువులను, సేవలను అధికంగా పొందరాదని టి. వి. తెలిపింది. పార్టీ నాయకులకు ఎంపిక చేసిన ఆహారపదార్థాలను అదనంగా సరఫరా చేయాలనే ప్రస్తుత పద్ధతిని ఈ పథకం క్రింద రద్దు చేస్తారు.

ప్రభుత్వ కార్లను అధికార పనులకు మాత్రమే వినియోగించాలని, కుటుంబ సభ్యులు ఉపయోగించరాదని పోలిట్ బ్యూరో తీర్మానించింది. పాశ్చాత్య దేశాలలో తయారైన కార్లను ప్రభుత్వ కార్లుగా ఉపయోగించరాదని, దేశంలో తయారైన కార్లనే ప్రభుత్వం వినియోగించుకోవాలని నిర్ణయించారు. అత్యవసరమైన పరిస్థితిలో మాత్రమే సీనియర్ అధికారులు విదేశాలలో పర్యటించడానికి ఆమోదించాలని నిర్ణయించారు. అంతేకాక విదేశీ వర్తకుల ఆహ్వానంపై ఇతర దేశాలకు వెళ్లడాన్ని పూర్తిగా నిషేధించినట్లు టెలివిజన్ తెలిపింది.



Printed and Published for Nageswara Rao Estates Ltd., by *S. Nageswara Rao*, at the Andhra Patrika Press, Gandhinagar, Vijayawada-520 003, Editorial Adviser: *S. Radhakrishna*, Editor: *G. Sreeramamurty*, (Vijayawada), Phones: Business: 61247, 61248, Editorial: 75667.

## మాదాల "బలిపీఠంపై భారతనారి"

శ్రీ వేణుగోపాల అర్ట్స్ పబ్లిసిటీ బ్యానర్‌పై రెడ్‌స్టార్ మాదాల రంగారావు ముఖ్యపాత్ర నటిస్తూ మార్గ నిర్దేశకత్వం వహించిన మహిళా విప్లవాత్మక చిత్రం "బలిపీఠంపై భారతనారి". ఒంగోలులో ఒకే షెడ్యూల్లో పూర్తయ్యింది.

**సినిమా**

ఈ వ్యవస్థలో ప్రతి స్త్రీ ఓ భారతనారే-ఆమె అడుగడుగున అవమానాలు పడుతూనే ఉంది. అనుక్షణం దగాకు, మోసానికి, వంచనకు గురవుతూనే ఉంది. అన్ని రకాల దోపిడీలకు పీడనలకు బలవుతూనే ఉంది. ఆ బలిపీఠంపై ఉన్న భారతనారి నవచైతన్యంతో మనిషి మనిషిగా బ్రతికే మరో ప్రపంచానికి, దానివైపుగా నడిపే మరో ప్రస్థానానికి ఎలా పయనించాలో తెలిపే మహోన్నత మహిళా చిత్రంగా ఈ 'బలిపీఠంపై భారతనారి' తయారయింది.

భారతనారి ప్రతిబింబాలుగా లక్ష్మీప్రియ, అరుణకుమారి, ప్రియాంక, ఫణి జయశీల నటించారు. వ్యవస్థ ప్రతిబింబాలుగా మధు, కిషోర్, హరి, విజయ్, మూర్తి, వెంకటేశ్వరరావు, వల్లం నరసింహారావు, పరమానందం, మాస్టర్ సుబ్బారావు సజీవ పాత్రలకు ప్రతిరూపాలుగా ప్రజలు కొందరు స్థానిక కళాకారులు నటించారు.

రచన: పూసల, కెమెరా: ఎస్.ఎస్.రాజు, సంగీతం: జె.వి.రాఘవులు, కూర్పు: గౌతంరాజు, పాటలు: డి.వై.నారాయణరెడ్డి, జాలాది, స్టిల్స్: రామచంద్రరాజు, అసోసియేట్: పరంధామరెడ్డి, నిర్వహణ: తులసీరాం ప్రభాకర్, ముత్తంశెట్టి నాగరాజు, దర్శకత్వం: టి.కృష్ణ, నిర్మాతలు: వేముల రామయ్య చౌదరి, బేతం శెట్టి రమేష్‌బాబు, సమర్పణ: ఊసా సూర్యప్రకాశరావు.

## కాశీనాథ్- వినోద్‌కుమార్-హీరోలుగా సింగారి-బంగారి



కామెడీ కింగ్- కాశీనాథ్.. వినోద్‌కుమార్ కథా నాయకులుగా ఎస్. బి. ఎ. ఫిలింస్ సంస్థ 'సింగారి-బంగారి' వర్ణ చిత్రాన్ని నిర్మిస్తోంది.

సింగారిగా కాశీనాథ్- బంగారిగా వినోద్‌కుమార్ నటిస్తున్న ఈ చిత్రం రికార్డింగ్ కార్యక్రమాలు- డబ్బింగ్ కార్యక్రమాలు త్వరలో ప్రారంభమవుతాయి.

కాశీనాథ్- ఈ చిత్రంలో కామెడీతో పాటు కంట తడి పెట్టించే కారెక్టర్‌లో నటించారు. వినోద్‌కుమార్ - యాక్షన్ హీరోగా- ఈ చిత్రంలో కనిపిస్తారు. సంగీత దర్శకులు హంసలేఖ- చక్కని బాణీలతో ఆరు పాటలు సమకూర్చారు.

కాశీనాథ్ సరసన కావ్య, వినోద్‌కుమార్ సరసన జయరేఖ- నాయికలుగా నటించిన ఈ చిత్రంలో కె. ఎస్. అశ్వత్- టి. ఎన్. బాలకృష్ణ- మాను- కె. ఎస్. రమేష్- కీర్తి- సితార- ఆశాలత- ప్రతిభ- లత- ఇతర ముఖ్య పాత్రలు ధరించారు. శ్రీమతి డి. మహాలక్ష్మి సమర్పణలో నిర్మితమయ్యే ఈ చిత్రానికి సంగీతం:హంసలేఖ, ఫొటోగ్రఫీ: ఎస్. రామచంద్ర, కూర్పు:ఎస్. మనోహర్, నిర్మాణ-సారధ్యం:డి. ఎస్. ఎన్. మూర్తి, నిర్వహణ: యం. జె. విజయకుమార్, నిర్మాత:శ్రీమతి కె. ఎ. సత్యమ్మరెడ్డి, డి. ఉషాలక్ష్మి, స్క్రీన్ ప్లే- దర్శకత్వం: చంద్రహాస్ అల్వా.

-కె. ఉమామహేశ్వరరావు

## పత్రికలమీద తివారి అక్కసు

బొంబాయి, జులై 30 : దేశంలో కొన్ని పత్రికలు తప్పుడు సమాచారం ఇవ్వడం ద్వారా దేశ ప్రయోజనాలకు ద్రోహం చేస్తున్నాయని సమాచార ప్రసారాల శాఖ మంత్రి శ్రీ కె.కె. తివారి విమర్శించారు. ప్రభుత్వాన్ని విమర్శించడమే ఇవి ధ్యేయంగా పెట్టుకున్నాయని ఆయన అన్నారు. శనివారం ఆయన భారతీయ భాషల, వార్తాపత్రికల సంఘం వార్షిక సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడారు. పరిశోధనాత్మక జర్నలిజం పేరిట ఇవి వ్యక్తి నిందలకు పాల్పడుతూ, అశ్లీల వ్యాసంగానికి పాల్పడుతున్నాయని శ్రీ తివారి విమర్శించారు. ఇలాంటి పత్రికా స్వేచ్ఛను ప్రపంచంలో ఎక్కడా అనుమతించరాదని ఆయన అన్నారు. ప్రజాస్వామ్య సోశంషలిస్టు వ్యవస్థను ఏర్పరచడానికి ప్రభుత్వం పత్రికారంగం పరస్పరం సహకరించుకోవాలని మంత్రి చెప్పారు.

డి.ఎ.వి.పి. ద్వారా విడుదలయ్యే వాణిజ్య ప్రకటనలను చిన్న పత్రికలకు ఇవ్వడానికి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తున్నదని శ్రీ తివారి తెలిపారు.



### సోమవారం 31-7-89

**ఉదయం**

7-00 ఉదయపు ప్రసారాలు

**మధ్యాహ్నం**

12-45 యు. జి. సి.
1-45 మధ్యాహ్న ప్రసారాలు
4-00 యు. జి. సి.

**సాయంత్రం**

5-35 ఘజల్స్
6-30 గ్రామీణ కార్యక్రమం
6-45 వ్యవసాయదారుల కార్యక్రమం
7-00 సమర్పిత కార్యక్రమం
7-30 వార్తలు
7-45 వీడియో కార్యక్రమం
8-10 ప్రత్యేక కార్యక్రమం

**జాతీయ కార్యక్రమాలు**

8-40 సమాచార్
9-00 లోక్ లోక్ కి బాత్
9-30 ఇంగ్లీషు న్యూస్
9-50 సంసద్ సమాచార్
10-00 నెహ్రూ స్మృతి
10-30 పార్లమెంట్ న్యూస్
10-40 జాతీయ సంగీత కార్యక్రమం
11-10 లోకమాన్య తిలక్
11-15 ముఖ్యాంశాలు

### ఆకాశవాణి 31-7-89 సోమవారం

**ఉదయం**

6-10 శివస్తుతి
7-00 సూక్తిసుధ
7-15 తెలుగులో చర్చ
8-30 షేక్ మస్తాన్ బృందం: నాదస్వరం
11-40 ఉన్నత పాఠశాలలకి

**మధ్యాహ్నం**

12-05 శ్రీ జి. రామమోహనరావు: వయొలిన్
12-40 శ్రీ వి. ఎల్. నారాయణ: వీణ

**సాయంత్రం**

5-30 యువవాణి
6-25 పల్లె సీమలు
7-15 వంటసీమలు
9-15 సంస్కృత పరిచయం
9-45 వెలుగుబాట
10-00 శ్రీ బలిజేపల్లి రామకృష్ణశాస్త్రి: గాత్రకచేరి

## దినఫలం

**31-7-1989 సోమవారం**

గంటలపంచాంగం

శ్రీ శుక్లనామ సం. ఆషాఢ మాసం బ. చతుర్దశి : సోమవారం.

1989వ సం. జులై 31, సోమవారం. సోమ : బ. చతుర్దశి : రా. 9-36, పునర్వసు : రా. 10-45, వర్జ్యం : ప. 10-38 మొ. 12-15 వరకు.

1989వ సం. ఆగస్టు 1, మంగళవారం. మంగళ : బ. అమావాస్య : రా. 9-36, పుష్యమి : రా. 11-29, వర్జ్యం : ఉ. 7-0 మొ. 8-39 వరకు.

**మేషం:** తెల్ల వస్తువు విక్రేతలకు మేలు. గనులందు కార్ఖానాలందు పని చేయువారికి అనుకూలం. రాజకీయవాదులలకు మేలైన దినం. ధన విషయం లోటురాదు.

**వృషభం:** సుఖశాంతులు, అనందం, బంధువర్గీయులరాక, ప్రఖ్యాతులతో సహవాసం, యత్న కార్యానుకూలం, యిత్యాది వ్యవహారాలలో మేలున్నది.

**మిధునం:** ఉత్తరాలమూలంగా పలు విషయాలు గ్రహిస్తారు. ఆడినమాట తప్పలేదనే ప్రఖ్యాతి ఏర్పడుతుంది. విరోధివర్గమున్నదిగాని పెద్దగా బాధలేదు.

**కర్కాటకం:** సభారంగాన ప్రసిద్ధి, ఆశించిన విధంగా కార్యానుకూలం, రాజకీయంగా అనుకూలత, సుఖశాంతులు, వృత్తియందు వికాసం చెప్పదగిన అంశం.

**సింహం:** చాలకాలంగా, ఎంత యత్నించినా అనుకూలింపని వ్యవహారం అనుకూలతనందనున్నది. వృత్తియందు వికాసమున్నది. రాజకీయంగా మేలైన సమయం.

**కన్య:** ధన విషయంలోగాని వ్యాపార విషయంలోగాని ఏమాత్రం యిబ్బంది రాదు. పైకిపైకిపోగల స్థితియున్నది, అయినవారి సంబంధం నిశ్చయం.

**తుల:** రాజకీయంగా అనుకూలం. పదిమందిలో మాటకు అధిక ఆదరణ. గ్రామాన ప్రసిద్ధి. వృత్తియందు అనుకూలం. సుఖశాంతులు.

**వృశ్చికం:** విద్యావంతులు, ధనవంతుల సహాయమున్నది. సుప్రసిద్ధుల పరిచయమున్నది. వ్యాపారస్తుల పరిచయమున్నది. అప్పుల బాధాయున్నది. అధికారుల సహాయంవలన ఉద్యోగవృద్ధి.

**ధనుస్సు:** సభారంగాన ప్రసిద్ధియున్నది. వృత్తియందు పెంపుచేకూరుట నిశ్చయం. అభిమానించేవారున్నారు. సభాగౌరవమున్నది.

**మకరం:** రాజకీయంగా ఏమాత్రం అనుకూలంగాదు. వృధాశ్రమకు గురికాకుండుట న్యాయం. వృత్తియందు ప్రఖ్యాతి రానున్నది.

**కుంభం:** అన్నిరంగాలవారికి అనుకూలదినం. అన్నివిధాలా శ్రేయోదాయకం. లాభదాయకం. వృత్తిరీత్యా వికాసమున్నది. 'శుభప్రదాయకం' అని గ్రహించాలి.

**మీనం:** శుభదాయకం. ధనాదాయకం, ఆరోగ్యదాయకం, వృత్తియందు ప్రతిష్ఠాకరం. నూతనోద్యోగప్రాప్తి కొందరకు, అది దిన దినఫల విశేషం.

-విద్వాన్ కోట సత్యరంగయ్యశాస్త్రి